ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము ౩.

కవిజనాశ్రయము

వేములవాడ భీమకవి.

సాహిత్యపరిషత్ప్రకాశితము. 8

శ్రీరస్తు.

కవిజనాశ్రయము

ఛందశ్శాస్త్రము.

వేములవాడ భీమకవివిరచితము.

ద్వితీయముద్రణము.

జయంతి రామయ్యపంతులుగారిచే శోధింపఁబడినది.

కాకినాడ:
సుజనరంజనీముద్రాశాలయందు
ముద్రింపఁబడి

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ
బ్రకటింపఁబడినది.

1932

వెల అణాలు ౧౦.

All Rights Reserved.

శ్రీరస్తు.

కవిజనాశ్రయము.

విషయసూచిక.

విషయము.	పుట.
Preface	I-13
పీఠిక.	1-32
అవతారిక.	౧-౨
1 సంజ్ఞాధికారము	1-27
కవిప్రతిజ్ఞ	1
ఛందఃప్రశంస	2
కావ్యవిభాగము	4
పద్యవిభాగము	,,
గురులఘువివేకము	5
గణస్వరూపము	,,
గణాధిదేవతలు	8
గణఫలములు	,,
గణవర్ణములు	9
గణగ్రహములు	,,
గణకులములు	,,
గణగోత్రములు	10
గణోత్పత్తి	,,
గణనక్షత్రములు	,,
గణరాసులు	11
గణయోనులు	,,
గణగుణదోషవిచారము	11
అక్షరగుణదోషవిచారము	15
గణలింగములు	16
అక్షరనిర్ణయము	,,
బీజాక్షరములు	17
వళ్లు	18-23
సంఖ్యావాచకపదములు	23
ప్రాసములు	24-26
2 వృత్తాధికారము	28-58
సమవృత్తములు	28-52
ఉద్ధరమాలావృత్తములు	52
అర్ధసమవృత్తములు	54-57
విషమవృత్తములు	57
3 జాత్యధికారము	59-75
సాంస్కృతికజాతులు	59-62
తెనుఁగుజాతులు	63-75
4 షట్ప్రత్యయాధికారము	76-78
5 దోషాధికారము	79-87
ప్రక్షిప్తపద్యములు	88-92
గ్రంథానుక్రమణిక	1-6

PREFACE.

Kavijanasrayamu or the Refuge of the Poets is now being published for the first time in a complete form, although it is, perhaps, the oldest book extant on Telugu Prosody. The text is the result of the collation of ten manuscripts of which nine are written on palm-leaves and one on paper. The palm-leaf books are all in the library of the Andhra Sahitya Parishat (Telugu Academy and they have been mostly found in the Tamil Districts of this Presidency. The paper copy is in the Brown Collection of the Government Oriental Manuscripts Library, Madras. Appakavi's remark that "perverse poets have interpolated many curious things into the Kavijanasrayamu" is fully borne out by the state of the manuscripts. I have tried my best to restore the original text, although there is possibly room for further pruning.

The book purports to have been written by Malliya-Recha (Recha son of Malliya or Mallaya) and dedicated to himself. One of the manuscripts "ఙ" contains a short preface of seven verses, which says that "Bhima Kavi, the beloved of the (God) Bhimesvara of Vemulavada" composed the book and dedicated it to Recha, making it appear, at the same time, that Recha composed it himself. This

Statement bears out the universal tradition which ascribes the book to Vemulavada Bhima Kavi. It has been recently suggested that the author of the book was Gokarna, brother of Bhima who was king of Vardhamanapura during the reign of Pratapa Rudra of Warangal; but this suggestion is entirely unsupported. I hold, therefore, subject to future correction that Vemulavada Bhima Kavi was the author of the book and I also hold, for the reasons detailed in the Telugu preface, that Bhima was a native of Vemulavada (*alias* Lemulavada) in the Karimnagar District of H. H. the Nizam's dominions and not, as is supposed by some, of a village of that name near Draksharama in the Godavery District.

The only material available for fixing the age of Bhima Kavi is furnished by two stray verses which tradition ascribes to that poet. It is said that the poet went to see king Kalinga Gangu, that he was told that the king was too busy to see him, that the poet got enraged and uttered a curse in the form of an extempore verse and that, as a result of this curse, the king was soon afterwards deprived of his throne and kingdom by his enemies and reduced to beggary. The poet happened to meet the king again while in this plight and, pitying his condition, he delivered himself of another extempore verse which led to the king's early restoration to his throne. Ordinarily, stray verses are

25112

not the best kind of evidence; but they are the only evidence available in this case and I am aware of nothing which militates against that evidence. I, therefore, accept it subject to future correction.

Now, we have to see who this Kalinga Gangu was and when he flourished. Among the kings of Kalinga, there was only one king who was surnamed Ganga. That was king Anantavarma surnamed Chodakalinga Ganga, who was crowned in the Saka year 999 and reigned for 60 years (*a*). About this time, there was another king who bore the name Choda Ganga—*viz.* Raja Raja Choda Ganga of Vengi who was crowned in Saka year 1006 (*b*). He was the grandson of the great Chalukya king Raja Raja and governed the Vengi country on behalf of his father Kulotthunga Choda I. For our present purposes it is immaterial which of these two kings was the patron of Bhima Kavi but the appellation Kalinga Gangu appropriately belongs to Anantavarma.

This leads to the conclusion that the poet Bhima must have flourished about the close of the 11th century or the beginning of the 12th century A. D., and, therefore, subsequent to the time of Nannaya Bhatta who was the poet Laureate of Raja Raja. It was held by the late Mr. Gurazada

(*a*) Epigraphia Indica. Vol. 18.
(*b*) Epigraphia Indica. Vol. ,

Sriramamurthi that Bhima Kavi was a contemporary of Raja Raja's father Vimaladitya (*a*). This view was based on an incorrect reading of another verse which is also attributed to this poet and, in the Telugu preface, I have exposed the untenability of this reading. On the other hand, Rao Bahadur K. Viresalingam Pantulu thinks that our poet must be referred to the 14th century A. D. (*b*). This view is sought to be supported by four verses which are all attributed to Bhima Kavi and three of which are assumed to belong to the present work. These latter verses really belong to a later work, Kavyalankara Chudamani of Vinnakota Peddanna and there is nothing reliable to show that the fourth verse was composed by Bhima Kavi. I have no hesitation, therefore, in rejecting both these theories (*c*).

We do not know much about Recha. His description as an ornament of the Sravakas, a disciple of Vadindra Chudamani and a friend of Jina Mata, shows that he was a Jain by faith and in two verses he is said to be a Komati or Vaisya by caste. He was evidently a patron of learning and like many of his class aspired to authorship.

This is the only book so far discovered, which throws any light on the connection between Jainism

---

(*a*) Mr. Sriramamurthi's Lives of the Telugu poets.

(*b*) Lives of the poets.

(*c*) This argument is elaborated in the Telugu Preface.

and Telugu literature. The oldest works in Canarese were composed by Jains and I believe there are also some Jain books in Tamil. It is very probable that there was a Jain period in Telugu literature also, a supposition which derives additional support from the fact that some of the great Canarese Jain poets such as Pampa and Nagavarma emigrated from the Telugu Country, but, for some reasons which have yet to be ascertained, that literature has not come to light. Let us hope that it is not lost for ever.

A perusal of the text will show that the book is modelled after some of the Canarese classics such as Kavirajamarga, Ċhandombudhi and Sabdamanidarpana. Some of the points of similarity are noted in footnotes in their appropriate places.

I will now endeavour to give a short sketch of the general principles of Telugu Prosody :—

TELUGU PROSODY.

Syllables:--Telugu prosody, like the Canarese prosody, is based on the Sanskrit model except in regard to the purely vernacular metres. All these systems are founded on the quantitative values of syllables. The unit of quantity is a *Matra* (*Mora*) which is the measure of a *Laghu* (Short). In terms of letters a laghu may be defined as a short vowel

either standing by itself or superimposed on a consonant. Syllables longer than a laghu are *guru*. In this book, they are defined as syllables which end in long vowels or are succeeded by compound syllables or *anusvara* and are, at the same time, "stressed". By virtue of the last mentioned qualification, a short syllable occuring at the end of a word remains short though followed by a word beginning with a compound syllable. In other words, the rule applies only to syllables occuring in the same word. Compounds must, of course, be taken as single words. The same qualification also accounts for a syallable preceding a compound syllable of which the sound *r* forms the second and penultimate element being *sometimes* counted as short. This definition of guru is not, however, exhaustive. It does not, for instance, cover cases of short syllables followed by consonants as *ral* in *varal* which is guru. The guru is said to contain two matras and the laghu one. This, again, is not strictly accurate. For, while a laghu can be neither more nor less than a matra, a guru may be anything above a matra The syllable *tan* in *vanitan* contains 1½ matras (taking a consonant as equivalent to half a matra), while the syllable *gan* in *anagan* counts for 2½ matras. Dirgha is, of course, two matras but *pluta* is three. So, the correct way of stating the difference, in terms of matras, between a guru and a laghu

would be that a laghu contains a single matra and a guru more than one.

There is a rule in Sanskrit by which a short syllable occuring at the end of a *pàda* or verse line is counted as a guru. This rule is also adopted in Canarese but rejected in Telugu.

GANAS :—The Sanskrit term *gana* corresponds to the English term foot, but, in Sanskrit prosody, the idea of a foot (pada or charana) is appropriated to a verseline on the analogy of a four footed animal, Sanskrit verses being, as a rule, quatrains. Ganas are composed either of syllables (aksharas) or of matras. The former consist of three syllables each. If all the three syllables are guru, the gana is denoted by the syllable *ma* and if all the syllables are laghu, it is *na*. If the first, second or third sylable only is guru, the gana is called *bha*, *ja* or *sa*. Similarly, if the first, second or third syllable only is laghu, the gana is either *ya*, *ra* or *ta*. This gives us eight akshara gànas which are exclusively used in *Vritha* metres. None of these ganas can be substituted for another though of the same quantity.

There are twenty eight matra ganas which are used only in the *jati* metres. These ganas are composed of matras and may be substituted one for another of the same group. They are derived

by the process of *prastara* or permutation from two, three or four gurus as illustrated below. (*a*)

∩ ∩	∩ ∩ ∩	∩ ∩ ∩ ∩
I I ∩	I I ∩ ∩	I I ∩ ∩ ∩
∩ I	∩ I ∩	∩ I ∩ ∩
I I I	I I I ∩	I I I ∩ ∩
	∩ ∩ I	∩ ∩ I ∩
	I I ∩ I	I I ∩ I ∩
	∩ I I	∩ I I ∩
	I I I I	I I I I ∩
		∩ ∩ ∩ I
		I I ∩ ∩ I
		∩ I ∩ I
		I I I ∩ I
		∩ ∩ I I
		I I ∩ I I
		∩ I I I
		I I I I I

The first row gives four ganas, the second eight and the third sixteen. In Canarese, all these are adopted under the names of Brahma, Vishnu

(*a*) The process of prastara may be briefly described as follows :— Write down as many gurus as you want to permutate, This will be the first line, put a laghu below the *first* guru of the previous line and *reproduce* the syllables to the *right*. Repeat this in the third and subsequent lines but *reverse* the syllable to the left of the first laghu that you write in these lines. Continue this process till you get all laghus and prefix a laghu to each line which commences with a laghu.

and Rudra ganas respectively. In Telugu, the first two ganas of each group are eliminated and the rest adopted and are called the *Surya*, *Indra* and *Chandra* ganas respectively.

VRITTAS :—Metres are either Vrittas or Jatis. The former are composed entirely of akshara ganas. They may be divided into two main groups, ordinary and *uddharamala*. Ordinary vrittas are grouped into twenty six groups called *Chhandas* beginning with *Ukta* and ending with *Utkriti*. There are two vrittas in Ukta, each line of which consists of a single syllable guru or laghu. A verse of each succeeding group has one syllable to the line more than a verse of the immediately preceding group, so that a verse of the Utkriti group has twenty six syllables to the line. The number of metres in each group is determined by the permutation of the syllables in a verse line in that group. This gives a total of 134217726 metres for the twenty six groups. And this is only the number of the *Sama* or regular Vrittas—*i.e.*—metres whose lines are uniform in regard to the number and order of ganas. There are also *arthasama* or semi regular and *vishama* or irregular vrittas. A semi regular vritta is that two lines of which belong to one metre and the other two to another metre. Where the two metres appertain to the same group or Chhanda, the Vritta is called Svasthanarthasama

vritta and where the two metres belong to two different groups, the vritta is called Parasthanarthasama vritta. Where each line of a vritta is of a different metre from the rest, that verse is called an irregular vritta. It seems permissible to make the distinction of Svasthana and Parasthana in regard to irregular vrittas also. It will thus be seen that the total number of ordinary metres in Sanskrit (and hence also in Canarese and Telugu) is well nigh incalculable. On the top of these, come the *Uddharamala* vrittas *i.e.* metres which contain more than twenty six syllables in a line. A well-known instance of these is the Dandaka metre.

JATIS :—*Jatis* which are made up of matra ganas seem to have been, in their origin, popular or *folk* metres, while vrittas were *learned* metres. They are either Sanskritic such as *Kanda* or purely Dravidian such as *Sisa*.

YATI OR CAESURA:—*Yati* in Sanskrit is a synonym for *Visrama* or *Virama* and means a pause. It indicates the place in a verse-line where the reader needs to stop for breath. As it is hardly convenient to stop in the middle of a word, Yati has come to be defined as the breaking off of a word. (యతిర్విచ్ఛేదసంజ్ఞకః). Pingala allows a deviation from this rule in rare cases in the interests of free flow of versification. There must always be yati at the end of a line. That is to say, every line

must end in a complete word. In addition to this, there is internal yati in the case of all metres whose lines contain ten or more syllables each. Some long metres contain more than one internal yati. No internal yati is prescribed for metres of the first nine groups for the evident reason that the lines are too short to necessitate a pause in the middle in reading. But it can, by no means, be said that the internal yati always marks the place where an average reader would need to stop for breath. These places seem more or less arbitrary.

In Telugu, there is no final yati and the internal yati indicates the recurrence of the initial syllable of the line or its equivalent rather than the breaking off of a word. In its essence, Telugu yati is more akin to alliteration than to Caesura. Sometimes, the two ideas are combined; but, as the combination is calculated, except in the case of masters, to impede the course of versification besides leading to the use of expletives, the expedient of using cognate syllables (Savarnaksharas) seems to have been hit upon. For purposes of yati, a syllable means the entire syllable *i. e.*, consonant as well as vowel but where the alliterating syllables contain more than one consonant each, it is enough if any one of them in the one agrees with any one in the other.

The subject of yati has always been a fruitful source of discussion with the Telugu grammarians. The present work treats of ten kinds of yati. Vinnakota Peddanna describes twelve and Ananta twenty four sorts of yati, while Appakavi treats of no less than forty one kinds. A good many of these can be grouped under *Akhanda* yati which the purism of Appakavi rejects as barbarous. Akhanda yati may be described as yati with a syllable which is the result of *Sandhi*, as *bha* in *Vrishabhadhipa* (*Vrishabha+adhipa*). Appakavi lays down that, for purposes of yati, you can only take the *a* in bha and not the whole syllable *bha*. This would be yati in the Sanskrit sense. Some writers on prosody recognize Akhanda yati but it must be said that it is very sparingly used even by those who defend it.

Prasa or Rhyme:—*Prasa* corresponds to the English rhyme but occurs in the second syllable of each line of the verse. When it occurs also at the end of the line, it is called *antya prasa* but this is used only as an embellishment and very occasionally. It is the consonant that counts for prasa and the vowel does not matter. The same consonant or set of consonants must recur in all the lines. Canarese prosody allows the first four consonants of each *varga* or class to rhyme with one another, but this is allowed only to a limited extent in Telugu. Even in Canarese, the latitude allowed

by the rules is not availed of to any large extent in practice. If the rhyming syllable is preceded by a long syllable or Anusvara in one line, it must be so in all the other lines.

The double restriction of yati and prasa, no doubt, renders versification in Telugu more difficult than in most other languages, but it is not without its uses. Besides rendering verses more melodious than they would otherwise be, yati and prasa afford an invaluable aid in investigating the morphology of words. Their disadvantage lies, as has already been stated, in limiting the scope for the choice of expression and leading to the use of inappropriate or unnecessary words. Both these evils are greatly minimized in standard classics not only by their authors possessing unlimited command of language-both Telugu and Sanskrit but also by the adoption of two expedients already referred to *viz.* the use of substitutes (Savarnas) and the elimination of the idea of pause in yati. That these restrictions are not felt as a great hardship is evident from the fact that there is perhaps more versification going on at the present time in Telugu than in any other language—at least in Southern India. It must be noted, moreover, that the full force of this restriction is felt only in vrittas and that much latitude is allowed in the composition of jatis.

J. RAMAYYA.

పీఠిక.

—గ్రంథప్రయోజనము.—

కవిజనాశ్రయ మనునది యీగ్రంథమునకు గ్రంథకర్త యిడిన పేరు. లోకములో దీనికి సర్వసాధారణముగా భీమన ఛంద స్సను వాడుక కలదు. దీనికిఁ గారణము ముందు దెలియఁ దగును. ఈగ్రంథములోని పద్యములు కొన్ని సులక్షణ సారమునందుఁ జేరియున్నవి, గాని, కవిజనాశ్రయ మింతవఱకు నెచ్చటను సమగ్రముగ ముద్రింపఁబడి యుండలేదు. ఆంధ్ర చ్ఛందోలక్షణము సవిస్తరముగ నెఱుంగఁగోరువారల కప్పకవీయమునకు మించినగ్రంథము లేదని చెప్పవచ్చును, గాని, యది పెద్దది యగుటచేత ఛందోలక్షణము సంక్షేపముగ గ్రహింప వలయు ననువారికిఁ గవిజనాశ్రయ ముపయోగపడిన ట్లది యుపయోగపడదు. మఱియును, గవిజనాశ్రయ మాంధ్రచ్ఛందో గ్రంథములందెల్లఁ బ్రాచీనతమమయిన ట్లగపడుచున్నది, కావున, ఛందోలక్షణము కాలక్రమమున నెట్లుమాఱినదియుఁ దెలియఁ గోరు విద్వాంసులకు మిక్కిలి యుపకరించును.

— పాఠనిర్ణయము. —

ఈక్రింద వివరింపఁబడు పది వ్రాతపుస్తకముల శోధించి యీగ్రంథపాఠము నిర్ణయింపఁబడినది. అవి యేవన —

క. "చిదంబరము పుస్తకము" అనుపేరుతో నున్నది. ఈప్రతి దోషాధికారాంతమును బూర్తిగ నున్నది. దానిపిదప ఛందోవిషయమైన సీసమాలిక గలదు. అది కవిజనాశ్రయములోఁ జేరినది కాదు. ప్రతి యంతప్రాఁతదికాదు. అచ్చటచ్చటఁ దప్పులుకలవు. మొత్తముమీఁద మంచి ప్రతి. ఇది పరిషత్పుస్తక భాండాగారమం దున్నది.

చ. పరిషత్సంఖ్య 3. ఈ సంపుటములో మొదట నాంధ్ర కౌముదియుఁ, బిదపఁ గవిజనాశ్రయమును గలవు. అంత మంచిప్రతి కాదు. అసంపూర్ణము. వేంకటే శయ్యగా రిచ్చినది.

ట. పరిషత్సంఖ్య 31. ఈసంపుటములో లక్షణశిరో మణియును గవిజనాశ్రయమును గలవు. కవిజనా శ్రయము లయవిభాతిలక్షణమువఱకు నున్నది. అంత మంచిప్రతి కాదు..

త. పరిషత్సంఖ్య 34. ఈసంపుటములో 1 కవిజనా శ్రయము, 2 ఆంధ్రభాషాభూషణము, 3 కవిజనా శ్రయము, 4 అంగజవిజయమును గలవు. అసం పూర్ణము.

ప. పరిషత్సంఖ్య 65. అక్షరలవఱకు మాత్ర మున్నది. మంచిప్రతి. పుదుక్కోట రత్నసామయ్య బి ఏ. గా రిచ్చినది.

గ. పరిషత్సంఖ్య 164. ఈసంపుటములో 1 ఆనందరంగరాట్ఛందము, 2 కవిజనాశ్రయము, 3 నానార్థనిఘంటువుఁ గలవు. కవిజనాశ్రయము మంగళమహాశ్రీవృత్తమువఱకు నున్నది.

జ. పరిషత్సంఖ్య 257. ఈసంపుటములో నరసభూపాలీయము, కవిజనాశ్రయము నున్నవి. మిక్కిలి ప్రాఁతప్రతి. మత్తకోకిలవఱకు నున్నది. ఈగ్రంథము భీమకవిరచించినట్లున్నయవతారిక యీప్రతియందు మాత్రమే యున్నది. తొట్టియం బాలసుబ్రహ్మణ్యముగా రిచ్చినది.

డ. పరిషత్సంఖ్య 391. ఈపుస్తకములో 1 ఆంధ్రనామసంగ్రహము, 2 ఆంధ్రభాషాభూషణము, 3 కవిజనాశ్రయము, 4 అనంతునిఛందస్సు, 5 దేశితెనుఁగుమఱుఁగులు, 6 నానార్థనిఘంటువు, 7 రేఫఱకారనిర్ణయము, 8 కవిచింతామణి యను గ్రంథము లున్నవి. కవిజనాశ్రయ మసంపూర్తిగా నున్నది. వృత్తపాదములకుఁ బ్రస్తారక్రమము చూపఁబడినది.

ద. సి. పి. బ్రౌనుగారు వ్రాయించిన కాగితపుఁబ్రతి. దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములో నున్నది. అసంపూర్ణము. ఈప్రతి బ్రౌనుగారియొద్దనుండిన పండితులచే సంస్కరింపఁబడియున్నది.

ఋ. పరిషత్సంఖ్య 320. సమగ్రము. పిళ్లపాళియం సుబ్ర హ్మణ్యముగా రిచ్చినది.

ఈ ప్రతులలోఁ దొమ్మిది తాటియాకులమీఁద వ్రాయఁబడినవి. వీనిలో ననేకములు ద్రవిడదేశమున దొరకినవి. పరిషత్పుస్తకభాండాగారమునం దున్నవి. ద. యనునది కాగితపుఁ బుస్తకము. సి. పి. బ్రౌనుమహాశయుని యాజ్ఞానుసారముగాఁ బరిష్కరింపఁబడిన ట్లగపడుచున్నది. కాని, కొన్నిస్థలములయందుఁ బరిష్కర్తలు సంప్రదాయము తెలియక యొప్పులఁ దప్పులుగా దిద్దినారు. పై ప్రతులలోఁ గొన్ని యసమగ్రములు, కొన్ని సమగ్రములు. వ్రాఁతతప్పు లన్నిటియందును గలవు. ఇది లేఖకప్రమాదజనితమా, లేక కవిప్రయుక్తమా యని నిర్ణయించుట కష్టమని తోఁచుపట్టు లచ్చటచ్చట నున్నవి. కవ్యుద్దేశమునకు భంగము కలుగకుండ వ్రాఁతతప్పులను మాత్రము దిద్దవలయునను సంకల్పముతో నా బుద్ధికిఁ దోఁచినట్లు సవరణలు చేసినాఁడను. పాఠభేదము లున్నచో నాయాపుటలయందు దడుగునఁ జూపినాఁడను. కొన్ని పద్యములు కొన్ని ప్రతులయందుమాత్రమే యున్న యెడల నవి యే ప్రతులందున్నవో సూచించినాఁడ. అన్య గ్రంథములనుండి తెచ్చి యిందుఁ గలిపినపద్యములఁ బరిహరించినాఁడ. ప్రక్షిప్తము లని తోఁచిన పద్యముల ననుబంధముగాఁ గూర్చినాఁడ. కన్నడఛందమునకును దెలుఁగుఛందమునకును గలసామ్యము లచ్చటచ్చటఁ గనఁబఱిచినాఁడ. ఇవి జాత్యధికారమునం దధికముగా నున్నవి. వ్రాఁతపుస్తకములు శోధించుట

లో పోతుకుచ్చి వేంకటసుబ్రహ్మణ్యము ఎం. ఏ. గారును, ముద్రణకాలమందుఁ దప్పులు దిద్దుటలో మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారును సాహాయ్యమొనరించిరి, గాన, వారికి వందనము లర్పించుచున్నాఁడను.

— గ్రంథకర్తృనిర్ణయము. —

ఈ గ్రంథమునకుఁ గర్తయెవ్వఁడో, యిదియెప్పుడు పుట్టినదో నిర్ణయింపవలసి యున్నది. 'కవిజనాశ్రయుఁడు మల్లియ రేచసుకవి' యీ గ్రంథమును రచించినట్లు గ్రంథమునం గవిప్రతిజ్ఞలో నున్నది; కాని, "జ" యను ప్రతిలోఁ గల యవతారికలో రేచన రచియించినట్లుగ వేములవాడ భీమకవి యీగ్రంథమును రచించినట్లున్నది. ఈయవతారిక యొక్క ప్రతిలోమాత్ర ముండుటచేఁ బ్రక్షిప్తమని తోఁపవచ్చును, గాని, కవితావైఖరినిబట్టి చూడ నది ప్రక్షిప్తము కా దనియే నానమ్మకము. దీని కనుగుణముగా లోకమందెల్లెడల నీగ్రంథము వేములవాడ భీమకవికృత మనియే ప్రతీతికలదు. అప్పకవ్యాది లాక్షణికుల మతముకూడ నిదియే. అనేకము లగువ్రాఁతపుస్తకముల యట్టలమీఁద "భీమనఛందస్సు" అని వ్రాయఁబడి యున్నది. "అనవద్యకావ్యలక్ష" ణేత్యాదిపద్యమునకుఁ బూర్వము "బ"ప్రతిలో నీక్రిందిపద్యములు రెండున్నవి.

1. పరఁగిన విమలయశోభా
సురనిరతుఁడు భీమనాగ్రసుతుఁ డఖిలకళా
పరిణతుఁ డయ్యెను భూసుర
వరుఁడు ప్రసాదోదితత్రిభువశ్రీయుతుఁ డై.

2. అసమానదాన రవితన
యసమానోన్నతుఁడు యాచకాభరణుఁడు ప్రా
ణసమానమిత్రుఁ డీకృతి
కి సహాయుఁడుగా నుదాత్తకీర్తిప్రీతిన్.

ఈపద్యము లనన్వయముగా నుండుటచేత నందుఁ బేర్కొనఁబడిన భీమునకును గ్రంథమునకును గలసంబంధ మిట్టిదని నిర్ణయింప వలనుఁ గాక యున్నది.

కాకతీయ ప్రతాపరుద్రుని కాలమున వర్ధమానపురము నేలిన భీమరాజు తమ్ముఁడైన సగోకర్ణుఁ డీగ్రంథమును రచించి కల్యాణపురాధీశ్వరుఁ డైనజగదేకమల్లుని సేనాపతి యగు రేచ భూపాలున కంకితము చేసె ననియు, వేములవాడ భీమకవిరచించినది నృసింహపురాణము, గాని, కవిజనాశ్రయము కాదనియు "ఆంధ్రులచరిత్ర"* మందు, చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసిరి; కాని, యావ్రాఁత కాధారము లేవియుఁ గనఁబఱిచి యుండలేదు. గ్రంథము రేచనకృత మని యొక్కటియు, భీమకవి కృత మని యొక్కటియు లోకమున రెండు ప్రతీతు లుండ నీరెంటికి భిన్నముగ మూఁడవత్రోవఁ ద్రొక్కిన వీరభద్రరావుగా రందుకుఁ బ్రమాణ మేమియుఁ గనఁబఱుపకయుండుట వింతగా నున్నది. నిరాధార మగు నీ సిద్ధాంతమును ఖండింపఁ బూనుట యనావశ్యకము గావున గ్రంథము భీమకవి కృతమే యనులోక ప్రతీతి ననుసరింతము.

---

* మధ్యయుగము. పుట-164.

—:రేచన విషయము —

రేచన భీమన లెవ్వరో యేకాలమం దేదేశమం దుండిరో నిర్ణయింపవలసి యున్నది.

క. వేములవాడను వెలసిన
భీమేశ్వరకరుణఁగల్గు భీమనుకవి నేఁ
గోమటి రేచనమీఁదను
నీమహిఁ గవులెన్న ఛంద మెలమి రచింతున్.

అను నవతారికాపద్యముం బట్టియు, దండకవృత్తలక్ష్యములోని ‚‚వణిగ్వంశచూడామణీ" యను సంబోధనముం బట్టియు రేచన వైశ్యుఁడనియు, శ్రావకాభరణాంకుఁడును, వాదీంద్ర చూడామణి శిష్యుడును, ‚‚జినమతహితుఁడు" (పుట 37, పద్యము 45) నని యుండుటచే జైనుఁ డనియుఁ దెలియుచున్నది. మఱియు నితఁడు ధనికుఁ డనియుఁ, గవుల కాశ్రయుఁ డనియుఁ గూడ నీగ్రంథమువలననే తెలియవచ్చుచున్నది. కాని యంతకంటె నధికముగా నతనిం గూర్చి తెలిసికొనుట కాధారములు లభింపలేదు.

— వేములవాడ భీమకవి జన్మభూమి నిర్ణయము. —

భీమకవి గోదావరీమండలమందు కాకినాడకు సమీపమందున్న వేములవాడలో జన్మించె ననియు, వేములవాడ కామడదూరములో నున్న దాక్షారామగ్రామమున వెలసియున్న భీమేశ్వర ప్రసాదమున జన్మించుటచే భీమన యను నామ మతనికిఁ గలిగిన దనియు లోకములో నొక ప్రతీతి గల

డు. గురుజాడ శ్రీరామమూర్తిగారును, రావుబహాదరు కందుకూరి వీరేశలింగము పంతులుగారును దాము రచియించిన కవిజీవితములలో నీప్రతీతినే యవిమర్శముగా గ్రహించినారు. దీనికి బలముగా

మ. ఘనుఁడ న్వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మననాపేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ కస్తూరికా
ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.

అను చాటుపద్య ముదాహరింపఁబడినది. కాని, భీమకవి గోదావరీమండలములోని వాఁడు కాఁడనియు, గోలకొండదేశములోని వేములవాడగ్రామమునకు సంబంధించినవాఁడనియు నాయభిప్రాయము. ఈ వేములవాడ పూర్వము వెలిగందలజిల్లా యనియు నిప్పుడు కరీంనగరం జిల్లాయనియుఁ బేర్కొనిన మండలమందున్నది. దీనికి లేములవాడ యనియు, లేమలవాడయనియు నామాంతరములు గలవు. ఆగ్రామమందున్న కొన్ని శాసనములలో "లేమ్బలవాడ" యనుపేరు గనఁబడుచున్నది. "లేమ్బల" క్రమముగా లేమల, లేముల, వేముల యయి యుండవచ్చును. ఈ గ్రామమున కరకోసు దూరములో నామపల్లి యను నొక యూరు గలదు. నామపల్లియు వేములవాడయుఁ గలిసి పూర్వమొక పెద్దపట్టనముగా నుండెననియు, నచట రాజరాజను రాజు రాజ్యముచేసెననియు, నాకాలమునందు వేములవాడలో లేమలు (భోగస్త్రీలు) నివసించుటచే నాగ్రామమునకు లేమల

వాడయను పేరు గలిగిన దనియు వేములవాడ ప్రాంతమందుఁ బ్రబలమైన వాడుక గలదు. రాజరాజేశ్వరుఁడను రాజీదేశము నేలినట్లు శాసనప్రమాణముకూడఁ గలదు. *

పూర్వోదాహృతావతారికాపద్యములో భీమన కిష్టదైవమైనభీమేశ్వరుఁడు 'వేములవాడను వెలసిన' ట్లున్నది, గాని, దాక్షారామములోని దేవుఁడని లేదు. వెలిగందల వేములవాడలో భీమేశ్వరుని యాలయ మొకటి గొప్పది యున్నది. భీమకవి యా యూరివాఁడే యైన ట్లాప్రాంతమందు దృఢమైన ప్రతీతి యున్నది. ఈవిషయముం గూర్చి యాగ్రామమందలి తగుమనుష్యులు కొందఱు—

'వేములవాడ భీమకవి యీ గ్రామనివాసి యని యీ గ్రామములో పరంపరా చెప్పుకొను వాడుక గలదు."

"భీమకవి యీగ్రామంలో జన్మించి ప్రబుద్ధుడై ప్రాగ్దేశమందు కళింగరాజు వుండే గ్రామమునకు పోయినట్టు వినుకరి వున్నది."

"ఆ భీమకవి వైదికుడే. పూర్వమందు మాకు వారికి సంబంధంబులు వుండెనని చెప్పంగ విని వున్నాము."

అనివ్రాసి, భీమకవి శాపముచే నన్నము సున్నము, పప్పులు కప్పలు నయ్యె నను కథ నుదాహరించి—

---

* సారంగధరచరిత్రములోని యితివృత్త మీనామపల్లియందే జరిగినదని వేములవాడవాస్తవ్యుల నమ్మకము.

"యేయింటిలోపల ప్రయోజనం అనగా అంన్నసంతర్పణ అయివుండెనో ఆయింటివారు నాటనుంచి అప్పాల (పప్పల)వారని పేరుగలవారై యున్నారు. అంతకుముందు వీరియింటి పేరు కొండపలక అని వుండెను. ఆసంశం పరంపరా యిదివరకు జరుగుతు వుంన్నది."

అని వ్రాసినారు. మఱియు, భీమన యిష్టదైవ మయిన భీమేశ్వరుని గూర్చి వారే యిట్లు చెప్పుచున్నారు.

"వేములవాడలో భీమాలయము మహాదండిది కలదు. రాజేశ్వరమహాత్మ్యములోపల యీ రాజేశ్వరుణ్నిన్ని భీమేశ్వరుడని చెప్పి వున్నది. ఆలయము మిక్కిలి విశాలమైనది. లింగము మిక్కిలి గొప్పది. ఇటువంటి దేవాలయ నిర్మాణము యెక్కడ లేదు. జైనవిగ్రహములు భీమేశ్వరాలయములో లేవు. అచ్చటి కోనేరును యేబది సంవత్సరముల కింద పూడ్చివేసినారు. ఆ కోనేరుయొక్క కణీల తెచ్చి రాజేశ్వరస్వామి సన్నిధియందున్న సరోవరము తంతెలుగా నిర్మాణము చేసిరి. భీమకవివరప్రదాతయీభీమేశ్వరుడే"*

వీరు వ్రాసినదంతయు విశ్వాసపాత్రమని చెప్పుట కవకాశము లేదు, గాని, భీమకవి యాప్రాంతమువాఁడను ప్రతీతి యచట నిప్పటికి నున్న దనుట కిది ప్రబల ప్రమాణము కాక

* భీమకవి వెలిగందల ప్రాంతమువాఁడైనట్లుగ నచ్చటఁ బ్రమాణము లేమైన నున్నవేమో తెలిసికొని రావలయునని పరిషత్పక్షమున 1915 సం. జూలై నెలలో దూపాటి తిరుమల వేంకటరమణాచార్యులు గారిని బంపఁగా నాయన వేములవాడగ్రామనివాసులలోఁ గొందఱిచే నొకపత్రము వ్రాయించి తెచ్చెను. ఆపత్రములోని భాగము లే పై నుదాహరింపఁబడినవి.

పోదు. ఈ ప్రతీతిని దృఢపఱుచుటకు పేఱొక సాధనము గూడఁ గలదు. రేచన జైనకోమటిగదా. పూర్వకాలమందు గోదావరీ మండలమునఁగూడ జైనమతము వ్యాపించి యుండె ననుటకు సందేహములేదు. కాని, భీమకవికాలమం దుండె నని చెప్పుట కాధారములు కనఁబడలేదు. వెలిగందల ప్రాంతదేశమం దిప్పటికిని జైనకోమట్లున్నట్లు కనుపట్టుచున్నది. ఈవిషయము మయి వేములవాడ గ్రామస్థులు:—

"యీగ్రామమందు వెన్కటికి జైనమతస్థులు చాలా వుండిరి. ఆ జైనమతస్థాపనా అయిన దేవాలయములు వున్నవి. యెక్కడనగా మూడేపల్లిలో, విలాసవరంలో, కొత్తపల్లిలో, నగనూరిలో మొదలుగాగల గ్రామములలో వున్నవి. యీ గ్రామములు వేములవాడ సమీపగ్రామములు. ఆ జైనమతస్థులైన కోమట్లు యిప్పటికి జగత్యాలలో, దోమకొండలో, బిక్కనూరిలో వున్నారు. ఆగ్రామములున్నూ వేములవాడ సమీపంగానే వున్నవి"

అని వ్రాయుచున్నారు.

భీమకవి వెలిగందలవేములవాడగ్రామనివాసి యని యీ ప్రాంతమందుఁ బ్రతీతి యుండుటంబట్టియు, గ్రంథావతారికలో భీమన తనయిష్టదైవము వేములవాడ భీమేశ్వరుఁడే యని చెప్పుటంబట్టియు, వెలిగందల వేములవాడలో భీమేశ్వరాలయ ముండుటవలనను, నాఁటికినేఁటికినిగూడ నాప్రాంతమందు జైను

లైన కోమట్లుంచుట చేతను భీమకవి యూ దేశమువాఁడే యనినిర్ణయించుట కాక్షేప ముండఁగూడ దని నాయభిప్రాయము.

“ఘనుఁడ వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ ....”

అను చాటుపద్య మీసిద్ధాంతమును బాధించునట్లు స్థూల దృష్టికిఁ దోఁపవచ్చును, గాని, బాధింపదు. ఏల యన, వేములవాడక్షేత్రమాహాత్మ్యములో నాస్థలమునకు దక్షవాటి యను సంజ్ఞకూడఁ గలదు. దీనికిఁ బ్రమాణము.

శ్లో. ఏవం శ్రుత్వావచో దేవా వీరభద్రముఖేరితం,
ప్రణేముశ్చ శివౌతత్ర పూజయామాసురుత్తమా.
ఉపయాతౌతతో భూయో మిహపశ్శిఖరంశివౌ,
జనయామాసతు స్తత్ర శివలింగం సనాతనమ్.
దక్షవాట్యాం భీమలింగం యత్ర రాజేశ్వర శ్శివః,
అస్య లింగస్య మాహాత్మ్యం దృష్ట్వా సర్వేహావిర్ముఖాః.
పుపూజు స్సర్వకామైశ్చ వీరభద్రస్యసన్నిధౌ,
సదేవతాస్త్రై రపి పూజ్యమానం విలోక్యభీమేశ్వర మప్రమేయం,
అథోక్షజాద్యైరభినంద్యకామాన్ దదౌ మహాత్మా యువసద్గుణేభ్యః.

ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే రాజేశ్వరమాహాత్మ్యే శివ స్వరూపదర్శనన్నామ చత్వారింశోధ్యాయః.

(అని యున్నది.)

ఈ హేతువు లన్నిటింబట్టి భీమకవి వెలిగందలసీమవాఁడు, గాని, గోదావరీమండలము వాఁడు కాఁ డని యూహింపఁ దగి యున్నది.

— భీమకవికాలనిర్ణయము —

ఇఁక భీమకవికాలమును నిర్ణయింపవలయును. పూర్వో దాహృత మగు—

మ. ఘనుఁడ న్వేములవాడ వంశ జుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నా పేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ కస్తూరికా
ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.

అనుపద్యము మూఁడవపాదములోఁ గొంచెము పాఠభేద ముఁ గల్పించి యదియే ముఖ్యాధారముగా భీమకవి నన్నయ భట్టుకంటెఁ బూర్వుఁడని గురుజాడ శ్రీరామమూర్తిగారును, ఈ పద్యమును మఱికొన్నిపద్యములను నాధారము చేసికొని భీమన పదునాల్గవశతాబ్దమువాఁడని కందుకూరి వీరేశలింగముపంతులు గారును వ్రాసినారు. ఈ రెండుమతములుగూడఁ నసమ్మతము లే. శ్రీరామమూర్తిగారి పాఠముప్రకారము పైపద్యములో "భీమన నా పేరు వినంగఁ జెప్పితి వెలుంగాధీశ" యని యుండవలయును. "వెలుంగాధీశ" యనఁగా "విమలాధీశ" యని యర్థ మఁట! విమలాధీశుఁ డనఁగా రాజనరేంద్రునితండ్రి యఁట! ఈ హేతువుచే భీమన నన్నయభట్టుకంటెఁ బ్రాచీనుఁ డఁట! ఈవాదమం దెన్నిదోషము లున్నవో చూడుఁడు. రాజనరేంద్రునితండ్రి విమ

లాదిత్యుఁడు, గాని, విమలాధీశుఁడుగాఁడు. విమలాధీశుఁడన విమలాదిత్యుఁ డెట్లగునో తెలియకున్నది. విమలాధీశుఁ డనన ర్థమేమి? ఇదియొకదోషము. విమలాధీశునకు వెలుంగాధీశుఁడనుపే రెట్లు కలిగినదో తెలియదు. తెలుంగురాయఁ డనినట్లు వెలుంగురాయఁడని కాని, వెలుంగురాజని కాని, రూఢనామ మున్నదా? లేదు. విమలశబ్దము విశేషణము. వెలుఁగుశబ్దము విశేష్యము. ఈరెంటికి నర్థములో భేదమున్నది. భీమనవంటిమహాకవి విమలాదిత్యునిసంబోధించు నవసరమున నతనిని సరియైన పేరుపెట్టియే పిలుచునుగాని యిట్లవకతవకగా నేల మార్చును? ఇది రెండవ దోషము. వెలుంగాధీశ యనునప్పుడు సంధి యెట్లు కుదిరినది? వెలుంగు + అధీశ, యనికదా పదచ్ఛేదము. సంస్కృతసమాసముచేసినచో "వెలుంగ్వధీశ" యనికావలయును. తెలుఁగుసమాసముచేసినయెడల "వెలుంగధీశ" యగును, "వెలుంగ + అధీశ" యని రెండుపదములు సంబోధనాంతములే యన్నపక్షమున "వెలుంగయధీశ" యని యుండవలెను. "వెలుంగాయధీశ" యని యుండినను నుండవచ్చును. ఏవిధముగాఁ జూచినను "వెలుంగాధీశ" యని కానేరదు. ఇది మూఁడవదోషము. త్రిదోషసహితమయిన యీవాదము శ్రీరామమూర్తిగారిమనస్సున కెట్లునచ్చినదో తెలియకున్నది.

ఈపద్యములో "వెలుంగాధీశ" యనుటకు బదులుగాఁ "తెలుంగాధీశ" యను పాఠమును జెప్పి, తెలుంగురాయఁడు 14 వ శతాబ్దమువాఁడు గావున భీమనయు నాకాలమువాఁడే యని వీరేశలింగముగారు నిర్ణయించిరి. ఈ పాఠమునకు శ్రీరామ

మూర్తిగారి పాఠమునకుఁ బట్టిన మొదటి రెండుదోషములును బట్టవు, గాని, మూఁడవదోషము తప్పక పట్టును. భీమకవి యిట్టి దుష్టప్రయోగము చేయఁడు. చేయునని యూహించుట యసమంజసము.

ఈ హేతువులను బట్టి యీపాఠములు రెండును దప్పే యని నిశ్చయింపవలసి యున్నది. భీమకవి కళింగదేశపురాజు నాశ్రయించియుండెనని సర్వజనసమ్మతమైన ప్రతీతిగలదు. శ్రీరామమూర్తిగారు, వీరేశలింగము పంతులుగారును గూడ నీప్రతీతి సత్యమైనదని గ్రహించియున్నారు కళింగాధీశ యను పాఠ మీ ప్రతీతి కనుగుణము. సర్వవిధముల నిర్దుష్టము. ఇదియే కవిప్రయుక్తమైన పాఠమై యుండవలయును.

ఈనిర్ణయమువలన భీమకవి నన్నయభట్టునకుఁ బూర్వుఁ డను శ్రీరామమూర్తిగారి సిద్ధాంతము పూర్వపక్షమైనది. వీరేశలింగము పంతులుగారివాదమునకుఁ గల యితరప్రమాణముల విమర్శింతము. అవి రెండు. ఏవియన:—

(1) ఉ. చక్కఁదనంబుదీవి యగుసాహిణిమారుఁడు మారుకైవడిం
బొక్కపడంగలండు చలమున్ బలమున్ గల యాదళుక్యపుం
జొక్కనృపాలుఁ డుగ్రుఁడయి మాడ్కలమంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరునిమీఁదికివచ్చిన రిత్తపోవునే.

అనుచాటువు భీమకవి చెప్పిన ట్లూహించి సాహిణిమారుఁడు ప్రతాపరుద్రునికాలములో నుండినట్లు సోమదేవరాజీయమునఁ జెప్పఁబడియున్నదనియు నందువలన నాతఁడును భీమకవి

యుఁ గూడఁ బదునాల్గవశతాబ్దాదియం దుండినవా రని నిశ్చయింపవలసి యున్న దనియు వ్రాసినారు. ఈపద్యము భీముకవి చెప్పిన దనుట కప్పకవి సాక్ష్యముతప్ప వేఱొకసాక్ష్యము లేదు. అప్పకవి భీమనకాలమువాఁడు గాఁడు. సాహిణిమారుని కాలమువాఁడును గాఁడు. వారిరువురకు నెంతో తరువాతివాఁడు. నన్నయభట్టాంధ్రశబ్దచింతామణి కలియుగమునకాదిని రచియించెనని వ్రాసినయాతఁ డితఁడే. ఈతఁడన్నమాత్రాన నాపద్యము భీమనరచియించినదే యని యెట్లు విశ్వసింపవలెనో తెలియదు. ఈయప్పకవియే కదా భీమకవియు నన్నయభట్టును సమకాలికులని వ్రాసెను. దానికిని దీనికిని నెట్లుసమన్వయము చేయవచ్చును? ఇట్టిసాక్ష్యమునుబట్టి తీర్మానములు చేసినయెడల సత్యము తేలదు.

కవిజనాశ్రయములోని యతిచ్ఛందోధికారమునందు —

(2) క. ద్వీపమునకు నాకమునకు, నాపై శాస్త్రోక్తి నచ్చు లాదేశసమా
ప్రాప్తి గలుగుటయు వళు, లాపాదింపుదురు కొంద ఱచ్చును హల్లున్.

అను లక్షణమును జెప్పి, లక్ష్యములుగాఁ గావ్యాలంకారచూడామణి నుండి—

ఉ. ద్వీపులఁ ద్రుంచి విశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటయుం బ్రసన్నయై
గోపతిధేను వవ్విభునకుం దనవైభవ మిచ్చెఁ గాకయే
భూపతులీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధివహించి రుర్వరన్.

క. నీకరవాలముపాలై, నాకంబున కరిగి రాజనారాయణ యా
భూకాంతు లెట్టిచనవో, నాకవిటోత్తములఁ దూలనడుతురు లీలన్.

అను పద్యములను గవి యుదాహరించియున్నాఁడు. దీనిని బట్టి వేములవాడ భీమకవి కావ్యాలంకారచూడామణిని గృతి నందిన విశ్వేశ్వరరాజు కాలములోనో తరువాతనో యుండి యుండవలె” నని వీరేశలింగము పంతులుగారు వేఱొకహేతువు చెప్పినారు.

ఈలక్షణము లక్ష్యముఁగూడఁ గావ్యాలంకార చూడామణిలోనివి గాని కవిజనాశ్రయములోనివి కావు, కావ్యాలంకారచూడామణి యచ్చుప్రతిలో నీపద్యము లాదేశవళికి లక్షణలక్ష్యములుగా నున్నవి, కవిజనాశ్రయమునం దాదేశవళి చెప్పఁబడలేదు. కవిజనాశ్రయము లిఖితప్రతులు కొన్నింటిలో నీపద్యములు దూర్పఁబడి యుండవచ్చును. అట్లయినచో నవి ప్రక్షిప్తములు. కవి లక్ష్యలక్షణములు రెంటిని దానే చెప్పెను గాని యితరులు రచించిన పద్యముల లక్ష్యములుగాఁ దెచ్చికొనియుండలేదు. “వికటకవులు కొన్నివింతలు గల్పించి, కవిజనాశ్రయమునఁగలపినా”రని యప్పకవి వ్రాసినది యథార్థము. ఈయనర్థము ప్రాచీనగ్రంథముల కన్నిటికిం బట్టినదియే. చక్కఁగా శోధించి ప్రక్షిప్తముల నిరాకరించు భారము విమర్శకుల యం దున్నది. ఈహేతువులం బట్టి వీరేశలింగముపంతులుగారు చేసిన కాలనిర్ణయము కూడఁ ద్యాజ్యమే.

భీమనకాలమును నిర్ణయించుట కాతఁడు కళింగగంగురాజునాస్థానమునం దుండె నని తెలుపు రెండుచాటుపద్యములు ముఖ్యాధారములుగ నున్నవి. ఆపద్యము లెవ్వియున:—

(1) *వేములవాడభీమకవి వేగమె చూచి కళింగగంగు తా
సామముమాని కోపమున సందడిదీరిన రమ్ము పొమ్మనెన్
మోమును జూడ దోషమిఁక ముప్పదిరెండుదినంబులోపలన్
జామున కర్ధముం దతనిసంపద శత్రులఁ జేరుఁగావుతన్.

(2) వేయిగజంబు లుండఁ బదివేలతురంగము లుండ నాజిలో
రాయలగెల్చి సజ్జనగరంబునఁ బట్టము కట్టుకో వడిన్
రాయకళింగగంగ కవిరాజు భయంకరమూర్తి చూడఁ డాఁ
బోయిన మానమాసమునఁ బున్నమపోయిన షష్ఠినాఁటికిన్.

వీనిలో మొదటిపద్యముచే భీమన రాజును దిట్టి పదభ్రష్టుని జేసె ననియుఁ బిదపఁ గొంతకాలమునకు రెండవపద్యముచే దీవించి పదస్థుని గావించె ననియు గాథ కలదు. అది కవిజీవితములలోఁ జూడ నగు.

ఈపద్యములును చాటువులే కాఁబట్టి ప్రబలప్రమాణములు కావనితోఁచవచ్చును. చాటువులేయైనను భీమనకృతములని యన్నిమతములవారు నేకగ్రీవముగ సంగీకరించి యుండుటచేతను, మొదటి పద్యములో భీమనపేరుండుటవలనను, నీపద్యముల ప్రామాణ్యమును బాధించు హేతువులు లేకుండుటనుబట్టియు వాని నాధారముగా గ్రహించుట కాక్షేపముండఁగూడ దని నాయభిప్రాయము. ఈపద్యములలోఁ గళింగగంగు, రాయకళింగగంగు నని పేర్కొనఁబడిన రాజెవ్వఁడో నిర్ణయింపవలయును. 999 వ

* వేములవాడ భీమనకవిలీలను జూచి-యను పాఠాంతరము గలదు.

శకాబ్దము మొదలు రమారమి యిరువదిసంవత్సరములు కళింగదేశము ననంతవర్మయను నామాంతరముగల చోడకళింగగంగదేవుఁడు పాలించినట్లు శాసనములవలనఁ దెలియుచున్నది. ఈరాజుకాలమునఁ బుట్టిన మూఁడు తామ్రశాసనములు ఇండియన్ అంటిక్వెరీ (Indian Antiquary) అనుపత్రిక 18 వ సంపుటములోఁ బ్రకటింపఁబడియున్నవి. వానిలో నీతనిపట్టాభిషేకకాల మిట్లు వివరింపఁబడినది.

శకాబ్దే నందరంధ్రగ్రహగణగణితే (999) కుంభసంస్థే దినేశే
శుచే పక్షేతృతీయాయుజి రవిజదినే రేవతీభే నృయుగ్మే
లగ్నే గఁగాన్వవాయాంబుజవనదినకృద్విశ్వవిశ్వంభరాయా
శ్చక్రం సంరక్షితుం సద్గుణనిధి రధిప శ్చోడగంగోభిషిక్తః.

ఈకాలమునందే రాజరాజచోడగంగనురాజు వేంగీదేశమును బాలించుచుండెను. ఈతఁడు రాజనరేంద్రుని పౌత్రుఁడు. కాంచీపురము రాజధానిగా వేంగీచోళదేశముల నేకచ్ఛత్రముగా నేలిన కుళోత్తుంగచోళుని యగ్రపుత్రుఁడు. తండ్రి యాజ్ఞానుసారముగ వేంగీదేశమును బాలించెను. అతఁడు 1006వ శకాబ్దమునందభిషిక్తుఁడైనట్లు ఎపిగ్రాఫియా ఇండికా (Epigraphia Indica) యనుపత్రిక 6వ సంపుటమునఁ బ్రకటింపఁబడిన తేకిశాసనమునం దిట్లు చెప్పఁబడియున్నది.

"శాకాబ్దేరసఖాంబరేందుగణితే (1006) జ్యేష్ఠేథమాసేసితే
పక్షేపూర్ణతిథా దినే సురగురోర్జ్యేష్ఠాం శశాంకేగతే

సింహే లగ్నవరే సమస్తజగతీరాజ్యాభిషిక్తోముదే
లోకస్యోద్వహతిస్మ పట్ట మనఘః శ్రీరాజరాజో విభుః.

ప్రస్తుతవిచారమునకు భీమన కాశ్రయుఁడైన రాజు వీరిరువురిలో నెవ్వఁడైన నొక్కటియే. కాని, కళింగగంగనుసంజ్ఞ యనంతవర్మచోడగంగదేవునకే యన్వర్థ మగును. అతఁడు 999 శక సంవత్సరమాదిగా నించుమించు 60 సంవత్సరములు రాజ్యము చేసెను. భీమకవి యీతనిరాజ్యకాలము పూర్వభాగములో నుండెననిన 924 వ శకాబ్దమునఁ బట్టాభిషిక్తుఁడైన రాజరాజు నాస్థానకవి యగు నన్నయభట్టునకు రమారమి 100 సంవత్సరముల తరువాతివాఁ డగును. భీమకవి యనంతవర్మరాజ్యావసానదశయం దుండెననుకొన్నచో మఱి ముప్పది నలువది సంవత్సరముల తరువాతివాఁ డగును. కాని, శ్రీరామమూర్తిగా రనుకొన్నట్లు నన్నయభట్టుకంటెఁ బ్రాచీనుఁడు కాఁడు. వీరేశలింగముపంతులుగా రెంచినట్లు 14 వ శతాబ్దమువాఁడును గాఁడు. 12 వ శతాబ్దారంభమువాఁ డగును.

గ్రంథనిర్మాణకాలమును నిర్ణయించుటకుఁ గొంతవఱ కనుకూలపడు నంశములు రెండు కవిజనాశ్రయమునందే కలవు. ఈ గ్రంథమునందుఁ బదివిధములగుయతులు చెప్పఁబడినవి. కావ్యాలంకారచూడామణియందుఁ బదిరెండువళ్లు చెప్పఁబడినవి. "అనంతుఁ డిరువనాల్గు విశ్రమములు నామీఁదఁ గొందఱు కవిగ్రామణు లిరువదియు నేతురు" విశ్రమములఁ జెప్పిన ట్లప్పకవి చెప్పియున్నాఁడు. అప్పకవి నలువదియొక్కయతుల వర్ణించియు

న్నాఁడు. యతులసంఖ్య కాలక్రమమున వృద్ధియైనట్లు దీనివలనఁ దేలుచున్నది. కవిజనాశ్రయములోఁ జెప్పఁబడిన యతుల సంఖ్య యన్నింటికంటెఁ దక్కువది, కావున, నా గ్రంథమె యన్నింటిలోఁ బ్రాచీన మైన దని యూహింపవచ్చును.

మఱియు నీగ్రంథమున మధ్యాక్కరకుఁ బ్రతిపాదము నందు నాల్గవగణము మొదట యతి విధింపఁబడినది.* ఇది యాధునిక మతము. నన్నయభట్టుకాలమున యతి యయిదవ గణము మొదట నుండినట్లు భారతమువలన విశద మగును. తిక్కనసోమయాజి కవిత్వములో మధ్యాక్కరలు నాకుఁ గనఁబడలేదు. కాని, యెఱ్ఱాప్రెగడకృత మగు నారణ్యపర్వశేషమందు యతి చతుర్గణాదియందె యున్నది. ఈమార్పు నన్నయభట్టునకు నెఱ్ఱాప్రెగ్గడకును మధ్యకాలములోఁ గలిగియుండవలయును. ఈ రెండుహేతువులంబట్టి భీమన నన్నయభట్టు తరువాతివాఁడును విన్నకోట పెద్దనకుఁ బూర్వుఁడును నైనట్లు తేలుచున్నది. కళింగగంగు కాలనిర్ణయముకూడ దీనికి సరిపోవుచున్నది.

— భీమకవిఖ్యాతి —

భీమకవి రాఘవపాండవీయాది గ్రంథములు మఱికొన్ని రచియించినట్లు వాడుకయే గాని యాగ్రంథము లింతవఱకు లభింపలేదు. సరివారలలో నిరంకుశముగాఁ బ్రవర్తించుటయం దాంగ్లేయకవులలో జాన్సన్ (Dr. Samuel Johnson) కవి కెట్టిఖ్యాతి కలదో యాంధ్రకవులలో భీమకవి కట్టి ఖ్యాతిగలదు.

---

* ఇది లక్ష్యమును బట్టి గ్రహింపఁదగు.

— కవిజనాశ్రయమునకు జైనమతమునకును సంబంధము. —

జైనసంబంధము గలయాంధ్ర గ్రంథ మీకవిజనాశ్రయ మొక్కటియె కనఁబడుచున్నది. కన్నడభాషలోని ప్రాచీన గ్రంథము లించుమించుగా నన్నియు జైనులు రచించినవియే. అఱవ భాషయందుఁ గూడ జైనకృతగ్రంథము లున్నట్లు తెలియుచున్నది. పూర్వకాలమందుఁ దెలుఁగుదేశమందును జైనమతము వ్యాపించి యున్నట్లు నిదర్శనములు గలవు. నాగవర్మ మొదలగు కొందఱు జైనకర్ణాటకకవులు తాము వేంగిదేశములోనుండి కన్నడదేశమునకు వెళ్లినట్లు చెప్పికొని యున్నారు. ఆకాలమందు జైనకృతాంధ్రగ్రంథములుకూడఁ గొన్ని పుట్టియుండవచ్చును. అవి యేకారణమువలననో యింతవఱకుఁ బైటికి వచ్చియుండలేదు.

— కవిజనాశ్రయములోని కర్ణాటభాషాసంప్రదాయము. —

కృత్యాదిని సరస్వతీప్రశంస చేయుటయందును మఱికొన్ని విషయములందును నీగ్రంథముప్రాచీనకర్ణాట గ్రంథములమర్యాద ననుకరించి యున్నది. ఈసామ్యముల నందందు గ్రంథమునం జూడనగు.

ఛందోవిషయము.

— గురులఘునిర్ణయము. —

గురులఘుసంయోగముచే గణములు పుట్టును. గణములకూడికచేఁ బద్యము లగును. కావున గురులఘు నిర్ణయము

ఛందశ్శాస్త్రమునకెల్ల మూలము. దీర్ఘాక్షరములును, "జడ్డక్కరముల బొట్టులపిఱుందకడనూఁదినయక్కరములు"ను గురువులు. శేషించినవి లఘువులు. "ఊఁదిన" యను విశేషణసామర్థ్యమునఁ బదాదియందు సంయుక్తాక్షరముండి దాని వెనుకనున్న భిన్నపదము చివర హ్రస్వాక్షరముండినచో నాహ్రస్వాక్షరము లఘువే యని గ్రహింపవలయును. పూర్ణబిందువునకుఁ బూర్వమున్న యక్షరము లన్నియు నూఁది పలుకఁబడున ట్లూహించునది. "వారల్", "చెలఁగున్" ఇత్యాదిస్థలములయందుఁ బొల్లులతోఁ గూడినహ్రస్వాక్షరములు కూడ సంయుక్తాక్షరపూర్వవర్ణతుల్యములె యని గ్రహింపవలయును. సంస్కృతములోఁ బాదాంతమందలి లఘువుకూడ వికల్పముగా (అనఁగా వలసినప్పుడు) గురువగును. ఈశాస్త్రము కన్నడమందును గలదు, గాని, తెలుఁగులో నిరాకరింపఁబడినది. "ఒక్కమాత్ర లఘువై ద్విమాత్రకము గురు వయ్యె" నని సామాన్యముగాఁ జెప్పినాఁడు, గాని, యీలక్షణము సర్వత్ర వర్తింపదు. లఘు వెప్పుడు నొక్కమాత్రయే యగును, గాని, గురువు రెండుమాత్రలకంటె నెక్కువగాఁ గాని తక్కువగాఁ గాని యుండవచ్చును. వ్యంజన మర్ధమాత్ర యను న్యాయముచే "వనితన్" అనునప్పుడు "తన్" అను గురువు సార్ధమాత్రక మగును. "అనఁగాన్" అనుచో "గాన్" అను గురువు సార్ధద్విమాత్రక మగును. ప్లుతస్వరములో మూఁడుమాత్ర లున్నవి. కావున నొక్కమాత్ర గలయక్షరము లఘు వనియు నంతకంటె నధికము గల యక్షరములు గురువు లనియుఁ జెప్పనొప్పును.

— గణనిర్ణయము. —

గురులఘువులు మూఁడేసి కూడిన నొక్కొకగణ మగును. మూఁడుగురువులైన మగణ మగును. అన్నియు లఘువులైన నగణము. ప్రథమద్వితీయతృతీయాక్షరములు మాత్రమే గురువులైనచో నాగణములకు భ, జ, స, లనియు, నాయక్షరములు మాత్రమే లఘువులైనచో వానికి య, ర, త, లనియుఁ బేళ్లు. ఇవి యన్నియుఁ జేరి యెనిమిదిగణము లైనవి. వీని కక్షరగణము లనిపేరు. వీనిలో సమానమాత్రకము లగుగణములు సయితమొకదానికి వేఱొకటి ప్రయోగింపరాదు.

అక్షరగణములకంటె భిన్నములైనవి మాత్రాగణములు. ఈగణములలో మాత్రాసంఖ్యయే ప్రధానముగాని, గురులఘువర్ణక్రమము ముఖ్యము గాదు. ఎట్లన:—సీసపద్యమం దింద్రగణములు సూర్యగణములు వచ్చును. ఇంద్రగణము లాఱును సూర్యగణములు రెండును గలవు. వీనిలో నేదియైనను బ్రయోగింపవచ్చును. ఆప్రకారమే చంద్రగణములును.

ఈమాత్రాగణములకు జాతులలో వినియోగము. దేశ్యజాతులలో వచ్చుగణములు సూర్యగణము లనియు, నింద్రగణములనియుఁ జంద్రగణము లనియు మూఁడు విధములు. ఇవి వరుసగా రెండు, మూఁడు, నాలుగు గురువులఁ బెట్టి ప్రస్తరింపఁగాఁ బుట్టును, ఎట్లనిన:—

(1) రెండుగురువులు పెట్టి ప్రస్తరించినచో:—

U U

| | U

U |

| | | ఇట్లు నాలుగుగణములు పుట్టును.

(2) మూఁడుగురువులచేఁ బ్రస్తరించిన యెడల:—

U U U

| | U U

U | U

| | | U

U U |

| | U |

U | |

| | | | ఇట్లెనిమిదిగణములు పుట్టును.

(3) నాలుగుగురువులతోఁ బ్రస్తరించిన:—

U U U U	U U U |
| | U U U	| | U U |
U | U U	U | U |
| | | U U	| | | U |
U U | U	U U | |
| | U | U	| | U | |
U | | U	U | | |
| | | | U	| | | | |

ఇట్లు పదునాఱుగణములు పుట్టును.

ఆంధ్రకవు లీమూఁడువరుసల గణములలోను మొదటివి రెండేసి గణములు వదలి తక్కినవి గ్రహించి మొదటివరుసలో మిగిలిన రెండుగణములకు సూర్యగణము లనియు, రెండవవరుసలో మిగిలినమూఁడుగణములకు నింద్రగణములనియు, మూఁడవవరుసలో మిగిలిన పదునాలుగుగణములకుఁ జంద్రగణము లనియు సంజ్ఞలుపెట్టిరి. కన్నడకవులు ప్రస్తరింపఁగావచ్చిన గణములన్నియు గ్రహించి మొదటివరుసలోని నాలుగుగణములకు బ్రహ్మగణము లనియు, రెండవవరుసలోని యెనిమిదిగణములకు విష్ణుగణము లనియు, మూఁడవవరుసలోని పదునాలుగణములకు రుద్రగణము లనియు సంజ్ఞలు చేసిరి. సూర్యేంద్రగణములు దేశ్యజాతు లన్నిటియందును వచ్చును. చంద్రగణము లక్కరలు, షట్పదములు వీని యందుమాత్రము వచ్చును.

— వృత్తములు. —

పద్యములు, వృత్తము లనియు జాతు లనియు రెండు విధములు. అక్షరగణనిబద్ధములు వృత్తములు. మాత్రాగణనిబద్ధములు జాతులు. సామాన్యవృత్తము లనియు నుద్ధరమాలావృత్తము లనియు వృత్తములు రెండువిధములు. ఉక్తాచ్ఛందము మొదలుకొని యుత్కృతిచ్ఛందమువఱకును గల యిరువదియాఱుఛందములలోఁ బుట్టినవి సామాన్యవృత్తములు. ఈ వృత్తములలోఁ బాదమున కొకయక్షరము మొదలు ఛందఃక్రమమున నిరువదాఱక్షరములవఱకు నుండును. పాదమున కిరువదియాఱక్షరములకంటె నధికముగా నుండునవి యుద్ధరమాలావృత్తములు. మఱియు సమవృత్తము లనియు, నర్ధసమ

వృత్తము లనియు, విషమవృత్తములనియు వృత్తములు మూఁడు విధములు. గణసంఖ్యయందును, గణక్రమమునందును నన్ని పాదములు సమానముగా నున్నవృత్తములు సమవృత్తములు. రెండు పాదము లొకవృత్తమునకును మఱిరెండు పాదములు వేఱొకవృత్తమునకును సంబంధించినచో నావృత్త మర్ధసమ వృత్తము. అట్టివృత్తములు రెండు నేకచ్ఛందములోఁ జేరిన యెడల స్వస్థానార్ధసమవృత్త మగును. ఒకవృత్త మొకఛంద ములోనిదియు నింకొకటి యింకొకఛందములోనిదియు నయిన పక్షమున నది పరస్థానార్ధసమవృత్తము. నాలుగుపాదములును బరస్పరభిన్నములుగా నున్నవృత్తము విషమవృత్తము. విషమ వృత్తములకుఁ గూడ స్వస్థానపరస్థానభేదము కల్పింపవచ్చునని తోఁచెడును. సమవృత్తముల సంఖ్యయే ప్రస్తారక్రమమున 134217726 అగును. అర్ధసమవిషమవృత్తములం జేర్చిన మొత్త మెంతయగునో గణితజ్ఞులు గణింతురుగాక ! వృత్తము లన్నియు సంస్కృతచ్ఛందమునుండి గ్రహింపఁబడినవియే.

— జాతులు. —

మాత్రాగణములవలనఁ బుట్టినవి జాతులు. ఇందుఁ గందా దులు కొన్ని సాంస్కృతికములు. సీసాదులు దేశ్యములు. గీతా దుల కుపజాతు లనుసంజ్ఞకూడఁ గలదు. దేశ్యజాతులలో సూర్యేంద్రచంద్రగణములు మాత్రమే వచ్చును. అక్కరలు మొదలగు కొన్ని దేశ్యజాతులు కన్నడమునందును గలవు.

అల్పాక్కర, అంతరాక్కర, మధురాక్కర, మధ్యాక్కర, మహాక్కరయని యక్కర లైదు తెఱఁగులు. అల్పాక్కరకుఁ బాద

మునకు మూఁడుగణములు. తరువాతివానికిఁ గ్రమముగా నొక్కొక్క గణ మధికము. ఈయక్కరలకుఁ గన్నడములో, కిఱియక్కర, ఎడెయక్కర, నడువణక్కర, దొరెయక్కర. పిరియక్కర యని పేళ్లు. తెలుఁగులో మధ్యాక్కర యనునది కన్నడములో దొరెయక్కర మైనది. దొరెయన సమాన మని యర్థము. ఈయక్కరలో భాగమునకు రెండేసి యింద్రగణములు నొక సూర్యగణము చొప్పునఁ బ్రతిపాదమును రెండు సమానభాగములుగ విభజింపవచ్చును గాన దీనికి సమానాక్కర యను పేరును, పాదమున కైదేసి గణములుగల యక్కర గణసంఖ్యచే నైదక్కరలకు మధ్యస్థానముననుండుటచే మధ్యాక్కర మను పేరును నన్వర్థములుగా నున్నవి.

— యతి. —

యతిపర్యాయపదములలో వడి యనునది తెలుఁగు, దాని వ్యుత్పత్తి యూహ్యము. తక్కినపదములు సంస్కృతచ్ఛందశ్శాస్త్రమునుండి గ్రహింపఁబడినవి. యతిస్వరూపవిషయములో సంస్కృతమునకును దెలుఁగునకును జాల భేద మున్నది. సంస్కృతమున యతియనఁగా విశ్రమించుస్థానము. అనఁగాఁ బద్యముచదువునప్పుడు గుక్కవిడుచుతా వని యర్థము. పదమధ్యమున గుక్కవిడుచుట కనుకూలింపదు, గావున యతిస్థానమందుఁ బదము తెగిపోవలయును. కనుక యతియనఁ బదవిచ్ఛేదమని భావము. "యతి ర్విచ్ఛేదసంజ్ఞకః" యని వృత్తరత్నాకరము. ఈవిషయము పింగళసూత్రములలో నిట్లు చెప్పఁబడినది.

"అథాతు నామభేదేన విరమో విరతి ర్యతిః
స్వరసంధ్యాప్తసౌందర్యా త్తద్భేదేపీష్యతే క్వచిత్."

అనఁగా సాధారణముగా ధాతుమధ్యమందును బ్రాతిపదికమునడుమను విరతి యుండదు. స్వరసంధివలనఁ జెవికింపుగలుగనప్పుడొకానొకచోట నీవిధికి భిన్నముగా యతి యుండిననుండవచ్చు నని తాత్పర్యము. మహాకవుల కావ్యములలోఁగూడ నచ్చటచ్చట యతిభంగము కన్పట్టుచున్నది. ఉదాహరణము.

"యాచ్ఞాదైన్యపరాంచి యస్య కలహాయంతే మిథ స్త్వంవృణు
త్వం వృణ్విత్యభితోముఖాని స దశగ్రీవః కథం కథ్యతామ్."

అనర్ఘరాఘవనాటకము.

తెలుఁగులో వళియనఁగాఁ బాదాద్యక్షరమునకు సవర్ణమైన యక్షరము వచ్చుటయే. తుల్యాస్యప్రయత్నము లగువర్ణములు సవర్ణములు. సవర్ణము పదాదియందైనను రావచ్చును. పదమధ్యమందైనను రావచ్చును. పదాదియందున్నప్పుడు పద్య మధికశ్రావ్యముగా నుండుననుటకు సందేహము లేదు. నన్నయభట్టు, బమ్మెర పోతరాజు మొదలగు కొందఱు మహాకవుల గ్రంథములలో నిట్టియతు లధికముగా నున్నవి. తిక్కనసోమయాజి కవిత్వములోఁ దఱచుగా యతి పదమధ్యమందే యుండును. మహాకవు లెందునకును సమర్థులే, కాని, సామాన్యకవులు యతిస్థానమందుఁ బదచ్ఛేదము చేయవలయునన్న ననావశ్యకశబ్దము లనేకములు ప్రయోగింపవలసివచ్చును. కవిత్వ మినుమడికగానుండదు.

"యతి కృతి కధిక శ్రావ్యంబై బెడంగుగా నిడవలయుఁ" అని భీమన చెప్పినాఁడు. తొలుత వళియుఁ బ్రాసముఁగూడ శబ్దాలంకారములుగానే ప్రయోగింపఁబడి క్రమముగాఁ బద్యలక్షణములుగా మాఱినట్లు తోఁచుచున్నది. కన్నడమునందు యతి లేదుగాని ప్రాస మున్నది ప్రాసమువలనఁ బద్యమునకు శోభవచ్చునని నాగవర్మ యిట్లుచెప్పెను.

క. నుతశబ్దాలంకారదొ
ళతిశయమదు కన్నడక్కె సతతం ప్రాసం
కృతకృత్య మప్పుదెల్లర
మతదిందదఱిప్పె కావ్యమేంశోభిపుదో? (ఛందోంబుధి)

తెనుఁగులోని యతివంటియతి యఱవములో నున్నదఁట. ఆ భాషలో దానికి "మోనై" యనిపేరు. కన్నడములో నేవిధమైన యతియు లేదు. కర్ణాటాంధ్రభాషల కనేకవిషయములలో నత్యంతసంబంధము కలదు. వీనికి యతివిషయములో నింతభేదమేలకలిగెనో యుభయభాషావేదులు నిర్ణయింతురుగాక.

సంస్కృతములోఁ బదియుపదియగు పంక్తిచ్ఛందము మొదలుకొనియే విశ్రమము విధింపఁబడినది. మొదటి తొమ్మిది ఛందస్సులలోఁ బుట్టినవృత్తములు చిన్నవిగావునఁ బాదమధ్యమందు విశ్రమస్థాన మనావశ్యకమని గ్రహించునది. ఈమర్యాదనే యాంధ్రకవులు నవలంబించిరి. వృత్తములకు సంస్కృతములో నెచ్చట నెచ్చట విశ్రమమో తెలుఁగునఁగూడ నచ్చటనే విధింపబడినది.

గాని, కొన్నితావుల నించుకభేద మున్నది. సంస్కృతములో శిఖరిణీవృత్తమున కాఱక్షరములమీఁదను, పృథ్వీవృత్తమున కెనిమిదియక్షరములమీఁదను యతి. తెలుఁగులో వీనికిఁ బండ్రెండు, పదునొకండునక్షరములమీఁద యతి విధింపఁబడినది. ఇట్లు మఱికొన్నిస్థలములందును భేదమున్నది.

— ప్రాసము. —

యతివలెనే ప్రాసమును మొదటఁ బద్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడిన ట్లగపడుచున్నది. కాని, యది యిప్పు డఱవమందును, గన్నడమందును, దెలుఁగునందును గూడఁ బద్యలక్షణములలోఁ జేరియున్నది. అరవములో దీనికి "యదుకై" యని పేరఁట. ప్రాసమునకు వ్యంజనము ప్రధానము గాని స్వరము కాదు. యతికివలె సవర్ణాక్షరము ప్రయోగింపరాదు. కావున యతికంటెఁ బ్రాసము కవులకుఁ గష్టతరము. వృత్తముమీఁద యతిప్రాసనియమాధిక్యము చేత నితరభాషలయందు కంటెఁ దెలుఁగునఁ బద్యములు చెప్పుట కష్టతర మనుటకు సందేహములేదు. ఈకారణముచే నీనియమముల రెంటినిగూడఁ ద్యజింపవలయు నని కొందఱ కభిలాషముకలదు. యతిప్రాసలు పద్యాలంకారము లగుటయేకాక శబ్దస్వరూపము నిర్ణయించుట కత్యంతోపయోగకరములుగా నుండుటం బట్టియు, నేఁటిదనుక నాంధ్రవాఙ్మయాభివృద్ధి కీనియమములు బాధకములుగా నుండియుండక పోవుటం బట్టియు, నిప్పుడుగూడ నితరభాషలయందుకంటె నాంధ్రమందే కవితాప్రచార మధికముగా

నుండుటం బట్టియు, వృత్తనియమములఁ బాటింపశక్తిలేనివారు సీసాది జాతులలోనే పద్యము లల్లవచ్చును గనుకను, నందుకును జాలనివారు గద్యకావ్యములు రచించుట కాక్షేపములేదు గావునను యతిప్రాసనియమమును త్యజించుట కాంధ్రలోక మంగీకరించు నని తోఁపదు.

జయంతి రామయ్య.

ద్వితీయముద్రణ పీఠిక.

ఈగ్రంథము తొలుత 1917 వ సంవత్సరములోఁ బ్రకటింపఁబడినది. అప్పు డచ్చుపడిన ప్రతు లన్నియు వ్యయమగుటచే నిప్పుడు తిరుగ నచ్చు వేయింపఁబడినది. ఈద్వితీయముద్రణమునందు మూలపాఠములోఁ గొన్ని చిన్నిమార్పులు చేయఁబడినవి. అవి యేవి యనఁగా.—

అవతారికాపద్యములలో మొదటి పద్యము ప్రక్షిప్తములలోఁ జేర్పఁబడినది. వృత్తాధికారమందు 136 వ పద్యము తరువాత "పరస్థానార్థసమవృత్తములలో" అను శీర్షిక క్రొత్తగాఁ జేర్పఁబడినది. ఈక్రింద సూచింపఁబడు పద్యములలోఁ

జిన్నమార్పులు కొన్ని చేయం బడినవి. సంజ్ఞాధికారములో 38, 39, 72; వృత్తాధికారములో 137; జాత్యధికారములో 20.

గ్రంథకర్తృత్వమును గూర్చియు, నిర్మాణకాలమును గూర్చియుఁ గొందఱుపండితు లిటీవలఁ దమతమయభిప్రాయములను బత్రికాముఖమునఁ బ్రకటించినారు. గ్రంథకర్త భీమకవి కాఁడని కొందఱును, గ్రంథము ప్రథమపీఠికలో నేను సూచించినంత ప్రాచీనము కాదని కొందఱును వ్రాసిరి. ఈ యభిప్రాయముల సమబుద్ధితో నేఁ బరిశీలించినాఁడను. కాని, నే నిదివఱలోఁ బడిన యభిప్రాయమును మార్చుకొనుటకు హేతువు లేవియుఁ గానరా లేదు. కాని కాలనిర్ణయవిషయములో బ్రహ్మశ్రీ వఝల చినసీతారామస్వామిశాస్త్రులుగారు చెప్పిన యొకమాటకు మాత్రము సమాధానము చెప్పవలసి యున్నది. మధ్యాక్కరలోని యతిస్థానవిషయము నెత్తుకొని పూర్వపీఠికలో నే నిట్లు నుడివితిని.

“మఱియు నీగ్రంథమున మధ్యాక్కరకుఁ బ్రతిపాదము నందు నాల్గవగణము మొదట యతి విధింపఁబడినది.* ఇది యాధునికమతము. నన్నయభట్టుకాలమున యతి యయిదవ గణము మొదట నుండినట్లు భారతమువలన విశద మగును. తిక్కనసోమయాజికవిత్వములో మధ్యాక్కరలు నాకుఁ గనఁబడలేదు. కాని యెఱ్ఱాప్రెగడకృత మగునారణ్యపర్వశేష

* ఇది లక్ష్యమును బట్టి గ్రహింపఁదగు.

మందు యతి చతుర్థగణాదియందె యున్నది. ఈమూఁడును నన్నయభట్టునకు నెఱ్ఱాప్రెగ్గడకును మధ్యకాలములోఁ గలిగి యుండవలయును. ఈ రెండు హేతువులంబట్టి భీమన నన్నయభట్టు తరువాతివాఁడును విన్నకోట పెద్దనకుఁ బూర్వుఁడును నైనట్లు తేలుచున్నది. కళింగగంగు కాలనిర్ణయము కూడ దీనికి సరిపోవుచున్నది.”

దీనిని ఖండింపఁ దలఁచిన శ్రీశాస్త్రులుగారు రక్తాక్షిసంవత్సరాషాఢమాసభారతిసంచికలో—“మహాకవుల లక్ష్యములను బట్టియే లక్షణములు చెప్పఁబడుట లక్షణశాస్త్రసంప్రదాయ మగుటంజేసి నన్నయార్యాక్కరలకు విలక్షణముగాఁ జతుర్థగణాదిని యతిని నిల్పవలె నని చెప్పుచున్న కావ్యాలంకారచూడామణి చతుర్థగణాదిని యతిని బ్రయోగించి యున్న యెఱ్ఱాప్రెగడకుఁ దర్వాతిదె యని నొక్కి వక్కాణింపఁ దగి యున్నది. ఇట్టి స్థితిలో లక్షణశాస్త్రసంప్రదాయవిరుద్ధముగాఁ మ॥రా॥శ్రీ॥ జయంతి రామయ్యపంతులుగారు “మఱియు...” అని యిట్లు వ్రాయుట మిక్కిలి వింతగ నున్నది.”—అని వ్రాసినారు.

లక్ష్యములను బట్టి లక్షణ మేర్పడుట శాస్త్రసంప్రదాయ మనుట నిర్వివాదాంశమే. కాని మూలలక్షణమున కాధారము లయిన లక్ష్యము లేవియై యుండు ననునది మిక్కిలి జాగరూకతతోఁ బరిశీలింపవలసిన విషయము. ఏదియో యొక్క పద్యమును బట్టి లక్షణకర్తలు లక్షణ మేర్పఱిచి యుందు

రనుట సాహసము. సుప్రతిష్ఠిత మైన లక్ష్యసంప్రదాయ మేర్పడియుండినఁ గాని యది లక్షణమున కాధారము కానేరదు. ఎఱ్ఱాప్రెగడ పద్యము తప్ప వేఱుపద్యములు మనకిప్పుడు కనఁబడకుండుటచేఁ బూర్వము లేవని నిర్ణయించుట సముచితము గాదు. యుద్ధమల్లుని శాసనము దొరకకపూర్వము ప్రాచీనసంప్రదాయమునకు నన్నయభట్టారకుపద్యములే కద యాధారముగా గణింపఁబడుచుండెను?

మఱియు లక్ష్యములే మొదటిలక్షణమున కాధారములయి యుండినను నాలక్షణము పుట్టినపిదప బయలుదేఱు లక్ష్యముల కాలక్షణమే విధాయక మగు ననుమాట యనుభవసిద్ధము. శ్రీశాస్త్రులుగారు పద్యములు చెప్పినప్పు డప్పకవ్యాది లక్షణగ్రంథముల ననుసరింతురు గాని పూర్వకవిప్రయోగముల వెదకరుగదా! అలాగుననే తనకాలమందుఁ బ్రచారములో నున్న లక్షణము ననుసరించియే యెఱ్ఱాప్రెగ్గడ పద్యము చెప్పె నని యేల యూహింపరాదు? శాస్త్రులుగారి యాక్షేప మసార మని నామనవి.

జ. రామయ్య.

కవిజనాశ్రయము.

పీఠికానుక్రమణిక.

అక్కరలు 27-28
అక్షరగణములు 24
అనంతవర్మ 19-20
అప్పకవి 5-16-17-20
అప్పకవీయము 1
అప్పావలవారు 10
అర్ధసమవృత్తములు 27
ఆంధ్రశబ్దచింతామణి 16
ఆంధ్రులచరిత్ర 8
ఇంద్రగణములు 24
ఉద్ధురమాలావృత్తములు 28
ఎఱ్ఱాప్రెగ్గడ 21
కందుకూరి వీరేశలింగము పంతులు గారు (రావుబహదరు) 8-13-14-17-20
కరీంనగరము 8
కళింగగంగు 17-18-20-21
కళింగదేశము 15-19
'కళింగాధీశ' 15
కవిజనాశ్రయము 1-17-21
కాంచీపురము 19
కాకతీయప్రతాపరుద్రుడు 8
కాకినాడ 7
కావ్యాలంకారచూడామణి 16-17-20
కుళోత్తుంగచోళుడు 19
కొండపలకవారు 10
గణనిర్ణయము 24
గురుజాడ శ్రీరామమూర్తిగారు 8-13-14-15-20
గురులఘు నిర్ణయము 22-23
గోకర్ణుడు 8
గోదావరీమండలము 7-8-11-13
గోలకొండదేశము 8
చంద్రగణములు 24
చిలుకూరి వీరభద్రరావుగారు 6
చోడకళింగగంగదేవుడు 19-20
చోళదేశము 19
జగదేకమల్లుడు 8
జాతులవివరణము 27-28
జైనమతము 11-22
జైనవిగ్రహములు 10
తిక్కనసోమయాజి 29
'తెలుంగాధీశ' 14
తెలుంగురాయడు 14
దక్షవాటి 11
దాక్షారామ 7-9
నన్నయభట్టు 13-15-16-20-21-29
నామపల్లి 8
పరస్థానార్ధసమవృత్తములు 27
పింగళసూత్రములు 28
ప్రతాపరుద్రుడు 15
ప్రాసవిచారము 1

బమ్మెర పోతరాజు 29
బ్రహ్మగణములు 26
బ్రౌనుమహాశయుఁడు 4
భీమకవి 6-7-8-9-10-13-[15-16-20-21
భీమన 7-10-11-13-14-16-17-[18-20-21-30
భీమనఛందస్సు 1-5
భీమరాజు 6
భీమేశ్వరుఁడు 7-9-10-11
మల్లియరేచఁడు 5
మాత్రాగణములు 24
మాత్రానిర్ణయము 23
"మోస్లై" 30
యతివిచారము 28-29
"యదుఘై" 31
రాఘవపాండవీయము 21
రాజరాజచోడగంగు 19
రాజనరేంద్రుఁడు (చాళుక్య) 13-19
రాజరాజు (వేములవాడరాజు) 8
రాజరాజేశ్వరుఁడు 9-10
రాజేశ్వరమాహాత్మ్యము 10
రాయకళింగగంగు 18
రుద్రగణములు 26
రేచన 6-7-11
రేచభూపాలుఁడు 6
లేమలవాడ 8
లేములవాడ 8-10
లేమ్బలవాడ 8
వర్ధమానపురము 6
వాదీంద్రచూడామణి 7
విన్నకోట పెద్దన్న 21
విమలాదిత్యుఁడు 14
విమలాధీశుఁడు 13-14
విశ్వజగతీపతి 16
విశ్వేశ్వరరాజు 17
విషమవృత్తములు 27
విష్ణుగణములు 26
వృత్తవివరణము 26-27
వెలుంగాధీశుఁడు 13-14
వెలిగందల 8-9-11-13
వేంగీదేశము 19-22
వేములవాడ 7-8-9-11
వేములవాడ భీమకవి 5-9-17-18
శ్రావకాభరణాంకుఁడు 7
సజ్జనగరము 18
సమవృత్తములు 26
సవర్ణనిర్ణయము 29
సాహిణిమారుఁడు 15-16
సులక్షణసారము 1
సూర్యగణములు 24
సోమదేవరాజీయము 15
స్వస్థానార్థసమవృత్తములు 27
Dr. Samuel Johnson 21

శ్రీరస్తు.

కవిజనాశ్రయము.

[1] అవతారిక.

క. శ్రీకరముగ రేచనపై
లోకంబున సుకవివరులు లోలతఁ బొగడన్
బ్రాకటముగ సీఛందము
లోకం బౌ ననఁగఁ దెలుఁగులో నొనరింతున్. 1

క. వేములవాడను[2] వెలసిన
భీమేశ్వరుకరుణ గల్గుభీమసుకవి నేఁ
గోమటిరేచనమీఁదను
సీమహిఁ గవు లెన్న ఛంద మెలమి రచింతున్. 2

---

1 ఈయవతారికలోఁ జేరినపద్యము లాఱును జ-యను ప్రతిలో మాత్ర మున్నవి. 2 వేమనవాడ యని మాతృక. వేములవాడ, లేములవాడ యని వ్యావహారికనామములు. ఈగ్రామము హైదరాబాదు రాజ్యములోఁ బూర్వము వెలిగందల జిల్లా యనియు నిప్పుడు కరీంనగర్ జిల్లా యనియు వాడుక గల మండలమందు మహారాజా కిస్సెన్ ప్రసాదుగారి జాగీరులో నున్నది. అందు సుప్రసిద్ధమయిన భీమేశ్వరాలయము కలదు.

క. [1]అనవద్యకావ్యలక్షణ
మొనరంగాఁ గవిజనాశ్రయుఁడు మల్లియ[2]రే
చనసుకవి[3] కవిజనాశ్రయ
మనుఛందముఁ దెనుఁగుబాస నరుదుగఁ జెప్పెన్. 3

— ఛందఃప్రశంస. —

క. నెఱయంగా నీఛందము
తెఱఁ గెఱుఁగక కవిత చెప్పుధృష్టాత్ముఁడు ద
బ్బఱచీఁకు చీఁకుగుఱ్ఱము[4]
బఱపినక్రియ నిఖిలహాస్యపదనిరతుఁ డగున్. 4

క. [5]కడుఁ గవితామహిమకుఁ దివి
రెడుకవి కిచ్చదువు[6] తెఱఁ గెఱింగినఁగా కె

1 ఈపద్యమునకుఁ బూర్వమం దీక్రిందిపద్యములు రెండును బ - ప్రతిలోఁ గనుపడుచున్నవి. (1) పరఁగిన విమలయశోభా. సురనిరతుఁడు భీమా నాగ్రసుతుఁ డఖిలకళా, పరిణతుఁ డగుమ్యను భూసుర, వరుఁడు ప్రసాదోదితధ్రువశ్రీయుతుఁ డై. (2) అసమానదానగవితన, యసమానోన్నతుఁ డను యాచకాభరణుఁడు ప్రా, ణసమానమిత్రుఁ డీకృతి, కి సహాయుఁడు గా నుదాత్తకీర్తిప్రీతిన్. 2 ద - లో 'మల్లియ'కు బదులుగా నన్నిచోట్ల 'మల్లయ' యని యున్నది. 3 జ - దాను. 4 జ - లం, బరచీఁకుగుఱ్ఱమును వడి. … - న, బ్బరనెక్కి గుడ్డిగుఱ్ఱము. ద - చెప్పఁదివిరెడుకవి ద, బ్బఱ వీఁకటిగుఱ్ఱమునన్. శబ్దరత్నాకరమందు. దివురునతఁడు ద, బ్బఱచీఁకుచీఁకు గుఱ్ఱమునఁ, బఱపినగతి. 5 పోల్చిచూడుఁడు. ఛందము నఱియదె కవితెయ, దందుగ ద్గాళ్ తొళలినుళివకుకవియె కురుడం, ముందెకవల్లె ట్టియిర, ల్కుదుగు మణంపదమనిడలదేంగెయ్దుపనో. (కర్ణాటచ్ఛందోఽంబుధి.) 6 ద - కవికిచ్చ జదువు - బ - తివిరెడువానికిఁ జదువు.

క్కడనుండి వచ్చు నెడఁ గడ
రెడుకబ్బము సెప్ప నుగుపరిజ్ఞాన మిలన్. 5

క. అతిశయముగఁ జెప్పినస
త్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తియుఁ జేయున్;
మతి నెఱుఁగక[1] చెప్పినదు
ష్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తినిఁ జెఱుచున్. 6

క. అమరఁగ పెల్లలచేఁ గ
బ్బము[2] సెప్పియు కాదె వరము వడసిరి మును బా
ణమయూరాదులు, సత్కా
వ్యము సెప్పినఁ బడయరానివస్తువు గలదే[3]. 7

క. [4]కమనీయసమస్తకళా
గమములకును[5] జన్మభూమి కావ్యము, కావ్యా
గమవిదుఁడు సర్వవిదుఁ డని
సమయచతుష్టయమునందుఁ జదివిరి మొదలన్[6]. 8

క. [7]కావునఁ గవిత్వతత్త్వము
భూవలయములోనఁ దద్దు[8] పూజ్యం బని స

---

1 జ - మతివగపున. మఱికొన్నిప్రతులలో 'మతివగనక'. 2 జ - అమరంగా నొకొక్కకా, వ్యము. ఝ - అమరంగ విభులచేఁ. ద - అమరంగా నొకొక్కక, బ్బము. 3 ఝ - సత్కావ్యమునం బడయంగ రాని వస్తువు గలదే? 4 ఈపద్యము ట - గ - లలో లేదు. 5 ద - క్రమముల కును. 6 క - సకలన్. 7 ఈపద్యము ప - జ - డ - లలో మాత్ర మున్నది. 8 ప - ఢ - పెద్ద.

ద్భావమునఁ జెప్పెఁ[1] గావ్యక
ళా వేదులు వొగడఁ గావ్యలక్షణము మహిన్. 9

— కావ్యవిభాగము. —

క. హృద్యాద్యానవద్యకావ్యము
గద్యము పద్య మని చెప్పఁగా ద్వివిధ మగున్;
గద్యం బపాదపదనిక
రద్యోతితనవరసార్థరచనలఁ జెల్లున్. 10

క. నాలుగుపాదంబులచే[2]
నాలుగుప్రావళ్లు గూడినం[3] బద్యము, ప
ద్యాళియు నిరుదెఱఁగై చను
నోలిని వృత్తములు జాతు లొనరం[4] గృతులన్. 11

— పద్యవిభాగము. —

క. కమనీయ[5] వృత్తములు గణ
సమకనిబద్ధములు; శేషజాతులు మాత్రా
సమకనిబద్ధము లగు; నొ[6]
క్క మాత్ర లఘు వై ద్విమాత్రకము గురు వయ్యెన్[7]. 12

---

1 జ - దెలుపు. 2 ద - పాదంబులలో. 3 చ - గలిగినన్, ప - చెప్పినన్, ద - ప్రావడులఁ జెప్పినన్. 4 ద - నోలిని జాతు లుప జాతు. బ - నోలిన వృత్తమును జాతియును ననఁ గృతులన్. 5 ద - కమ నీయ. 6 ద - సమకనిబద్ధమ్ము లగుచు జరుగున్ దగుక, బ్బమూలంను చెన్నఁగా నొ. 7 డ - నొ, క్కమాత్ర లఘు వై ద్విమాత్ర గురు వై నెగడున్.

— గురులఘువివేకము. —

క. గురువులు నిడుదలు జడ్డ
క్షరముల బొట్టులపిఱుందకడ నూఁదినయ
క్షరములుఁ; దెఱఁనవి లఘువులు;
గురులఘువులు మూఁడుఁ గూడికొన[1] గణమయ్యెన్. 13

క. [2]నీచిత్తంబున మెత్తు స
దాచాగుల ననినఁ బిఱిఁదియవి[3] గురువు లగున్;
నీచిత్త మిగ్గుచుఁ[4] బ్రకటుస
దాచారుల ననినఁ బిఱిఁదియవి లఘువు లగున్. 14

క. [5]తరుణతరశశిరకరసురు
చిరరేఖాకారముగను జెలువుగ వ్రాయన్[6]
గురువు; మఱి లఘువు నిశిత
స్మరశరనిభమైన వ్రాయి[7] మల్లియరేచా! 15

— గణస్వరూపము. —

క. ఒసరఁగ మూఁడేసిలను మొద
ల నడుమఁ దుదిఁ గదియఁగ గురులఘువులు నేత్తెం

1 చ - ట - చేర్చుకొన. జ - ద - చేసికొన. 2 చ - గ - లలో లేదు. 3 చ - మెత్తుచి, తాచారుల కనిన మొదలియవి. 4 ద - మెనయా. 5 ట - జ - లలో నీపద్యము "నీచిత్తంబున" పద్యముకంటెఁ బైగా నున్నది. బ - ప్రతిలో "గురువులు నిడుదలు" పద్యముకంటెఁ బైగా నున్నది. 6 బ - రేఖాకార మగుచుఁ జెలు వలరినవ్రాల్ జ - రేఖాకార మగుచుఁ జెలు వడరినవ్రాల్. 7 ద - నిభ మగును వ్రాయ.

చిన మ భ జ స న య ర త నా
మనిరూపితగణము లయ్యె[1] మల్లియరేచా! 16

క. [2]గురువులు మూఁడిడ మగణము,
పరఁగంగా నాదిగురువు భగణం బయ్యెన్;
సరి మధ్యగురువు జగణము,
సరసగుణా యంత్యగురువు సగణం బయ్యెన్.[3] 17

క. [4]లఘువులు మూఁడిడ నగణము,
లఘు వాద్యం బయ్యెనేని[5]లలి యగణ మగున్,
లఘుమధ్యం బగు రగణము,
లఘు వంత్యము[6] తగణ మయ్యె లాలితకీర్తీ! 18

---

1 డ- రతలన, మనుచుండును నీగణాళి. ఈపద్యంబునకు ముందు వెనుకల నీక్రిందిపద్యములు బ-ప్రతిలోఁ గనుపట్టుచున్నవి.(1)ద్విత్రిచతుర్థుపుభవములు, ధాత్రిని రెండేసి దక్కఁ, దక్కినగణముల్, మిత్రేంద్రచంద్రు లనఁ దగు, మాత్రాదిగణంబు మొదల మాత్ర లిడంగన్. (2) మొదల నడుమ తుదను గురు వొదవెనేని, 'భజస' లగు నట్లు లఘువును బరఁగెనేని, 'యరత' లగు నట్లు మూఁడేసిగురువు లున్న, లఘువులున్నను మగణంబు నగణ మగును. (శ్లో. ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్, భజసా గౌరవం యాంతి మనౌ తు గురులాఘవౌ. అను దీనికిఁ బైపద్యము తెలుఁగు.)

2. ఈపద్యమునకు ముందు చ - ట - జ - లలో, ''చంద్రవహ్ని సూర్యనత్తుఁ డౌరుద్రుని, మూఁడుకన్నులందు మూఁడుగురువు, లుదయ మయ్యె దాన నొప్పారె మగణంబు, నందుసత్తు గణము లలగఁబుట్టె'' అను పద్య మున్నది. 3 జ-విరచితముగ నంత్యగురువు వినుసగణ మవున్. 4 బ-ప్రతిలో దీనికిబదులుగా, నగణంబు మూఁడులఘువులు, యగణంబున, కాది లఘువు యమతనయనిభా! రగణంబు మధ్యలఘు వగుఁ, దగణంబున కంత్య లఘువు దానవినోదీ! అనియున్నది. 5 ద-లఘువాదినిమండె నేని. 6 (అయ్యె నేని, అధ్యాహార్యము).

క. ¹గగ మాూనము రెండుగురువులు,
నగణంబును నొక్కలఘువు నల మనఁ బరఁగున్,
నగణము లఘువును నల మగు,
నగణంబును నొక్కగురువు నగ మనఁ బరఁగున్. 19

క. ²గగణ మన నొక్కగురు వగు,
లగణం బన నొక్కలఘువు లాలిత్యముగా³,
వగణ మన లఘువు గురువును,
హగణం బన గురువు లఘు వహార్పతితేజా. 20

క. ⁴పరువడి గురులఘు లఘుగురు
గురులఘువులు గ ల న హాము లగుఁ; మఱి దీర్ఘ
స్వరయుతమై యున్నగనా
క్షరములు⁵ తద్గణము రెండుగా⁶ నెన్నఁబడున్. 21

క. ⁷భ ర త న గ నల సలంబులు
వరుసని యిర్యాళంబు నెన్న నాసనగణముల్;
మరి న హాము లినగణంబులు,
సరవిం దక్కినవి యిల్లఁ జంద్రగణంబుల్.⁸⁻⁹ 22

---

1 ప - ఛ - లలో లేదు. 2 ట - త - ద - జ - లలో లేదు. 3 ప - లక్ష్యము గొనఁగా. 4 క - ప - ద - లలో మాత్ర మున్నది 5 ద - క్షరమును. 6 ద - రెట్టిగా. 7 క - ప - ద - లలో మాత్ర మున్నది. ప - లో నీపద్యమునకు బదులుగా, భరతనగసలసలంబులు, సురపతినామములు నహాలు సూర్యుని పేర్లు, గురుముఖ లఘుముఖ చతుర, క్షరసంజ్ఞాక్షరము లిందుసంజ్ఞలఁ బరఁగున్. అని యున్నది. 8 క - ఉమతరసత్కీర్తిహార యయున్నతచరితా! 9 ఈపద్యమునకు ముందు ద - జ - లలో నీక్రింది పద్య

— గణాధిదేవతలు. —

క. మ భ జ స న య ర తగణముల
కభిమతముగ భువియు శశియు నర్యమపవనుల్
ఋభునిలయ సలిలపావక
నభములు దేవతలు బుధజనస్తుత రేచా![1] 23

— గణఫలములు. —

క. శుభ సుఖ రుక్ క్షయ ధన కన
క భయైశ్వర్యములఁ జేయుఁ గ్రమమునఁ గావ్య
ప్రభులకుఁ గవులకు మొదలిడ
మ భ జ స న య ర తగణములు మల్లియ రేచా! 24

క. [2]సరసాన్న రుచిరభూషణ
పరితాప స్థానచలన బహుదుఃఖ రుజా
పరమాయు రచలలక్ష్మీ
కరములు మ య ర స త జ భ నగణములు వరుసన్. 25

ములు రెండును గలవు. (1) చను మగణము శ్రీనాథా, యనిన ముకుందా యనంగయగణము రగణంబన నొప్పుమాధవా యనఁ,జనునోవరదా యనంగ సగణం బగుమన్ (2) తగణము శ్రీకృష్ణయనఁగ, నగుజగణంబును మురారి యనఁగా జగతిన్, భగణము శ్రీపతి యనఁగా, నగణం బగు నృహరి యనఁగ నలినదళాక్షా! ఇందు మొదటిపద్యము అనంతుని ఛందమునందును గలదు. జైనుఁడగుకవి విష్ణుప్రతిపాదకము లగుపద్యముల రచించుట యసంభవము. కనుక యీపద్యములు ప్రక్షిప్తము లని యూహింపఁ దగును.

1 ట - నభములు నధిదైవతములు నవ్యగుణాఢ్యా! డ - నభములు న ధిపతులు రేచ! నయతత్త్వనిధీ! ద - బుధజనస్తుతచరితా! 2 ట - జ - లలో మాత్ర మున్నది.

— గణవర్ణములు. —

క. గారుత్మత గోరోచన
సారంగ పిశంగ కుముద చందన రక్తాం
భోరుహ కనకప్రభలను
నారయ మగణాది యగుగణావలి వొల్చున్.[1] 26

— గణగ్రహములు. —

క. ధరణిజ శశి రవి బుధ గురు[2]
సురరిపుగురు మంద ఫణులు సొరిదిగ్రహంబుల్
పొరి మ భ జ స న య ర త గణ
సరణికి ఛందోమతంబు చర్చింపంగన్. 27

— గణకులములు. —

క. మగణంబు శూద్రకులజము,
భగణం బగు వైశ్యజాతి, బ్రాహ్మణజాతుల్
సగణయగణములు, రగణము
జగణము నృపజాతి యంత్యజంబులు నతలున్.[3] 28

---

1 ట - జ - డారతను మభజసనయరత గణంబులకున్. 2 ద - ఫర బుధ శశి రవి కుజ గురు. 3 క - తగణము యగణము రగణము, జగణము నృపజాతి యంత్యజము సగణంబౌ. జ - నగణయగణములు రగణము, జగణము నృపజాతి యంత్యజంబులునతలున్. ద - నగణ తగణములు యరలున్, జగణము నృపజాతి యంత్యజము సగణం బౌ.

— గణగోత్రములు. —

ఆ. కాశ్య[1] పాత్రికపిలకౌశికవాసిష్ఠ
గౌతమాంగిరోజకణ్వమునుల[2]
గోత్రముల్ ప్రసిద్ధపాత్రముల్ మగణాది
నెన్నఁబడిన గణము లెనిమిదికిని.[3] 29

— గణోత్పత్తి. —

ఆ. చంద్రవహ్నిసూర్యచక్షుఁ డౌరుద్రుని
మూఁడుకన్నులందు మూఁడుగురువు
లుదయ మయ్యె; దాన[4] నొప్పారె మగణంబు,
నందు సప్తగణము లమరఁ బుట్టె. 30

క. [5]భగణము సగణము నగణము
తగణంబు మరుద్గణములు తనరంగ మను
ష్యగణంబులు జయగణములు
మగణంబును రగణ మరయ మహి రాక్షసముల్. 31

— గణనక్షత్రములు. —

తే. జ్యేష్ఠమృగశిరయుత్తర చెలఁగు స్వాతి
సరవి రేవతి పూర్వాకాషాఢ కృత్తి

---

1 ద - కశ్య. 2 గౌతమాంగిరాఖ్య కణ్వు లనెడి - మఱియొకపాఠము గలదు. 3 ద - లన్నిటికిని. 4 ద - వాని, 5 క - ట - డ - భగణము సగణము తగణము, నగణంబును దేవగణము నరునిగణంబుల్, జగణము యగణము లయ్యెను, మగణంబును రగణ మొప్ప మఱి రాక్షసముల్.

కయును బుష్యమి యనెడునక్షత్రపంక్తి
కదియు మ భ జ స న య ర త గణములకును. 32

— గణరాసులు. —

క. అళి వృషభ సింహ తుల యుగ[1]
జలచర చాపాది కటక[2] సంజ్ఞకరాసుల్
లలి మ భ జ స న య ర తగణ
ముల కయ్యెను జగతిం గోన మోహనరూపా. 33

— గణయోనులు. —

ఆ. హరిణ సర్ప వృషభ హయశిఖి కుంజర
మర్కటాజ చాగు[3] మహిషములును
మలసి యోనులయ్యె మ భ జ స న య ర త
గణసమూహమునకు గుణగణాఢ్య. 34

— గణగుణదోషవిచారము. —

తే. [4]మొదల సంయుక్తవర్ణంబు పొందెనేని
మఱవ కారెంటికిని గ్రహమైత్రి వలయు;
నిది విచారింపకేసి కృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁ గూలు బిట్టుబిట్టు. 35

క. మగణం బెప్పుడు శుభగణ
ముగు, నెన్నం గ్రూరగణము మఱి జాసినచోఁ

1 వర. 2 ఝచ్ఛాపాజమకర. 3 ప-నీల. 4 ప-లో మాత్ర మున్నది.

దెగఁజంపు,[1]బుధుఁడు క్రూరం
బగుగ్రహముం గదిసి క్రూరుఁడై చనుమాడ్కిన్. 36

క. [2]మగణంబు పద్యముఖమున
సగణముతోఁ గూర్చి చెప్పఁ జనుఁ గృతి యొండెం
దగుపద్య మొండెఁ గర్తకు
యగణాంతము[3] చెప్ప శుభము లయ్యెడుకొఱకున్. 37

క. మభనయలు పద్యముఖమున
శుభ సుఖ ధన జయము లొసఁగి సొంపొనరించుం;
బ్రభునాశము జతరస లవి
సభలం బద్యాద[4] నిడఁగఁ జన దెవ్వడలన్. 38

క. నయలం జెప్పిన శుభ మగు,
జయలం జెప్పినను బతికి జయకీర్తు లగున్,
మయలం జెప్పిన సౌఖ్యము,
రయలం జెప్పినను బెంపు రయమున నిచ్చున్.[5] 39

క. పొగడొందఁ బద్యముఖమున
రగణము యగణమును గూడి రాగిల్లిన నీ
జగ మంతయు నేలెడువాఁ
డగుఁ గృతిపతి విభవయుక్తుఁ డగుఁ గవివరుఁడున్. 40

---

1 తెగిచంపు. 2 ఇది మొదలు "రాజున కొదిన్" అను పద్యము వఱకుఁ గలపద్యములు క - ద - లలో మాత్ర మున్నవి. 3 ద - యగణాద్గఁ జెప్ప. 4 ద - బద్యాళి. 5 ద - చెట్ట రయమున వచ్చున్.

క. రసలం జెప్పినఁ జిచ్చగు,
జసలం జెప్పినను దెవులు చయ్యన వచ్చున్,
తసలం జెప్పిన మే లగు,
మసలం జెప్పినను గర్త మండల మేలున్. 41

క. మునుకొని పద్యముఖంబున
ననిలగణం బిడిన నాయురారోగ్యంబుల్
కొనసాగు, దానిముందట
ననలగణం బిడినఁ బతికి నలజడి[1] సేయున్. 42

క. తగణంబు తొలుతఁ బిమ్మట
భగణంబును గదిసి యుండఁ బద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు
నగణితముగ నొసఁగు[2] నాయురైశ్వర్యంబుల్. 43

క. నగణంబు గదిసి శుభకర
మగు యగణము గూడి యొసఁగు నర్థము సిరులున్;
నగణయుత మైన భగణము
జగణంబును గూడి భాగ్యచయముల నిచ్చున్. 44

క. రజతలఁగూడిన నూరక
గజిబిజి గావించుఁ, గావ్యకర్తకు సంప
ద్విజయములఁ జేయు భగణము,
నిజముగ నయరసల డాసి నిలిచినచోటన్. 45

---

1 ద-నలమట. 2 ద-నొదవు.

క. సభలం జెప్పిన విభవము
రభలం జెప్పినను జెట్ట[1] గయమున వచ్చున్;[2]
శుభ మగు రయలం జెప్పిన,
నుభయము వర్ధిల్లునందు రుత్తమచరితా![3]

క. రాజున కాదిఁ మగణము
నోజం గదియించి సుకవు లొసఁగెడి పద్యం
బాజులజయ మీఁ జాలదె
తేజీలు నేనుఁగులు భటులుఁ దేరులు సేనల్.[4]

క. అనిలానలసంయోగం
బనుపమకీలాకరాళ మగువహ్నిభయం
బొనరించుఁ గర్త[5] గృహమున
కను[6]మానము లేదు దీననండ్రు కవీంద్రుల్.[7]

క. తగణంబు గదిసి చంపును,
రగణము దా భీకరంపు రణ మొనరించున్,
సగణం బిఁకనొక చిత్రము
మగణముతోఁ గూడఁ గాలమానము పతికిన్.

క. * అగినిగణంబున కిరుదెస[8]
సగణముతోఁ గూర్చి చెప్ప[9] సత్కవి మదిలో

---

1 ద - చెటు. 2 నిచ్చున్, పాఠాంతరము. 3 ప - గ
4 ద - సేలన్. 5 ద - గర్తృ. 6 ద - నను. 7 ప - కనుమా
లేదు దీనినంటకు రేచా! * ఇందు, అగ్ని, భగ్నశబ్దములకు, అగిని
నను నమతద్భవములు కనుపడుచున్నవి. 8 ద - గడ. 9 ద - రెు

నగి[1] యైనఁ దిట్టి యైనను[2]
బగనము గాకుండఁ గమలభవుఁడో శివుఁడో? 50

ఏగణముఁ గదిసె నగణం
బా గణము సమస్తమంగళావాప్తం బై[3]
రాగిల్లు నినుము పరుసపు[4]
యోగంబునఁ బసిఁడివన్నె నూనినకరణిన్. 51

— అక్షరగుణదోషవిచారము. —

[5] శ్రీకారము గలపద్యము
ప్రాకటముగ లచ్చి యొసఁగి పతి కనవరతా
స్తోకజయము లొనగూర్చును
మాకరుణారక్షి తాంగ మల్లియరేచా! 52

[6] షాఘాబాభామాలను
షాషాక్షరసంజ్ఞ లేనుఁ బద్యము మొదలన్
రూపించి నిలిపి చెప్పిన
నాపద్దశలకును మూల మండ్రు కవీంద్రుల్. 53

1 ద-ఁడెగి. 2 చెప్పిన. 3 క - ద - బాగుగ యగణము గదిసిన, నాగణము సమస్తమంగళావాప్తం బై. 4 చ - పరుసము. 5 ప - [illegible] మాత్ర మున్నది. 6 మొదటిపాదములోని వ్యంజనములవయి దీర్ఘస్వరము లుచ్చారణసౌకర్యార్థమని యెఱుంగునది. ఇట్టి యుచ్చారణము లోకవ్యవహారమునందును గలదు. ఈపద్యమునందు, షఘలకుఁ బ్రాసము విధింపఁబడినది.

— గణలింగములు. —

క. [1]ఇలఁ దగణ రగణ జగణం
బులు పురుషగణములు, భగణమును యగణంబున్
లలనాగణములు, నగణము
పొలుచు మగణ సగణములు నపుంసకగణముల్. 54

— అక్షరనిర్ణయము. —

క. [2]ఆదులు పదియే నననఁగాఁ
గాదులు దా మిరువదేను గణుతింపంగా
యాదులు పది యని చనఁగా
నీదెస నక్షరము లమరు నేఁబది యనఁగన్. 55

---

1 గ - లో మాత్ర మున్నది.

ప - మగణము నగణముఁ బురుషులు
జగణరగణసగణముల్ నిజంబుగ నింతుల్
యగణము తగణము భగణము
నగును నపుంసకము లుత్తమాదిఫలంబుల్.

2 గ-ఆదులు పదియా అనఁగాఁ, గాదులం తా మిఱువదేను(గాఁగన్) బరఁగున్, యాదులు తొమ్మిది యనఁగా, నీదెస నక్షరము లమరు నేఁబ యనఁగన్. అం, అః, అనుస్వరములకు రుద్రుఁ డధిదేవత. సమదైవత్వము కలదు గనుక అః అను విసర్గాక్షరమును విడిచిన ఆదులు ౧౫, కాదులు ౨౫, కకార, మకార సంయుక్తం బయి భిన్నదైవత్వంబును బ్రత్యేకఫలదంబు నగుటం జేసి క్షతోఁగూడ యాదులు ౧౦. అంతు ౫౦ అక్షరములు.

— బీజాక్షరములు. —

సీ. [1]అ ఇ ఉ ఋ ఌ ను నైదు నాదీర్ఘవర్ణంబు
[2]లైదు నేకారాదు లైదు నిలిపి
వరుసగ వర్గాదివర్గపంచకమును
యాదు లైదును షాదు లైదుఁ గూడఁ
బదివర్గముల[3] వర్ణపఙ్క్తుల నొండొంటి
క్రిందఁ బొందుగ నిల్పి[4] యందులోనఁ
బ్రథమాక్షరంబులు పవనబీజంబులు
నవలివి దహనబీజాక్షరములు
గీ. అవనిబీజంబు లగుఁ దృతీయాక్షరములు
వరుణబీజంబు లగుఁ దరువాతిపదియు
గగనబీజంబు లైదవకడల వెల్ల[5]
వాని మేలును గీడును వలయుఁ దెలియ.[6] 58

మ. క్షితిబీజంబులసంపదల్[7] పొదలుఁ బోషించుం బయోబీజము
ల్సతతంబుం బ్రమదంబుఁ బొసఁగు శిఖిబీజంబుల్మృతుం జేయు మా
రుతబీజంబులు శోకవారిధిఁ బడం ద్రోచు న్నభోబీజముల్
నతి నత్యంతదరిద్రుఁ జేయు మొదలం బద్యాలి నొందించినన్.[8]

---

1 క-పు-జ-ద లలా నున్నది. 2 ద-లైదును నవలివి యైదు నిలిపి. 3 ద-వర్గములు. 4 పు-జ-పొందుగా నొండొంటి క్రిందఁ బోవఁగ నిల్పి. ద-నిల్చినందులోన 5 పు-జ-గగణి బీజంబు లగు వాని దాపుర్వాలు, వాని బీజంబు లాగదువాతిలిప్పులు. 6 పు-జ-వాని ఫలములు తెలియంగ వలయు నేన. 7 క-పు-జ సంపదన్. 8 పు-జ- నెపుడుం బద్యాది నొందించి

— వళ్లి. —

క. [1]విశ్రాంతి విరతి విశ్రమ
విశ్రామ విరామ విరమ విరమణ లనఁగా
విశ్రుత మగు యతి కృతి కధి
కశ్రావ్యం బై బెడంగు గా నిడవలయున్. 60

క. [2]చరణాద్యక్షరమే వడి
చరణంబుద్వితీయవర్ణసమితియె ప్రాసం
బరయఁగఁ బ్రాసం బొక్కటి
చరణంబుల వళ్లు వేఱె జగతిం జెల్లున్. 61

నన్. ద - మొదలం బద్యాది నొందించినన్. ఈపాఠంబు సమంజసముగా లేదు. ఈపద్యమునకుఁ దరువాత, ప - జ - ల లో: — "పరఁగఁగ అ ఆ విలును, వరుసఁ గ చ ట తపయవలు ధ్రువంబుగఁ బడియున్, ధరఁ బవనబీజములు గో, వరవాహన దహన వసుధ వన నభము లగున్." అను పద్య మున్నది. ప-లో నీపద్యమునకుఁ బిదప "ఇది శ్రీకవిజనాశ్రయచ్ఛందంబునందు సంజ్ఞాధికారము సంపూర్ణము. ఇఁక వళ్లు" అని యున్నది. మఱియు జ-లో నీస్థలమున నక్షరఫలములఁ గూర్చిన పద్యములు కలవు.

1 చ - డ లలో నున్నది. క-ద-ప్రతులలో—గీ. విరతి విశ్రమ విశ్రాంతి విరమ విరమ, ణాభిధాన విరామము లనెడి పేళ్లు, యతికిఁ బర్యాయ పదములై యమరుఁ గృతిని, యుక్తపదములఁ గృతులయం దునుపవలయు.— అనియును, ప - ప్రతిలో-గీ. విరతి విశ్రమ విశ్రాంతి విరమణాయతు, లనఁగఁ బర్యాయ శబ్దంబు లగుచు నుండు, యతుల కొప్పగునక్షర తతుల నెల్లఁ, గృతుల నిలుపఁగ రేచన కీర్తి గలుగు.—అనియునున్నది. 2 క-ప-ద-ల-లో నున్నది. చ - డ - ప్రతులలో, క. విలసత్పాదాద్యక్షర, ములు వళ్లగు నాద్వితీయములు ప్రాసము, లెన్నలకొని తమ తమ పాదం, బుల యతిపై నన్ని పాదములఁ బ్రా లమరున్. అని యున్నది.

— యతిభేదములు. —

క. [1]స్వరవర్గాఖండప్రా
ద్యరుబిందుప్లుతములుఁ బ్రయుక్తాక్షరముల్
[2]పరఁగఁగ నెక్కటి పోలిక
[3]సరసలు నాఁ బదివిధములఁ జను వళ్లు మహిన్. 62

— స్వరయతులు. —

క. [4]అఆ లైఔలకు మఱి
ఇఈలు ఋకారసహితము లెఏలకు నౌ
[5]ఉఊ లోముల్ నోపఁబడి
ఒఓలకు వళ్లగు స్వయోన్నతచరితా! 63

క. [6]స్వరగణము కకారాద్య
క్షరములతో సంధి చేసి కదియించినఁ ద
త్స్వరము గాని చెప్పునది వ
ళ్లరవిందజసదృశ కవిజనాశ్రయ కృతులన్. 64

---

1 క-ప-ప-లలో నున్నది. 2 బరుసడి. 3 ప-సరసమునన్ బ-సరసలు నాఁ బదియు వళ్లు చను నిర్ధారితన్. వ. స్వరయతి, వర్గయతి, అఖండయతి, ప్రాది బిందు ప్లుతములు, ప్రయుక్తాక్షరయతి, ఎక్కటి, పోలిక, సరసయతి, ఈపదియును యతుల పేళ్లు. 4 క-ప-ప-ద-లలో నున్నది-ఈపద్యంబున-అ ఆ-ఇ ఈ-ఉ ఊ-ఎ ఏ-ఒ ఓ-అనువాట్లు ద్వితీయాక్షరములు ద్విత్వాక్షరములవలె నుచ్చరింపఁబడును గావున వానియం దున్న హ్రస్వాక్షరములు గురువులుగాఁ బ్రయోగింపఁబడిన వని యూహించునది. మఱియు నిందుఁ గేవలస్వరములకుఁ బ్రాసము విధించుట విశేషము. 5 ద-నుతోలాపఁబడి తములో. 6 క-ప-ద-లలో నున్నది.

— వర్గయతులు. —

క. [1]నిక్కావ మయ్యెఁ వర్గపు
టక్కరముల వళ్లు నిలుప నగు జ్ఞణనమల్
తక్కఁ బెఱనాలుగింటికి[2]
దిక్కరిసన్నిభుఁడ రేచ ధీజనవినుతా! 65

— అఖండయతి. —

ఉ. [3]మానుగ విశ్రమాక్షరసమన్వి[4]తమై స్వరమూఁదినట్టి దదీ
యానుగుణాక్షరంబె కొనినైనను జెప్పఁగనొప్పు[5] నీక్రియన్
భానుసహస్రభాసి నృపభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
[6]పూనినచో నఖండయతి పొల్పగు నాదికవి[7]ప్రసిద్ధమై. 66

— ప్రాదియతులు. —

క. ప్రపరాపసమనుసుప్ర
త్యపినిర్దురధిన్యుపాభ్యుదాఙ్వ్యత్యవప
ర్యుపసర్గవింశతికి[8] వ
ళ్లుపరిస్వరయుక్తమైన నుభయము చెల్లున్.[9] 67

---

1 క-ప-డ-ద-లలో నున్నది. 2 నాలుగింటను. 3 క-ప-ద-లలో నున్నది. 4 సమంచిత మై. 5 ద-బ-వచ్చు. 6 ద-పూని యఖండనామ యతి పొల్పగు. 7 ద-ప్రణీత మై. 8 ద-చయమునకు. 9 డ-ప్రపరిదుగస్వ వసంప్రతి, నిపరానూగత్యుపాధినిరపాభివ్యా, ఙ్జపులనఁ బ్రాదులవళ్లకు, నుపరిస్వరయుక్తమైన నుంచం జెల్లున్.

— బిందుయతి. —

క. [1]కచటతప లనఁగఁ బరఁగిన
ప్రచురం బగు నేనువర్గపంక్తుల పిఱుఁదన్
రుచిరము గ బిందు వూఁదిన
నచలం బై వళ్లు చెల్లు నంత్యాక్షరముల్. 68

గీ. ఙాకు వడి చెల్లు రత్నకంకణ మనంగ
ఞాకు వడి చెల్లు బర్హిపింఛం బనంగ
ణాకు వడి చెల్లుఁ గనకమండప మనంగ
నాకు వడి చెల్లు దివ్యగంధం బనంగ
మాకు వడి చెల్లు విజితశంబరుఁ[2]డనంగ. 69

— ప్లుతయతి. —

క. [3]దూరాహ్వానమునందు మ
హారోదన గానసంశయార్థములతుదన్[4]
[5]జేరువఁ దగ నాద్యచ్చుల
[6]నారూఢిగఁ బ్లుతమువడి మహత్త్వము మీఱున్. 70

---

1 బ-దీనికి బదులుగా, క. పంచకవర్గాక్షరములు, పంచమవర్ణములఁ గూడి వరఁగఁగ నిలుచున్, వంచింపఁగఁ బెఱనాలుగు, నంచితముగఁ బిఱుఁద నున్నలంటిన చోటన్. 2 ప-దివిజవంశం బనంగ. 3 ద-లో నీపద్యమునకు ముందు, క. ప్లుత మనఁబరఁగుఁ ద్రిమాత్రా, న్వితవర్ణము దానిమీఁద వితతస్వరముల్, కృతిపై యక్షరమునఁ జనుఁ, జతురాననచతుర (యతులు) వళ్లు చక్కటిఁ జెల్లున్. అను పద్య మున్నది. 4 ద-మూలు తుదిన్. 5 ద-జేరువతో 6 ద-తో రూఢిన్ బ్లుతమువడి యెదుర్కొని నిలుచున్ ప-లో నీపద్యమునకు లక్ష్యముగా 'విజనకాత్మజన్' అను భాస్కరరామాయణపద్యము దాహరింపఁబడినది.

— సంయుక్తాక్షరయతి. —

క. [1]పరకృతులను సంయుక్తా
క్షరములలో నెద్ది యైనఁ జను వడి యిడఁగా
గురుబుధజనవరదాయక
స్మరసన్నిభసుభగమూర్తి మల్లియరేచా! 71

— ఎక్కటివడి. —

క. ధరజఝ లను నీరెండ
క్షరములు విన్నయది లేదు శబ్దము మొదలన్
[2]మరఅలవము లను నేన
క్షరములు తమతమకె వళ్లు కమలాధీశా! 72

— పోలికవడి. —

క. పోలఁగ, పుఫుబుభులకు మూ
పోలికవడి శీల ముల్లమున కెన యనఁగా[3]
శీలం బుల్లం బనఁ గా
భూలోకం బమరలోక[4]మున కెన యనఁగన్. 73

---

1 ద-క. వెలయఁగ సంయుక్తాక్షర, ములలో నెద్దియును జనును మునుకొని వడిగా, నిలుపం దగుఁ బాదంబుల, నలఘుపరాక్రమ! ఘన రేచ యసదృశవిభవా. గీ. పాదముల నాది జడ్డ లైపరఁగుచున్న, వల్లరెండక్షరంబుల వలసినదియు, నిలుపఁదగు వళ్లపట్టున నిశ్చలాత్మ, బుధజనప్రియ కవిరాజభూషణాంక. 2 ద-యరమరవలవదు, బ-మరపన లను నీయే నక్కర. 3 ద-మునమెత్తు రనన్.

— సరసయతి. —

క. [1]అయహాలు చఛజఝశషసలు
నయసంయుత ణఞలు[2] రేచనా సరసగుణ
ప్రియ యివి యొండొంటికి ని
శ్చయముగ నఖ్లయ్యె సర్వశాస్త్రవిధిజ్ఞా. 74

— సంఖ్యావాచకపదములు. —

క. ౧ [3]హిమకర ౨ కర ౩ వైశ్వానర
౪ సముద్ర ౫ బాణ ౬ ఋతు ౭ ముని ౮ భుజంగమ ౯ నందా
ద్యమితగణితోక్తిసంజ్ఞా
క్రమమునెఱుఁగఁగ వలయు నెన్నఁగాఁ దగునెడలన్. 75

---

1 పు-పు-లలో మాత్ర మున్నది. 2 ద-నయసన్నుతపళ్లు. ఈపైని వివరింపఁబడిన యతులు గాక-క-లో (1) అభేదయతి. (2) వృద్ధియతి. (3) ఆదేశయతి యను మూఁడును -ద- లో నివిగాక. (4) నిత్యసమాస యతి. (5) కాకుస్వరయతి. (6) పాశవర్గ యతి. (7) ప్రాసయతి యను నీయేడుయతులు నధికముగా వివరింపఁబడినవి-ఇవి ప్రక్షిప్తములని తోఁచుచుం గునది. మఱియును, పదివళ్లను వాని లక్ష్యములను జెప్పుచు రామస్తుతిగా నున్న భీమనచాటు వని కవిజీవితములో నీ క్రిందిపద్యము కనఁబడుచున్నది. సీ. అబ్జగర్భపిత 'స్వరా' ధ్యపూజ్యపదాబ్జ కమలాక్ష మాని 'వర్గ' ప్రసన్న, వైభవ 'వాఙ్మయి' దేవాదిదేవ కృపాబ్ధి యఖిల దిక్పాలక 'ప్రాది' నిలయ. నుత పుణ్యపాప 'బిందు' యుతాదిసాంభోజ యతివరుా 'ప్లుత' నిజాత్మ మహా త్మ్య, స్వచ్ఛహాసమ కీర్తి 'సంయుక్త' సంచార మహిను 'నెక్కటి' యైన మాన్యచరిత. గీ. పోల్పని 'పోలిక'పు దైవతులు ను గలరె, 'సరస' నుతిపా త్ర భక్తరంజన చరిత్ర, 'ప్రాస' నిర్భిన్న చండతరాసురేంద్ర, యలఘు యతిగణ్య రఘురామ యదువిరామ. 3 క-డ-లలో మాత్ర మున్నది.

— ప్రాసములు. —

క. భాసురము లగుచు సుకర
ప్రాసానుప్రాసదుష్కరప్రాసాంత్య
ప్రాసద్విప్రాసత్రి
ప్రాసము లన షడ్విధములఁ బరఁగును [1]కృతులన్. 76

వ. అందు సుకరప్రాసం బన్నది సులభాక్షరములు ప్రాసం బిడి
చెప్పునది.[2] 77

క. పరమోపకార ధరణీ
సురవరసురభూజ [3]సుగుణసుందర తరుణీ
స్మరనిభ సుకరప్రాసం
బరుదుగఁ గృతులందు నొప్పు నభినుతచరితా ! 78

వ. దుష్కరప్రాసం బన్నది విషమాక్షరంబులు ప్రాసం బిడి
చెప్పునది. 79

క. స్వఃకాంతాసమ యోషిదు
రఃకృతరతిచిహ్న దుష్కరప్రాసం బా
విఃకృత మగు నిట్లు సుపు
త్రః కులదీపక యనంగఁ దగుచు మహాత్మా! 80

వ. మఱి ద్విప్రాసం బన రెండక్షరంబులు ప్రాసం బిడి చెప్పునది.

క. దోసంబు లేక వస్తు ని
వాసం బై వెలయఁ జెప్పవలయును ద్వంద్వ

1 ప-రేచా. 2 ఈ వచనము ద-లో లేదు. 3 ద-వణిజ.

ప్రాసం బుచితాక్షరవి
న్యాసంబుగఁ గృతుల సేఁచ నయ[1]తత్త్వనిధీ. 82

వ. మఱి త్రిప్రాసం బన మూఁ డక్షరములు ప్రాసం బిడి
చెప్పునది. 83

క. దానమున సత్యమున నభి
మానమునం బోల్ప నీసమానము ధరణిం
గాన మనం ద్రిప్రాసము
[2]దాన మనోహర మగును బుధస్తుతచరితా! 84

వ. మఱి యనుప్రాసం బన్నది ప్రాసాక్షరంబు పెక్కెడల నిడి
చెప్పునది. 85

క. విత్రస్తాఘపవిత్రచ
[3]రిత్ర జితత్రిదశవర ధరిత్రీసుతస
న్మిత్రాంబుజమిత్రగుణా
మాత్ర యనుప్రాస మిదియు మల్లియరేచా! 86

వ. మఱి యంత్యప్రాసం బన్నది మొదటిపాదము కడపటి యక్ష
రంబు నాలుగుపాదంబుల కడపట నిడి చెప్పునది. 87

క. జననుత భీమతనూజా!
సునయార్జితవిభవ[4]తేజ సుభగమనోజా!

---

1 ద-నయావినయా. 2 దానమనోహరమగు. 3 ద-రిత్రత్రిదశవగవర
ధరిత్రీసుతస. 4 ద-విభవశేచ.

వినుతవిశిష్టసమాజా!
యన నంత్యప్రాస మగు[1] నహార్నతితేజా![2] 88

వ. మఱియుఁ బ్రాసాక్షరలక్షణవిశేషం బెట్టి దనిన?[3] 89

క. వలసినచో లళములు డళ
[4]ములు మఱి యుక్రాంతవర్ణములు ప్రాసము లై
యలవడు సత్కవికృతులన్
నిలుపం దగు వానిఁ దెలిసి నియతప్రీతిన్. 90

క. తాళము దాలము నాఁ జనుఁ
జోళుఁడు చోడుండు నాఁగ సొం పగుఁ గృతులన్
వ్యాళము వ్యాలము వ్యాడము
నోలిని సమసూత్రిఁ బ్రాసయుక్తము లయ్యెన్. 91

గీ. భీకరాకారుఁ డయ్యు నభీకృతుండు
మేదురక్రోధి యయ్యు ననాదృతుండు
[5]పావనాత్మకుఁ [6]డయ్యు ఖలావృతుండు
నాఁగఁ బ్రాసములకు సమానంబు లెపుడు. 92

---

1 ద-ప్రాస మిది యహా. 2 ఇంతవఱకుఁ బ్రాసములను గూర్చిన పద్యములు క-డ-ద-బ-లలో మాత్ర మున్నవి. 3 ఈవచనము దీనిపిదప వచ్చుపద్యములు మూఁడును క-డ-ద-లలో మాత్ర మున్నవి. ఈపద్యములు విన్నకోట పెద్దన్న కావ్యాలంకారచూడామణియందుఁ గూడ గన్పట్టుచున్నవి. కావున నిందుఁ బ్రక్షిప్తము లైనవేమో యని సంశయింపఁదగి యున్నది. 4 ద-ములు మఱియును నిట్టివర్ణములు. 5 ద-పావనకా. 6 ద-డయ్యనలా.

[1]గద్యము. ఇది[2] వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరా యమాన శ్రావకాభరణాంకవిరచితం జైనకవిజనాశ్రయం బనఃఛందంబునందు సంజ్ఞాధికారము.[3]

---

1 మ-ఇతి. 2 ద-వాగీంద్ర. 3 మ-ఇతి, కవిజనాశ్రయ చ్ఛందంబు నందు యతిచ్ఛందోఽధికారము సంపూర్ణము. డ-లో, సంజ్ఞాధికారము నకు బదులుగా యతిచ్ఛందోఽధికార మని యున్నది. బ-లో, ప్రథమాశ్వాస మని యున్నది.

శ్రీ రస్తు.

కవిజనాశ్రయము

[1] వృత్తాధికారము.

— సమవృత్తములు —

క. [2] పరమాత్మముఖారుణసర
సిరుహావినిర్గతసమస్తసిద్ధాక్షరపం
క్తి రసావహమృదుపదసుం
దరతరకృతిరచన లీవుతను దయ మాకున్. 1

క. [3] సమవృత్తములం జతుష్పా
దములం దొక్కక్షరము మొదలుగా నెక్కన్
గ్రమమున గణాక్షరంబులు
సమానమై యిరువదాఱు ఛందములందున్. 2

1 ద-వియతిచ్ఛందోఽధికారము. ఈ యధికారమునకు, క-ఫ-హ-ద-లు మాతృకలు. 2 డ-ద-లలో మాత్ర మున్నది. 3 క. సమవృత్తములం జతుష్పా, దముల నొకక్షరము మొదలు తలంపంగ నెక్కన్, గ్రమగణిత వృత్తములకును, సమమై చను నిరువదాఱు ఛందములందున్.

వ. [1]అవి యెట్టి యనిన.—ఉక్త, అత్యుక్త, [2]మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, [3]ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పఙ్క్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, [4]సంకృతి, అభికృతి, [5]ఉత్కృతి, యన నిట్లు సమవృత్తంబులను నుత్తమరత్నంబులు పుట్టు నాకరం బైనసాగరవేలయుం బోలె నొప్పుచున్న యీయిరువదాఱు ఛందంబుల వేఱువేఱ వివరించెద. 3

క. [6]వృత్తములకుఁ దగు పేళ్లును
వృత్తగణాక్షరము లెడల విశ్రమములు నా[7]
వృత్తార్థమునను జెప్పెదు
వృత్తసమూహంబు కృతుల వెలయుచు నుండన్. 4

వ. [8]ఉక్తాఛందంబునకు నొక్కక్షరంబు పాదంబుగా రెండువృత్తంబులు పుట్టె నందు,

శ్రీయనువృత్తము.—శ్రీ
శ్రీక
జే
యున్. 5

---

1 ప-అ దెట్లనిన? 2 డ-ద-మధ్యమ. 3 ఉష్ణిహ. 4 ప-సంకృతి. 5 ప-డ-ద-వ్యుత్కృతి. 6 ఈపద్యము-క-డ-ద-లలో స్థానాంతరముల నున్నది. 7 ప-విశ్రామములున్, వృత్తార్థములం జెప్పెదు. 8 ద-లో లేదు.

వ. అత్యుక్తాఛందంబునకు రెం డక్షరముల
లుగువృత్తంబులు పుట్టె. అందు,

[1]శ్రీ పెంపువృత్తము.—శ్రీ పెం
పొ పుస్
బ్రొ పున్
గా పున్.

వ. మధ్యాఛందంబునకు మూఁ డక్షరం
నెనిమిదివృత్తములు పుట్టె. అందు,

వినయవృత్తము.— వినయం
బునయం
బునయ
జ్ఞునకున్.

[2]మృగీవృత్తము.—
విన్మరే
ఫన్మృగీ
మున్మగాఁ
జిన్మయా.

[3]నారీవృత్తము.—
నారీవృ
త్తారంభం
బారున్నా
కారంబై.

---

1 ద–మధ్యమా. 2–3 బ–లో నున్నవి.

వ. ప్రతిష్ఠాఛందంబునకు నాలుగక్షరంబులు పాదంబుగాఁ బదునాఱువృత్తంబులు పుట్టె. అందు,

బింబవృత్తము.— వంచి భకా
రంబుగకా
రంబునుగా
బింబ మగున్. 10

సుకాంతివృత్తము —
జకారమున్
గకారమున్
సుకాంతి కొ
ప్పుకుంజునే. 11

[1]కన్యావృత్తము.—పొత్తిగాగా
పత్తిం గన్యా
వృత్తం బయ్యెన్
చిత్తం బారన్. 12

వ. సుప్రతిష్ఠాఛందంబున నైదక్షరంబులు పాదంబుగా ముప్పదిరెండువృత్తంబులు పుట్టె. అందు,

సుందరీవృత్తము.—చెంది భకారం
బొంద గగంబుల్
సుందరి యన్నే
రందురు సూరుల్. 13

1 బ—లో నున్నది.

ప్రగుణవృత్తము.—

సగణం బొందన్
గగముం జెందన్
బ్రగుణం బన్పో
రగు నీధాత్రిన్. 14

అంబుజవృత్తము.—

ఇంబుల భకా
రంబును లగం[1]
బుం బొనరంగా
నంబుజ మగున్.[2] 15

వ. గాయత్రీఛందంబునకు నాఅక్షరంబులు పాదంబుగా నఱువది
నాలుగువృత్తంబులు పుట్టె. అందు,

విచిత్రవృత్తము.—యయంబుల్ విచిత్రా
హ్వయం బయ్యె ధాత్రిన్. 16

తనుమధ్యావృత్తము.—

[3]చంచ త్త్రయము ల్పొ
పించుం దనుమధ్యన్. 17

---

1 ద-బుం బొరయంగా. 2 ఈపద్యము తరువాత క-చ-ద-లలోఁ ఇది వాదీంద్ర...విరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు యతిచ్ఛందోఽధికారము, అనుగద్యమును దరువాత, క. ఛందోదేవత బుధజన, వందిత గాయత్రి మధురవచనామృతని, ష్యందంబు మన్మఖేందున్, నం దొందించు నది గాత మానందము గాన్. అను పద్యము నున్నవి. 3 ప-లో లేదు. ద-లో-ఎంచం దయము ల్పాపి.

[1]సురలతావృత్తము.—పరఁగ నయంబుల్
సురలత కొప్పన్. 18

[2]వసుమతీవృత్తము.—అందఁబుగఁ దసల్
పొందుఁ వసుమతిన్. 19

వ. ఉష్ణిక్ఛందంబునకు నేడక్షరంబులు పాదంబుగా ౧౨౮
వృత్తంబులు పుట్టు. అందు,

విభూతివృత్తము.— శ్రీఘలా విభూతికిన్
రేఫపై జగం బగున్. 20

మదనవిలసితవృత్తము.—
మదనవిలసితం
బుదిత [3]ననగముల్. 21

కుమారలలితవృత్తము[4].—
కుమారలలిత కం
దమూరయె జనగముల్. 22

సురుచిరవృత్తము.— భాసుర భసగల్ రే
ఛా సురుచిర మయ్యెఁ. 23

[5]మదరేఖావృత్తము.—
కోపొందఁ మసగంబుల్
ప్రాపించుఁ మదరేఖఁ. 24

---

1 ప-లో లేదు. 2 బ-లో నున్నది. 3 ప-బదియు ననగముల్. 4 ప-కుమారవిలసితము. కుమారవిలసితం, బుమాప జనగలన్. 5 బ-లో నున్నది.

వ. అనుష్టుప్ఛందంబున కెనిమిదియక్షరంబులు పాదంబుగా ౨౫౬ వృత్తములు పుట్టె. అందు,

విద్యున్మాలావృత్తము.—

ఉద్యన్మాగాయుక్తం బైనన్
విద్యున్మాలావృత్తం బయ్యెన్. 25

చిత్రపదవృత్తము.— సద్విధిఁ జిత్రపదం బౌ
భద్వయగద్వయ ముప్పన్. 26

మాణవకవృత్తము.—

మాణవకాఖ్యం బగు న
క్షీణ భతంబు ల్లగముల్. 27

ప్రమాణీవృత్తము.— అగున్ జకార రేఫలున్
లగంబునుం బ్రమాణికిన్. 28

సమానీవృత్తము.— ఇంబుగా రజంబు నకా
[1]రంబు గా సమాని యగున్. 29

సింహరేఖావృత్తము.—

[2]శ్రీ రజంబుపై గగంబుల్
చేర సింహరేఖ యయ్యెన్. 30

వ. బృహతీఛందంబునకుఁ దొమ్మిది యక్షరంబులు పాదంబుగా ౫౧౨ వృత్తంబులు పుట్టె. అందు,

భుజగశిశురుతవృత్తము.—

భుజగశిశుసుత మగుఁ బె
న్నిజముగ ననయముల్ గాన్. 31

1 వ-రంబునున్ సమాని కగున్. 2 వ-వేరజంబుపై గగంబుల్.

హాలముఖీవృత్తము.—

చిత్తజోపమ హాలముఖీ
వృత్త మగుయ్యెను రనసలన్. 32

ఉత్సుకవృత్తము —

సుందర మై భభరంబు లిం
పొందిన నుత్సుక మై చనున్. 33

భద్రకవృత్తము.—

ప్రమితాఘ రసరంబులన్
భద్రకం బగు ధరిత్రిపై.[1] 34

— యతినియమము. —

[2]క. వెలయఁగ నిటఁబట్టి వళ్లిడ
వలయును ప్రతిపాదము నిలుపవలయును గబ్బం
బులఁ గావున నే నెయ్యెడ
సలిపితి నయ్యెడల నెఱిఁగి నిలుపుఁడు వానిన్. 35

---

1 బ-లో నీపద్యముతరువాత "ఇది వాదీంద్రచూడామణి...విరచితచ్ఛందోఽధికారము సంపూర్ణము" అని యున్నది. 2 బ-లో, "క. ఇట నుండి నమ్మ విశ్రమ, ములు గల్పింపవలయుఁ గబ్బంబుల నెచ్చట నే నిలిపితి బుధు లచ్చటఁ దగుఁబరికించి నిలుప శాస్త్రప్రౌఢిన్. క. వృత్తములకుఁదగు చెప్పెను, వృత్తగణాక్షరము లెడను విశ్రామంబుల్, వృత్తార్థము నన చెప్పుదు, వృత్తసమూహంబు లెల్ల నేడుకఁ బొగడన్. ఇది మొదలుగా యతులు గలవు." అని యున్నది.

వ. పఙ్క్తిచ్ఛందంబునకుఁ బది యక్షరంబులు పాదంబుగా ౧౦౨౪ వృత్తంబులు పుట్టె. అందు,

రుగ్మవతీవృత్తము.—

వాగ్మి! భమప్రవ్యక్తి సగంబుల్
రుగ్మవతీ సద్రూపక మయ్యెన్. 36

మత్తావృత్తము.—

మత్తావృత్తం బగు మభసంబు
ద్యుత్తేజస్వీ! గయుతము గాఁగన్. 37

మయూరసారివృత్తము.—

పన్నగా రజంబుపై రగంబుల్
సన్నుతా! మయూరసారిఁ జెప్పన్. 38

[1]శుద్ధవరాటీవృత్తము.—

[2]సంబుద్ధిన్ మసజంబుతోఁ గకా
రంబై శుద్ధవరాటి నాఁ జనున్. 39

పణవవృత్తము.—

యత్నంబై మనయగముల్ వాక్ఛ్రీ
పత్నీవల్లభ! పణవం బయ్యెన్. 40

వ. త్రిష్టుప్ఛందంబునకుఁ బదునొకం డక్షరములు పాదంబుగా ౨౦౪౮ వృత్తంబులు పుట్టె. అందు,

శాలినీవృత్తము.—

[3]వంద్య శ్రీసంసేవ్యవక్షా! మతాగా
నింద్యంబైనన్ శాలినీనామ మయ్యెన్. 41

---

1 ద-శుద్ధవిరాటి. 2 ద-సంబుద్ధీ. 3 ద-పద్యశ్రీసంసేవితా భానుతాగా, వేద్యం బైసన్ శాలినీవృత్త మయ్యెన్.

ఇంద్రవజ్రావృత్తము.—

ఇత్త్ఞాజగాసంగతి నింద్రవజ్రా
వృత్తం బగుఁ సన్నుతవృత్త రేచా! 42

ఉపేంద్రవజ్రావృత్తము.—

సపద్మపద్మా[1]! జతజల్ గగం బీ
యుపేంద్రవజ్రాఖ్యము నొప్పఁ జెప్పన్. 43

రథోద్ధతవృత్తము.—

నందితప్రియ! రనంబుపై రవం
బొంది వచ్చిన రథోద్ధతం బగున్. 44

చంద్రికావృత్తము.—

ననరవము వినమ్రవిద్విషా!
ఘనమతమహిత! చెప్పఁ జంద్రికన్. 45

స్వాగతవృత్తము.—

స్వాగతం బగు లసద్గుణలక్ష్మీ
భాగభాగి! రనభల్ గగ యుక్తిన్. 46

కాంతావృత్తము.—

సారప్రభవాద్య! తజావము లా
కారస్మర! పొందినఁ గాంత యగున్. 47

శ్యేనీవృత్తము.—

శ్యేనికిన్ రజంబు చెందఁగా రవం
బానతారి! పొందు నంద మొందఁగాన్. 48

---

1 పా—జపాహ్వరేచా.

వాతోర్మివృత్తము.—

వారశ్రీవల్లభ! వాతోర్మికి నా
ధారం బయ్యెన్ మభతంబుల్ లగముల్. 49

[1]తోధకవృత్తము.—

శ్రీయుత! భత్రయ సేవ్యగగంబుల్
తోయజలోచన! తోధకమయ్యెన్. 50

వ. జగతీఛందంబునకుఁ బన్డెం డక్షరంబులు పాదంబుగా
ర౯౬౬ వృత్తంబులు పుట్టె. అందు,

భుజంగప్రయాతవృత్తము.—

జగద్గీతకీర్తి! భుజంగప్రయాతం
బగున్ రేచనా! యద్వయద్వంద్వమైనన్. 51

తోటకవృత్తము.—

తుదిదాఁక సకారచతుష్కముగా
విదితంబుగఁ దోటకవృత్త మగున్. 52

ఇంద్రవంశవృత్తము.—

సన్మానదానా! తతజంబు రేఫతో
విన్మింద్రవంశాహ్వయవృత్తమై చనున్. 53

వంశస్థవృత్తము.—

సముజ్జ్వలాంగా! జతజంబు రేఫతో
నమర్ప వంశస్థసమాహ్వయం బగున్. 54

ద్రుతవిలంబితవృత్తము.—

ద్రుతవిలంబిత దుష్కరవృత్త ము
ప్రతిమమయ్యె నభారగణంబులన్. 55

---

1 ద-బ-తోదకవృత్తము. దోధక మని కొందఱందురు.

[1]తోదకవృత్తము —

జలరుహవక్త్ర! నజాయగణంబుల్
వెలయఁగఁ దోదకవృత్తముఁ జెప్పన్. 56

స్రగ్విణీవృత్తము.—

వాగ్వధూవల్లభా! వార్ధిరేఖావళిన్
స్రగ్విణీవృత్త విశ్రామముల్ ధాత్రిపై. 57

జలధరమాలావృత్తము.—

మారాకారా! జలధరమాలావృత్తా
కారం బయ్యెన్ మభసమకల్పం బైనన్. 58

[2]ప్రియంవదావృత్తము.—

నభజరంబు నెగడినం బ్రియంవదా
హ్వాయ మగున్ భజరనర్గ మిమ్మహిన్. 59

ప్రమితాక్షరవృత్తము.—

అమరంగఁజేయు సజసావళితోఁ
బ్రమితాక్షరాఖ్యము నపారగుణా! 60

జలోద్ధతగతివృత్తము.—

జలోద్ధతగతిన్ జసంబుల జసం
బులొందిది యెఱిఁగింపు భూజననుతా![3] 61

---

1 క-ద-ల-తో దోదక. 2 ద-ప్రియంవదా. 3 క-భోజవినుతా.

[1]విశ్వదేవీవృత్తము.—

విద్వద్వందోద్యద్వృత్త! విన్మద్వయంబుల్
యద్వంద్వంబుల్ గావించునవ్విశ్వదేవిన్ 62

వ. అతిజగతీఛందంబునకుఁ బదుమూఁడక్షరంబులు పాదంబుగా
౮౧౯౨ వృత్తంబులు పుట్టె. అందు,

ప్రహర్షిణీవృత్తము.—

సీతిజ్ఞస్తుత ! ధరణిన్ బ్రహర్షిణీవి
ఖ్యాతంబుల్ మనజరగంబు లంబుజాస్యా!63

[2]రుచిరవృత్తము.—

అనంగసన్నిభ! రుచిరాహ్వయం బగున్
ఘనంబుగా జభసజగంబు లొందినన్. 64

[3]మత్తమయూరవృత్తము.—

అస్వీతోద్యద్వ్యాజ్ఞిలయా! మత్తమయూరం
బన్వృత్తంబయ్యెన్ మతయంబుల్ సగయుక్తిన్.

మంజుభాషిణీవృత్తము.—

జగదేకమిత్ర! సజసంబుపై జగం
బగుమంజుభాషిణికి నంద మొందఁగాన్. 66

---

1 ద-లో లేదు. క, డలలో దీనితరువాత నాశ్వాసాంతగద్యమునకు బిదప "క. మందరధరనిభనిఖిల, చ్ఛందోఽర్ణవ పారగుండు సత్కవులకు నీ, ఛందోలక్షణ మందం, బొందఁగ నాకవిజనాశ్రయుం డొనరించెన్." అనుపద్యము మన్నవి. పద్యము ద-లోఁగూడ నున్నది. 2-3 క-డ-బ-లలో మాత్ర మున్నవి.

[1]జలదవృత్తము.—

ఆభరనంబుపై భగురువైనఁ గవీం
ద్రాభరణీయమానా! జలదాఖ్య మగున్. 67

[2]ప్రభాతవృత్తము.—

మొనసి నజారగముల్ సనం బ్రభాతం
బని యెసువృత్త మనంగసన్నిభాంగా! 68

5. శక్వరీఛందంబునకుఁ బదునాలు గక్షరంబులు పాదంబుగా ౧౬౩౮౪ వృత్తంబులు పుట్టు. అందు,

వసంతతిలకవృత్తము.—

సారంబుగాఁ దభజజంబు వసంతరాజా
కారా! వసంతతిలకం బగు గాయుతంబై. 69

[3]పరాజితవృత్తము.—

ననరసలగముల్ పెనంగిన సద్యశో
ధన! వినుము పరాజితం బగు రేచనా! 70

[4]వనమయూరవృత్తము.—

నందితగుణా! భజసనంబులు గగం బిం
పొందు చనఁగా వనమయూర మగుఁ బేర్మిన్.71

ప్రహరణకలితవృత్తము.—

[5]ప్రహరణకుశలా! ప్రహరణకలితా
నహాజము లనఁగాఁ జను ననభనవల్. 72

---

1. క-చ-ద-బ-లలో నున్నది. 2 క-చ-డ-లలో నున్నది. 3 న-డ-లలో అపరాజితము. 4 క-చ-ద-లలో నున్నది. 5 ద-ప్రహరణకలితం.

అసంబాధవృత్తము.—

[1]సారప్రజ్ఞాంభోనిధి పురుష! యసంబాధా
కారాన్వీతంబై చను మతనసగాయుక్తిన్. 7

భూనుతవృత్తము.—

శ్రీనివాస! రనభావలిఁ జెంది గగంబుల్
భూనుతంబుగ నొడంబడి భూనుత మయ్యెన్. 7

[2]సుందరవృత్తము.—

సుందరరూపసమేత! సుందరవృత్త మిం
పొందుచు భారసవంబు లొంది బెడంగగున్. 7

వ. అతిశక్వరీఛందంబునకుఁ బదునై దక్షరంబులు పాదంబుగ
౩౨౭౬౮ వృత్తంబులు పుట్టె. అందు,

[3]మణిభూషణశ్రీవృత్తము.—

శ్రావకాభరణ! శుభ్రయశా! మణిభూషణ
శ్రీ వెలుంగు రనభార విశేషగణంబులన్. 7

అలసగతివృత్తము.—

[4]పొలసి నసనంబు భయముల్ వెలయఁగా నిం
దలసగతి నొందుఁ గృతియందు నుతియందున్. 7

1 ద-సారప్రాగంభోనిధి. 2 ద-లో నున్నది. 3 ప-లో లేద
ద-మెలచి.

వ. *అత్యష్టిఛందంబునకుఁ బదియాఱు అక్షరంబులు పాదంబుగా ౬౫౫౩౬ వృత్తంబులు పుట్టె. అందు,

పద్మవృత్తము.—

సభజజంబులు జగంబుఁ బెనంగి యతు లిద్రిశా[1]
ప్రభవస్మాకవిజనాశ్రయ! పద్మ మనంజనుఁ. 78

ప్రియకాంతావృత్తము.—

నయనయసంబుల్ గురువు పెనంగం బ్రియకాంతా
హ్వయమగు శిష్టామరతరువా! దిగ్యతినైనన్.[2] 79

చంద్రశ్రీవృత్తము.—

కవీంద్రదేంద్రద్రుమాజా! యమనసరగప్రాప్తమైనన్
గవీంద్రుల్ చంద్రశ్రీయనిరి యతిగా రుద్రసంఖ్యన్.

మేదినీవృత్తము.—

నజభజముల్ రగంబులఁ బెనంగి దిగ్విరామ
ప్రజనిక లొప్పు మేదినికిఁ బంకజోపమాస్య! 81

పంచచామరవృత్తము.—

[3]కనద్యశా! జరంబుతో జకారముల్ రజంబులన్
జనన్ గకారయుక్తిఁ బంచచామరం బగున్ ధరన్.

[4]మదనదర్పవృత్తము.—

శ్రీభసజరజల్ గయుక్తిఁ జెంది వచ్చినం గుమా
రాభ! మదనదర్ప మయ్యె నబ్జభూవిరామమై. 83

* ఇచ్చటనుండి యతిస్థానము వక్కాణింపఁబడినది. 1 ద-యతిన్ దశా. 2 ద-శిష్టాదరత దశావిశ్రమమైనన్. 3 క-చ-లలో 'జరల్ జరల్ జగంబు గూడఁజాలి కేచనా నిధి, స్ఫురద్విరామమై ధరిత్రిఁ బొల్చుఁ బంచచామరన్.' అనియున్నది. 4 బ-లో మాత్ర మున్నది.

వ. అత్యష్టిఛందంబునకుఁ బదియే డక్షరంబులు పాదంబుగా
౧౩౧౦౭౨ వృత్తంబులు పుట్టె. అందు,

శిఖరిణీవృత్తము.—

పురారాతిస్ఫూర్తీ! యమనసభవంబుల్ పెనఁగి సుం
దరంబై నన్ రేచా! శిఖరిణియగున్ ద్వాదశయతిన్.

[1]సుగంధివృత్తము.—

భాసురంబుగా రజద్వయంబుపై రవంబు గూడఁగా
నాసుగంధికిన్ దిశావిరామ మంచితం బగున్ ధరన్.

హారిణీవృత్తము.—

నసమరసవప్రోక్తంబై రుద్రనవ్యవిరామ మిం
పెసఁగ హారిణీవృత్తంబయ్యెన్ గవీంద్రజనాశ్రయా!

[2]పాలాశదళవృత్తము.—

కదియఁగ ననసన నగగములకును బాలా
శదళ మనఁ జనునది దశమయతియుఁ గాఁగన్. 87

మందాక్రాంతావృత్తము.—

కాంతాకాంతా! మభనతతగా కాంతి సంక్రాంతి[3] మందా
క్రాంతంబన్నే రమరు దశమాశ్రాంతవిశ్రాంతమైనన్. 88

నర్కుటవృత్తము.—

నజభజజల్ వకారము పెసంగిన నర్కుటకం
బజితగుణాన్వితా! యతి దిశాన్వితమై పరఁగున్. 89

---

1 బ-లో మాత్ర మున్నది. 2 చ-లో మాత్ర మున్నది. దీని కింకే త్వరితపదగతి యను నామాంతరము గూడఁ గలదు. 3 చ-డ-సంతాన.

[1]పృథ్వీవృత్తము —

ప్రియంబగుచు రుద్రవిశ్రమము పృథ్వికాసంజ్ఞికా
హ్వయం బగు జసంబులో జసయవంబులుం గూడినన్.

వ. ధృతిచ్ఛందంబునకుం బదునెనిమిది యక్షరంబులు పాదం
బుగా ౨౬౨౧౪౪ వృత్తంబులు పుట్టె. అందు,

కుసుమితలతావేల్లితావృత్తము —

అశ్రాంతశ్రీగాస్పద! మతనయాయంబులన్ రుద్రసంఖ్యా
విశ్రాంతిం బొల్చినన్ గుసుమితలతావేల్లితావృత్త మయ్యెన్.

మత్తకోకిలవృత్తము —

శ్రీవశాంభరకాంత! సీమ రసజాభరేఫల దిగ్విరా
మావహంబుగ మత్తకోకిల యండ్రు దీనిఁ గవీశ్వరుల్. 92

[2]అతివినయవృత్తము —

ననలుగలయఁగ ననలనసయుతము లగుచున్
దనరు నతివినయ కివి దశమయతి కృతులన్. 93

[3]త్వరితపదగతివృత్తము —

సరసిరుహాభనసదృశ చతుర! ననననాయుల్
త్వరితపదగతి కమరు దశమయతియుఁ గాఁగన్. 94

వ. అతిధృతిచ్ఛందంబునకుం బందొమ్మిదియక్షరంబులు పాదం
బుగా ౫౨౪౨౮౮ వృత్తంబులు పుట్టె. అందు,

శార్దూలవిక్రీడితవృత్తము —

సారాచారవిశారదా! యినయతిన్ శార్దూలవిక్రీడితా
కారంబై మసజమ్ము లిమ్ముగ నతాగప్రాప్తమై చెల్వగున్.

---

1 క-బ-లలో నున్నది. 2 క-లో మాత్ర మున్నది. 3 క-బ-లలో మాత్ర మున్నది.

మేఘవిస్ఫూర్జితవృత్తము— [ఖ్యం

మృగేంద్రోద్యచ్ఛౌర్యా! యమనసములన్ మేఘవిస్ఫూర్జితా
బగు స్సీఁదన్ రాగంబొడఁబడిన సూర్యాంకవిశ్రాంత మైనన్.

తరలవృత్తము.—

ప్రవర రుద్రవిరామయుక్తి నభంబులున్ రసజాగముల్
గవిజనాశ్రయ! పొంది యందముగా మహిన్ దరలం బగున్.

చంద్రకళావృత్తము —

శ్రౌనకాంభరణాంక ! దిశావిశ్రామముతోడ రసాతముల్
జావిలగ్నగకారయుతం బై చంద్రకళాహ్వయ మై చనున్.

భూతిలకవృత్తము.—

భారసజాగగణంబులన్ గుచభారనమ్రవధూముఖాం
భోరుహభాస్కర! రుద్రయుగ్యతిఁ బూని భూతిలకం బగున్.

[1]శుభికావృత్తము.—

సూరిస్తుత్యా! మభనవిలసితసూర్యయతిన్ శుభికా
కారంబై యెల్లకృతులవెలయును గల్పితభాగలచేన్. 100

వ. కృతిచ్ఛందంబున కిరువది యక్షరంబులు పాదంబుగా ౧౦౪౮౫౭౬ వృత్తంబులు పుట్టె. అందు,

మత్తేభవిక్రీడితవృత్తము —

స్మయదూరా! విలసత్త్రయోదశయతిన్ మత్తేభవిక్రీడితా
హ్వయ మయ్యెన్ సభరంబులున్ నమయవవ్రాతంబులున్
గూడినన్.

1. బ-లో మాత్ర మున్నది.

ఉత్పలమాలావృత్తము.—

భానుసమాన! వి న్భరనభారలగంబులఁగూడి విశ్రమ
స్థానమునందుఁ బద్మజయుతంబుగ నుత్పలమాలయై చనున్.

అంబురుహావృత్తము.—

శ్రీరమణీప్రియ! మల్లియరేచ! విశిష్టకల్పమహీజ! భా
భారసవంబుల నంబురుహం బగు భానువిశ్రమయుక్తమై.

[1] ఖచరప్లుతవృత్తము.—

అమితసాహస! రుద్రవిరామాయత్తములైన నభామసా
సములగుఁ ఖచరప్లుతనామవ్యక్తినియుక్తసమేతమై. 104

[2] ప్రభాకలితవృత్తము.—

వెలయు సజాభరసంబులుఁ రవివిశ్రమంబులును బ్రభా
కలితము నొప్పునగణ్యపుణ్య! లగంబు మీఁద ధరఁ గృతిన్.

వ. ప్రకృతిచ్ఛందస్సున కిరువదియొక్క యక్షరంబులు పాదంబు
గా ౨౦౯౭౧౫౨ వృత్తంబులు పుట్టె. అందు,

స్రగ్ధరావృత్తము.—

శ్రీమన్మూర్తీ! మకారాశ్రితరభనయయాసేవ్యమై సానుమద్వి
శ్రామంబై సానుమద్విశ్రమమునమరఁగా స్రగ్ధరావృత్తమయ్యెన్.

చంపకమాలావృత్తము.—

నజభజజల్ జరేఫలు పెనంగి దిశాయతితోడఁ గూడినన్
[3] ద్విజగదభిస్తుతా! బుధనిధీ! విను చంపకమాలయై చనున్. 107

---

1 ద—ఖచప్లుతము. 2 క—ద—లలో నున్నది. బ—లో దీనికే భంగ్యంతరముగా లఘుప్రభాకలితవృత్తము గలదు. అమర సజాభరసంబులున్ లగముందు సూర్యవిరామమున్, గొమరుగఁ జెందు నవేందుమౌళి లఘుప్రభాకలితాఖ్యమున్. 3 ద—ద్విజగదభీష్టదా.

[1]లాటీవిటవృత్తము.—

సససామతయంబులు సూర్యయతిశ్రవ్యంబై లాటీవిటవృత్తం
బసమానయశా! నుతమానగుణా! యూశ్చర్యాన్వితంబగుధాత్రిఁ

వనమంజరీవృత్తము.—

నయుతజకారచతుష్కభరేఫగణత్రయోదశవిశ్రమా
శ్రయమగు నవ్వనమంజరి రేచన! సర్వశాస్త్రవిశారదా!

మణిమాలావృత్తము.—

కదియంగమూఁడుసజముల్ సకారయుతమైదిశాఖ్యయతిగా
మదనానుకారి! నిఖిలాగమజ్ఞ! మణిమాలయండ్రుసుకవుల్.

[2]కరిబృంహితవృత్తము.—

మూఁడుభనములుగూడి రగణముమిట్టికొనఁగరిబృంహితం
బాడువనము నిజార్థమునఁ గలయంద్రిదశయతి నక్కలన్.

వ. [3]ఆకృతిచ్ఛందంబున నిరువదిరెం డక్షరంబులు పాదంబుగా
౪౧౯౪౩౦౪ వృత్తంబులు పుట్టె. అందు,

మహాస్రగ్ధరావృత్తము.—

లసదుద్యత్కీర్తివల్లీ లలితగుణగణాలంకృతాంగా! సతాస
సరాగంబుల్ మహాస్రగ్ధరకువసుమునిస్థానవిశ్రాంతినొప్పున్

[4]సుభద్రకవృత్తము.—

మందరభృత్సమాన! నిఖిలాగమజ్ఞ! వెలయంగరుద్రయతితో
నందముగాభసంయుతరనత్రయాగ్రగురువై సుభద్రకమగున్.

---

1. చ-లాటవిట. 2 బ-లో మాత్రమున్నది. 3. క-అతికృతి 4. చ-డ-బ-లలో దీనికిఁ జంద్రకమను పే రున్నది.

మానినీవృత్తము.—

కారకముల్ క్రియ గన్గొన నేడుభ
కారము లొక్క గకారముతో
గారవమై చనఁగా యతి పంద్రెటఁ
గల్గిన మానిని కామనిభా! 114

[1] తురగవృత్తము.—

ససనన సజములను జగము దుద నాటుకొల్పిన రేచనా!
చనుఁ దురగ మన జగతి నిది మనుసంప్రయుక్తవిరామమై.

వ. వికృతిచ్ఛందంబున కిరువదినూఁడక్షరంబులు పాదంబుగా
౮౩౮౮౬౦౮ వృత్తంబులు పుట్టె. అందు,

అశ్వలలితవృత్తము.—

సజగణముల్ భజద్వయముతోఁ బె
నంగి భవయుక్తమై ధగణి సూ
ర్యజ మగువిశ్రమం బమరియున్న
నశ్వ లలిత మ్మగుణ్ గుణనిధీ! 116

కవిరాజవిరాజితవృత్తము.—

క్రమమున నొక్కనకారము నాఱుజ
కారములుం బరఁగంగ వకా
రమును నొడంబడి రాఁ గవిరాజవి
రాజిత మన్నది రామనిభా! 117

1. బ-లో మాత్ర మున్నది.

వ. [1] సంకృతిచ్ఛందంబున కిరువదినాలుగక్షరంబులు పాదంబు
గా ౧౬౭౭౭౨౧౬ వృత్తంబులు పుట్టె. అందు,

సరసిజవృత్తము.—

మారాకారా! చారుచరిత్రా!
మతయననననస [2]మహితయతిరచనన్
సారంబైనన్ సూరికవీంద్రుల్
సరసిజ మని వినఁ జదివిరి సభలన్. [3] 118

క్రౌంచపదవృత్తము —

పంచశరాభా! సంచితపుణ్యా!
భమసభనననయపరిమితమైనన్, [4]
క్రౌంచపదాఖ్యం బంచిత మయ్యెన్
గ్రమయతి దశవసుకలితము గాఁగన్. [5] 119

వ. [6]అభికృతిచ్ఛందంబున కిరువదియై దక్షరంబులు పాదంబు
గా ౩౩౫౫౪౪౩౨ వృత్తంబులు పుట్టె. అందు,

బంధురవృత్తము.—

అమరఁగ నననసభభభగయుతం
బైతిథివిశ్రమ మొంది చనన్
ప్రముదితకువలయ! పరహితచరితా!
బంధుర మన్నది వృత్త మగున్. 120

---

1 చ-సత్కృతి. ప-సుకృతి. 2 క-చ- మహితపురచనన్. 3 గ-చ-ద- మొదలన్. 4 క-ప- పరివృతమైనన్. 5 ప- గసజశకలితము గాఁగన్. 6 క-లో నీ ఛందస్సు లేదు.

భాస్కరవిలసితవృత్తము.—

భాస్కరసదృశ సముజ్జ్వలతేజా!
భాసుర భనజయభననసగంబుల్
భాస్కరవిరమణబంధుర మైనన్
భాస్కరవిలసిత మనిరి కవీంద్రుల్. 121

[1]జలదరవవృత్తము.—

నన నన ననలు ననల నొడఁబడి
నయవినయనిధి! వినుము రే
చన! మనుయతిని నిలుపఁగ మహిని
జలదరవ మగు గురువుతోన్. 122

వ. [2]ఉత్కృతిచ్ఛందంబున కిరువదాఱక్షరంబులు పాదంబు గా ౬౭౧౦౮౮౬౪ వృత్తంబులు పుట్టె. అందు,

భుజంగవిజృంభితవృత్తము.—

[3]ధీరాసారతోయోదారత్వస్థిరగుణ! వసు
దశమయతిన్ భుజంగవిజృంభితా
కారం బారంగాఁ దోఁచున్ సంగతమమతన
ననరసకారల్గైం వయుతంబుగాన్. 123

1 బ-లో మాత్ర మున్నది. 2 ద-వ్యుత్కృతి. 3 ద-ధీరాధారతోయోదారత్వావృత.

మంగళమహాశ్రీవృత్తము.—

శ్రీమహిత ! లోకహిత ! శివజనసేవిత !
విశిష్టగుణ ! మంగళమహాశ్రీ
[1]నామ మగు నబ్భజసనంబులకడన్
భజసనంబులు గగంబులు పెనంగన్. 124

[2]క. కమనీయంబగు నీక్రియ
సమవృత్తము లిరువదాఱుఛందంబుల నీ
క్రమమున మల్లియ రేచన
రమణీరమణీయరమణరమణుఁడు చెప్పెన్. 125

— ఉద్ధరమాలావృత్తములు. —

క. పరఁగఁగ నిరువదియాఱ
క్షరముల కగ్గలము చెప్పఁగాఁ బాదము లు
ద్ధరమాలావృత్తములై
పరఁగు లయగ్రాహి లయవిభాతి యనంగన్. 126

---

1 ద-నామమునకున్ భజసనంబులు పెనంగు ననునామ యతి చెల్లిఁ దుదిన్ గాన్. 2 ఈపద్యము పిదపఁ జాల ప్రతులలో నీక్రిందిపద్య మున్నది. చ. ఒగిఁ బదుమూఁడు కోటులును నొప్పఁగ నల్వదిరెండు లక్షలున్, దగఁ బదియేడువేలు విదితంబుగఁ దానట నేడునూటిపై, నగణితవైభవా! యిరువదాఱగు సంఖ్యఁ జెలంగి యొప్పెడున్, పగుణిఁ యిర్వదాఱు నగు ఛందములన్ సమపాదవృత్తముల్. ద-లో 3, 4 పాదములు. అగణితవైభవా! యిరువదాఱగు సన్నుతపాద వృత్తముల్, జగమున నెన్నిమాఱఁగ విశాలయశోనిధి రేచధీమణీ !

లయగ్రాహివృత్తము.—

[1]ఇం బడరఁగా భజసనంబులకడన్ భజస
నంబులు భకారము నొడంబడి లయగ్రా
హిం బరఁగఁ జెప్పు కలశం బిడినయట్లు యుగ
ణంబు కృతిమీఁద నమరుం బరహితార్థీ ! 127

లయవిభాతివృత్తము.—

ససనససనంబులును ససననసగంబులును
నెసఁగఁగృతి పాదముల రసికతను జెప్పన్,
గుసుమశరసత్సుభగ! యసదృశగుణా! వినుత
రస! లయవిభాతి యని రసమసుకవీంద్రుల్. 128

త్రిభంగివృత్తము.—

నననసలును ససభమలును సగయుక్తము లైనన్
మృదు వైనన్ బ్రస్తుత మైనన్
వనరుహాభవనిభ ! మన మలరఁ ద్రిభంగిని జెప్పన్
వడి దప్పన్ బ్రాసము లొప్పన్. 129

[2]లయహారివృత్తము.—

పదునొకఁడునగణములతుద సగణమును గురువుఁ
గదిసి మృదుపదరచన నొదవి క్రియఁ బ్రాసా[3]
స్పదనిరతి ననుపఁదగు నది సుకవివరులు పొగ
డుదు రసమబహుకృతుల విదితలయహారిన్. 130

1 డ-లో లేదు. 2 డ-లయవిహారి. 3 దు-వాచా.

[1]దండకలక్షణము.—

అమరఁగ ననహాంబులం[2]దాదిగా నొండె, కాదేని నాదిన్
దకారంబుగా నొండె, లోనన్ దకారంబు లిమ్మై గకారావ
సానంబుగాఁ జెప్పినన్ దండకం బండ్రు దీనిం గవీంద్రుల్ జగ
ద్గీతకీర్తీ! పురారాతిమూర్తీ! సదాచారవర్తీ! సముద్యద్గుణార్థీ!
వణిగ్వంశచూడామణీ! బంధుచింతామణీ! శిష్టరక్షామణీ!
సుందరీవశ్యవిద్యామణీ! రేచనా! కావ్యసంసూచనా[3]! 131

— అర్ధసమవృత్తములు. —

[4]క. కమలాధీశుఁడు రేచన
కమలాసనకమలనాభకమలాప్రియవృ
త్తముల మహత్త్వము తేజ
స్సమేతుఁ డొనరించు నర్ధసమవృత్తములన్. 132

[5]క. ఆదిద్వితీయవిలస
త్పాదంబుల వేఱువేఱుభంగుల నిడ న
వ్వాదములఁ బోలఁ దక్కిన
పాదము లర్ధసమవృత్తపద్ధతి యొప్పున్. 133

---

1 ప-లో లేదు. 2 ప-అనురంగ సనహాంబులన్. 3 డ-త్యాగశై రోచనా. క- చ- లలో దండకాంతమునఁ బ్రకరణాంత గద్య మున్నది. డ-లో "ఇది స్వస్థానసంగస్థానప్రవృత్త్యాధికారము" అని యున్నది. 4 క-డ-లలో మాత్ర మున్నది. 5 క-ప-డ-లలో నున్నది.

వ. అర్ధసమవృత్తంబు లన్నవి స్వస్థానార్ధసమవృత్తములు, పరస్థానార్ధసమవృత్తములు నా రెండుదెఱంగు లయ్యె. స్వస్థానార్ధసమవృత్తము లన్నవి యుక్తాదిషడ్వింశతిచ్ఛందంబులలో నొక్కఛందంబున మొదలిపాదంబును [1] రెండవపాదంబును మూఁడవపాదంబును నొక్కవృత్తముగా వ్యత్యాసముచేసి చెప్పనవి. మఱి పరస్థానార్ధసమవృత్తము లన్నవి మొదలిపాదంబును మూఁడవపాదంబును నొక్కఛందంబున రెండవపాదంబును నాల్గవపాదంబును నొక్కఛందంబునఁ జెప్పనవి.

స్వస్థానార్ధసమవృత్తములలో.—

నారీప్లుతవృత్తము.—

[2] నారశ్రీసంసేవ్యనవ్యా! మఱాగా
కారంబు నిత్యాజగగస్వరూపం
బౌరంగం బూర్వాపరార్ధంబు లైనన్
నారీప్లుతం బన్నది నామ మయ్యెన్. 134

1 ద-నా ఛందంబున నొక్కవృత్తంబున రెండవపాదంబును మూఁడవపాదంబును నాల్గవపాదంబును నిట్లు వ్యత్యాసముగాఁ జేసి చెప్పనవి. మూలము స్పష్టముగా లేదు. వృత్తి మంతయు నొక ఛందమునకే చేరి యుండి బేసిపాదము లొకవృత్తమునకు ను సరిపాదములు వేఱొకవృత్తమునకును సంబంధించి యున్నచో నది స్వస్థానార్ధసమవృత్తము గు నని భావము. 2 క-ప-ద-లలో నున్నది. ఈవృత్తము త్రిష్టుప్ఛందములోనిది. బేసిపాదములు శాలినీవృత్తలక్షణమునకును సరిపాదము లింద్రవజ్రవృత్తలక్షణమునకును సరిపడును.

రతిప్రియవృత్తము.

[1]ఖ్యాతం బై మనజరగ వ్రజంబుతో సం
గతంబుగా జభసజగంబు లూర్జిత
శ్రీతస్వీప్రముదితచిత్త! చిత్తజాభా!
రతిప్రియం బనిరి తిరంబుగాఁ గవుల్. 135

[2]అజితప్రతాపవృత్తము.—

సజసాగణాళివికసన్నవనీ
రజముఖా! నభజరవ్రజంబుతో
నజితప్రతాప మభయార్థములై
నిజముగాఁ దగు ననుం దిరంబు గాఁ. 136

పరస్థానార్థసమవృత్తములలో.—

కోమలీవృత్తము.—

జననుతకీర్తి! నజాయగణంబుల్
ఘనంబుగా జభసజగవ్రజంబుతో

---

1 క-ద-లలో మాత్ర మున్నది. ఈవృత్త మతిజగతీఛందస్సులో నిది. బేసిపాదములు ప్రహర్షిణీలక్షణమునకును సరిపాదములు రుచిరవృత్త లక్షణమునకును సరిపడుచున్నవి. 2 క-ద-లలో మాత్రమున్నది. ఇది జగతీ ఛందములోనిది. బేసిపాదములు ప్రమితాక్షరావృత్తలక్షణమునకును సరిపాదములు ప్రియంవదావృత్తలక్షణమునకును సరిపడుచున్నవి.

ననుపములై యుభయార్థములందుఁ
బెనంగఁ గోమలియను పే రొందంబడుఁ. 137

మనోహరవృత్తము —

[1]చారిత్రనిదాన! తజావము లు
ద్ధరమయ్యె సకారచతుష్కముతోఁ
నారంగఁ బడ న్నుభయార్థములఁ
విరచింప మనోహరవృత్తమగుఁ. 138

మణివితానకాంతివృత్తము.—

[2]సంబుద్ధీ! మసజంబుతోఁ గకా
[3]రంబుతో రనమురంబునఁ వకా
రంబొందఁ గవిరాజితోభయా
ర్థంబగుఁ మణివితానకాంతికిఁ. 139

1 బేసి పాదములు త్రిష్టుప్ ఛందస్సులోని కాంతావృత్త లక్షణ మునకును, సరిపాదములు జగతీ ఛందస్సులోని తోటకవృత్తలక్షణమునకు ను సరిపడుచున్నవి.

2 విషమపాదములు పంక్తిఛందస్సులోని శుద్ధవిరాటివృత్తమున కును, సమపాదములు త్రిష్టుప్ఛందస్సులోని రథోద్ధతవృత్తమునకును జేరు చున్నవి, ఇది క- ద- లలో నున్నది.

3 రంబుతో రసరం బందునైవకా, అని పాఠాంతరము.

క. ఇప్పాటఁ దొల్లి పింగళు
చెప్పినక్రియఁ దప్పకుండఁ జెలు వలరంగాఁ
జెప్పఁబడె వళ్లుప్రాసలు
తప్పక యర్ధసమవృత్తతతి విదితముగాన్. 140

గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు వృత్తాధికారము.

శ్రీ ర స్తు.

కవిజనాశ్రయము

జా త్య ధి కా ర ము.

క. [1]శ్రీకమనీయుఁడు వాణీ
శ్రీకమనీయుండు ధాత్రి రేచన కీర్తి
శ్రీకమనీయుఁడు సకలక
ళాకుశలుఁడు చెప్పె జాతిలక్షణ మొనరన్. 1

క. జాతులు మాత్రాసమక
[2]ఖ్యాతగణప్రతతిఁ జెప్పఁ గందము లార్యా
గీతులు మొద లగునవి యుప
జాతులు భూతలవినూత్నజాతయశస్కా! 2

---

1 క-డ-ల-లో, శ్రీకాంతాసఖుఁడా శాం, తాకాంతనితాంతకాంతుఁ డగు రేచన వా, క్ఛ్రీకమనీయుఁడు (శేషము సమానము). ద-లో, శ్రీకాంతాసఖుఁడును గాం, తాగాంతనితాంతకాంతుఁ డగుచు- సదావా, క్ఛ్రీకమనీయుఁడు (శేషము సమానము) 2 క-ప-డ-లలో, ఖ్యాతగణప్రతతిఁ జెప్పఁ గందము లార్యాగీతులు మొదలగుఁ గలయవి (శేషము సమానము)

— కందము. —

క. ఆది గురు విడిన గురువే
పాదాదుల నెల్ల నిలుపఁబడుఁ గందములం
దాది లఘు విడిన లఘువే
పాదాదుల [1]నిలుపవలయుఁ బరహితచరితా! 3

క. [2]వెలయఁగ గాథజసనలం
బులు నేనును గాని కందమున నొండు గణం
బులు చొరవు, వానిపాదం
బుల నిడు నది మూఁడు నేను మూఁడు న్నేనుక్. 4

క. [3]హిమకర పుర శర నగముల
నమరుపఁగాఁ జనదు జగణ మొదలి రెండ
ర్ధములన్ నల మొండె జగా
ర మొండె నాఱవ యెడం దిరము గావలయున్.[4] 5

---

1 ద-నిడఁగ. 2 ప-ద-లలో లేదు. గిరిశం ధూర్జటి శర్వం, పురారి మఖరిపు వెనిప్పవింతెద్దుగణం, బరె శశిపుగవిషయాద్రిము, శిగదిగ్భ పురారి యెంబగణమక్కుమృగాక్షీ. (కర్ణాటకచ్ఛందోంబుధి) 3 శశిపురబాణాద్రిగళొళ్, బిసజముఖీ! మధ్యగురుగళాగల్ కందం, పుసియత్తె? గంపనిల్లన, శశివదనెగె గర్భమాద తెఅళొళ్ కెడుగుం, (క-ఛం.) 4 ఈ పద్యము తరువాత ప-ద-లలో- ద్వాదశమాత్రలు మొదలిడఁ, బానం బగు నాద్వితీయ పాదంబునకున్, ద్వాదశమాత్రలు చన యతి, కాఁదగు ఏనుమాత్ర లర్ధ కందము రేచా! అను పద్య మున్నది.

క. [1]కందము త్రిశరగణంబుల
[2]నందును, గాభజసనలము లైదును గణముల్ ;
పొందును నాఱిట నలజము,
లొందుం దుదిగురువు, జగణ మొప్పదు [3]బేసిన్. 6

క. [4]నెల వెఱఁగి నిడుదపాదం
బుల నాలవగణము మొదలఁ బొదలఁగ నిడఁ గా
వలయును వళ్లాపాదం
బులతుద గురు వమరఁ గందమున కిడవలయున్. 7

— ఆర్య. —

క. [5]క్రమమునఁ గందము రెండ
ర్ధములతుదన్ గురువు లుంచి, తప్పక కడయు
ర్ధము నాఱవయెడ లఘు విడ
నమితగుణైశ్వర్యధుర్య! యది యార్య యగున్. 8

---

1 కందము త్రిశరగణంబుల, నందము గాభజసనలము లట యిడి కూఁటన్, బొందును నలజల నాఱిట, నొందుం దుదగురువు జగణముండదు బేసిన్ (సులక్షణసారము). 2 ప-నందము గా భజసనలములట ముని యతిపై. వ- నందము గగభజసనలములైదే గణముల్. 3 ద- ముండదు. 4 ప- లో లేదు. 5 లక్ష్మైతత్సప్తగణా గోపేతా భవతి నేహ విషమే జః । షష్ఠోఽయం చ నలఘువా ప్రథమేఽర్ధే నియత మార్యాయాః, షష్ఠే ద్వితీయలాత్పరకే న్లేము ఖలాచ్చసయతి పదనియమః । చరమేఽర్ధే పంచమకే తస్మాదిహ భవతి షష్ఠో లః. (వృత్తరత్నాకరము). ఇఁగదేల్ గణముంబ కాన్, ర్యగెముంతం ఋదిమొ ళొండె గురుతాంబుంది, న్నగలదె పదార్థదొళ్ శిశు, మృగాక్షి!, లఘు

— గీతి, ఉపగీతి, ఉద్గీతి. —

క. [1]అమరంగ నార్యాపూర్వా
ర్ధమునన చెప్పనది గీతి, తత్క్రియనపరా
ర్ధమున నుపగీతి, తద్వ్య[2]
త్క్రమమున నుద్గీతి యగు జగద్గీతయశా! 9

వొందె బందు నిలక్కరసదొళ్. మొదలొళ్ పన్నెరడె రడనె, యదఱొళ్ పది నెంటు మూఱఱొళ్ పన్నెరడం, త్యదపాదదల్లి పదినె,ద్దుదుమాత్రా నియమ మార్యె యొళ్ వనజముఖి. (కర్ణాటచ్ఛందోంబుధి). కందపద్యము ద్వితీయ చతుర్థ పాదాంతగణములకుబదులుగా నొక్కొక్కగురువును, చతుర్థపాదమందావగణమునకు బదులుగా నొక్క లఘువును బెట్టినచో నది యార్య యగును. ఆర్యప్రథమతృతీయ పాదములకుఁ బన్నెండేసిమాత్రలును, ద్వితీయ పాదమునకుఁ బదు నెనిమిది మాత్రలును, చతుర్థపాదమునకుఁ బది యేను మాత్రలునుండును.

1 ఆర్యాప్రథమార్ధమును బోలియే ద్వితీయార్ధముకూడ నుండిన నది గీతి యనియుఁ, ఆర్యాద్వితీయార్ధమును బోలి ప్రథమార్ధము కూడనుండిన నది యుపగీతియనియు, ఆర్యాప్రథమార్ధమునుబోలి ద్వితీయార్ధమును, ద్వితీయార్ధమునుబోలి ప్రథమార్ధము నుండినచో నది యుద్గీతి యనియు నర్థము. ఈలక్షణములు వృత్తరత్నాకరమునందలి లక్షణముల ననుసరించి యున్నవి. వృత్తరత్నాకరమం దార్యాగీతి యను నింకొకగీతి చెప్పఁబడినది. దానిలక్షణము:—ఆర్యాపూర్వార్ధం యది గురుణైకేనాధికేన నిధనే యుక్తమ్, ఇతర త్తద్వన్నిఖిలం దలం యదీయ ముదితేయమార్యాగీతిః. ఇది కంద పద్యలక్షణమునకు సరిపోవును. ఛందోఽంబుధిలో గీతిమాత్రము చెప్పఁబడి యున్నది. 2 ద-తత్క్రియఁ బశ్చార్ధమునందుఁ జెప్పఁగా నీ. వీనితో సాంస్కృతిక జాతులు సమాప్తము.

— తెనుఁగు జాతులు. [1] —

క. [2]వెలయుంగఁ దెనుఁగుబాసకుఁ
దల మయ్యెడు సీసములును దర్వోజలు గీ
తులు నక్కరలును ద్విపదలు
పొను పొందఁగ రేచఁ డిష్టమున నొనరించున్[3]. 10

— సీసములు. —

క. *ధాత్రిన్ గవిత్వతత్త్వము
పాత్రతఁ గడునొప్పు వెలయుఁ (ప్రాజ్ఞులచేతన్)
మాత్రోక్తి నష్టగణముల
మాత్రలు సీసముల కెల్ల మల్లియ రేచా![4] 11

క. [5]నలనగసలభరతలలో
పలనాలును మీఁద రెండు పద్మాప్తగణం

---

1 ఈశీర్షిక మాతృకలో లేదు. 2 చూ. అర్ణవ జాతాననె సం, పూర్ణతెయిం సకలవిషయ భాషాదిగళం, నిర్ణయమాగఱుపిదెనాం, కర్ణాటక భాషెయుందమం కేళ్ పేళ్వెం. (కర్ణాటకచ్ఛందోంబుధి.) 3 చ-లోఁదర్వోజలు నం, దుల షట్పదములు నక్కరములు ద్విపదలు రేచఁ డిష్టముగ నొనరించున్. ప - 4 - వ పాదము. బలురగడలు మంజరియును బలుమదుఁ గృతులన్. 4 క - ప - లలో, మాత్ర వను దశమ నవమ, ణ్మాత్రలు సీసముల కెల్ల మల్లియ రేచా. మఱియొకపాఠము. మాత్రోక్తి దశమ నవమ, ణ్మాత్రలు మాత్రలకు నెల్ల మల్లియ రేచా. 5 చ - నలనగసల భరతగణం, బులు గూడఁగ వానిపాదములు నొక్కెడలన్, గలయ నవాంబులు రెండున్, గలయన్ సీసము వెషంగుగా నిడవలయున్.

* సీసమునం దష్టవిధము లగుమాత్రాగణము లుండు నని యీపద్యము నుత్తరార్ధము భావము.

బులుగా నాలుగు పదములఁ
జెలు వగు నొకగీతితోడ సీసం బమరుక్. 12

క. నలనగసలభరతగణం
బులు నొడఁబడి వాని పాదముల నొక్కటి యై
కలయ[1] నహంబులు నట్లన
కలయ నొడంబడి పెనంగుఁగాఁ దమలోనన్. 13

వ. సీసంబు లన్నవి విషమసీసంబులు, సమసీసంబులు నన రెండు దెఱంగు లయ్యె. అందు,

విషమసీసం బెట్టి దనిన.

[2]ఊహా నేడు గణములుగను నొసర నగణ మొండెఁ ద
త్సాహచర్యమొండె గురుకసహితముగ నొనర్ప ను
త్సాహ మయ్యె నిదియునుం బ్రశస్తముగ నొనర్ప ను
ర్వ్యాహితోరుచరిత యాదియ విషమసీస మై చనుక్
బ్రాలు వళ్లు లీల నొలిని నిలిపి యా
గణమ కాని యొండుగణము లిడక
యభినుతార్థరచన యభినుతమై యుండఁ
జెప్ప విషమసీస మొప్పుఁ గృతుల. 14

---

1 దగలుగు. 2 ప-భో, ఊహానాఱు నినులగణము లొనరరగణ మొం దఁ ద, త్సాహచర్య మాదిగురువుసహితముగ నొనర్పను, త్సాహమయ్యె నిది విసం బ్రశస్తముగ రచింపను. (నాలుగవపాదము సమానము.) గీతము లేదు.

వ. మఱి సమసీసంబు లన్నవి అవకలిసీసంబు, ప్రాససీసంబు, అక్కిలిప్రాససీసంబు, వడిసీసంబు, అక్కిలివడిసీసంబు నా నేను దెఱంగు లయ్యె[1]. అందు,—

— అవకలిసీసము. —

పాదంబు నాలుగుపాదముల్ గాఁ జేసి[2]
మొదలిమూఁటికి లోకవిదిత మైన
యలయాఱు[3]గణములు వెలయ (నిర్)మూఁ డిడి
మూనుగాఁ దక్కినవానియందు
నగణముల్ రెం డిడి తగఁ గూడఁ బాదముల్
నాలుగు నిప్పాట నోలి సిలిపి
సమసీసములు చెప్పఁ డమరంగ రెంటికిఁ
బ్రాసముల్ వేఱుగాఁ జేసి యొనర
గీ. సలలితముగ నిట్లు విలసత్పదంబుల
రసిక మైనరచన లెసఁగి యుండఁ
గవిజనాశ్రయాంకుఁ డవకలిసీస మి
ప్పాటఁ జెప్పఁ బనిచెఁ[4] దేటపడఁగ[5]. 15

— ప్రాససీసము ; అక్కిలిప్రాససీసము. —

ప్రాసంబు నాలుగుపాదంబులందును
బన్నుగా నిడి పెఱపాదములను

---

1 ద-లో అంకిలి సీస మొక్కటి యధికముగాఁ జేర్కొనఁబడినది. 2 ద-పాదంబులుగఁ జను. 3 చ-డ-ద-నలనామ. 4 ద-దొడఁగె. 5 చ-ప్పాటఁ జెప్పెఁ గృతులఁ దేటపడఁగ.

ప్రాసంబు లిడక తత్పాదంబులం దెల్లఁ
బన్నుగా వళ్లు [1]పరఁగ నిలిపి
దేసి తెనుంగులఁ[2] దివ్యాని నొడువులఁ
దెల్లంబుగా నర్ధదృష్టి దెలుపు
ప్రాససీసము దీని పశ్చిమార్ధంబునఁ
బ్రాసంబు వేఱొక్క ప్రాసమైన
గీ. [3]శ్రీసమేతుఁ డైన జినపాద[4]పంకజా
వాసమధుకరుండు వాసవప్ర[5]
హాసభాసి[6] రేచఁ డనవద్యుఁ డక్కలి[7]
ప్రాససీస మనుచుఁ[8] బరఁగఁ జెప్పె. 16

— వడిసీసము; అక్కలివడిసీసము. —

వివిధచతుష్షష్టివిద్యల నజుఁ డని
వినుతనయోపాయవిమలబుద్ధి
నమరేంద్రగురుఁ డని యధికతేజంబున
నాదిత్యుఁ డని సుందరాంగయుక్తి
నంగజుఁ డని యాగి నంగాధిరా జని
యలవున నభిమన్యుఁ డని సమస్త
జనులు ముదంబున శ్రావకాభరణాంకు
సత్కవిఁ గవిజనాశ్రయు గుణాఢ్యుఁ

1 చ-పచెలపఱచి. 2 క-చ-దేసి తెనుంగున. 3 ఈగీతము పు-లో లేదు. 4 ద-శ్రీపాద. 5 క-వాసవపర. 6 చ-భాస. 7 ద-రేచఁ డనుచుండియుం డిట్లు. 8 చ-సీసములను. ద-సీసమరసి.

సీ. బొగడుచుండుదు రని యి ట్లపూర్వరచన
నలరఁ జెప్పిన వడిసీస మయ్యెఁ; దీని
పశ్చిమార్ధంబు వడి రెండు పాట నిలువ
నదియె యక్కిలి[1] వడిసీస మయ్యెఁ గృతుల.[2] 17

వృత్తంబునకు వలె వెలయు నాల్గడుగుల
వెనఁ బ్రాసములు నిల్పి విరతు లునుపఁ
బ్రాససీసం బగుఁ, బశ్చిమార్ధము నట్లు
భాసిల్ల నక్కిలిప్రాససీస
మమరు; ముఁకా గ్రైకొన్నయతి పాదముం జెల్ల
నడరిన వడిసీస మనఁగఁ బరఁగు,
నర్ధమర్ధమునకు యతులు వేఱైచనఁ
జెప్ప నక్కిలివడిసీస మయ్యెఁ;
గీ. నవకలికి నిట్లు ప్రాసంబు లతిశయిల్లు,
యతులు ప్రాసంబు లిష్టసంగతుల నడవ
నదియె సమసీస మలరును; దుదను గీతి[3]
పరఁగ విషమసీసం బగు భానుతేజ![4] 18

---

1 ద-యక్కిలి. 2 ద-లో నీపద్యము పిదప—సీసము రెండుగణంబులఁ, బ్రాసంబై మఱియు నిధివిరామం బైనన్, భాసిల్లు దీనిఁబోఁదను, జేసిననియమములచేత సీసము లగుస్త్రాసన్. అను పద్యమున్నది. 3 ద-నదియె సమసీస ముత్సాహశుదను గీతి. 4 స-యును విషమసీస మిఁక విను ముత్తమగుణ. ఈపద్యము పిదప, ప-లో "శుక్రమూనఁ బ్రాససీసము, అక్కిలిప్రాససీసము, వడిసీసము, అక్కిలివడిసీసము, అవకలిసీసము, సమసీసము అనఁగా నాఱు తెఱంగు లొప్పు" ననియుఁ, బిదప "ఊహా నా అునినుల గణము లొనర" ఇత్యాది పద్యమును గలవు.

— తరువోజ. —

[1]సలనామగణము లినగణంబుతోడ
నాలుగుగాఁ జేసి నాటించి యిట్లు
కలయంగ నెనిమిది గణములై రెండు
గణములతుద యతిగా నిల్పి యమర
వెలయంగఁ బాదముల్ విరచింప వల్లు
వేర్వేఱ నిప్పాట విదితమైయుండ
సలలితగతిఁ గృతి చనఁ జెప్పఁ డనియె
జానుగాఁ గవిజనాశ్రయుఁడు తర్వోజ. 19

— గీతులు. —

వ. మఱి గీతు లన్నవి విషమగీతులు, సమగీతులు నన రెండు తెఱంగు లయ్యె. [2]అందు విషమగీతులు ఎత్తుగీతి, ప్రగీతి, మేలన[3]గీతి యనం బరఁగె. అందు,

— ఎత్తుగీతి. —

[4]శ్రీదయితాధిపా న
యోదయ నల నన్నత

1 ద-లో "సీ. నలనామషట్క మినగణద్వయంబుతో నాలుగుగాఁ జేసి నాటి యిట్లు। కలయంగ నెనిమిదిగణము లయ్యెను రెండు గణములతుద యతిగాఁగ నమర। వెలయంగఁ బాదముల్ విరచించి వల్లు వేర్వేఱ నిప్పాటను విదితముగను। సలలితగతిఁ గృతి చనఁ జెప్పఁ డెనియెను జానుగాఁ గవిజనాశ్రయుఁడు దనర." ఇది సీసపద్యలక్షణముగాని తర్వోజలక్షణము గాదు. 2 "అందు విషమగీతులు వైతండికంబు లనం బరఁగె" నని కొన్నిప్రతులలో నున్నది. 3 ద-మెలకగీతి. 4 లక్షణ మస్పష్టము. ఒక యింద్రగణము రెండు సూర్యగణములుచేరి యొకపాదమని లక్ష్యము తెలుపుచున్నది. ప్రాసమున్నది.

యోదిత మైన నెత్తు
గీదియ యొప్పుఁ గృతుల.[1] 20

— ప్రగీతి. —

[2]మూఁడు సేసినగణములు[3] రెండు నలములు
మూఁ డినగణములును మొగి నహంబు
పోఁడి గాఁగ నర్ధమున కగుమీఁద ని
[4]ల్లుండఁ జెప్పవలయు నొగిఁ బ్రగీతి. 21

— మేలనగీతి. —

[5]ఒనర నేడ నైన[6]గణము లొప్పఁ బెరసి యుండ
ఘనతరముగ వల్లు నిట్లు గలసియుండ నిలిపి

యతి లేదు. సురనాథుమీఁద సూరు లిరువురు రెంట విరతి, ధరణిఁ బ్రాసంబు దనరు నెత్తుగీతియందు.—అప్పకవీయము (వావిళ్లవారిప్రతి) ఇందు నాల్గవపాదమున గణభంగ మున్నది. రెండవపాదమందు యతి లేదు.

1 క-గీతి యయ్యెఁ గృతులందు. 2 ఈలక్షణ మాటవెలఁదికిని జెల్లును, గాని యందుఁ బ్రాసము లేదు. 2, 4 పాదముల చివర నగణము నుండవచ్చును. దీనినే యప్పకవి పవడగీతి యని వాడెను 3 సేసి + ఇనగణములు. 4 ప్రాసము విచారణీయము. మూఁడు, పోఁడి శబ్దములు పూర్ణానుస్వారమధ్యములుగా గ్రహించినచోఁ బ్రాసము సరిపోవును. 5 క-డ-లలో మాత్రమున్నది. క-లో 2, 3 పాదములు- ఘనతరంబు గాఁగ నిట్లు గలసియుండ నిలిపి। వినుత మేలగీతి విస్తరంబు గాఁగ (రెండవపాదమం దొకగణము

వినుతమేలనమనఁగీతి విస్తరంబుగాఁగ
జననుతుండు చెప్పె వరవిశాలకీర్తియుతుఁడు. 22

— [1] ఆటవెలఁది ; తేటగీతి. —

ఇనగణత్రయంబు నింద్రద్వయంబును
హంసపంచకంబు నాటవెలఁది;
సూర్యుఁ డొకనిమీఁద సురరాజు లిద్దఱు
దినకరద్వయంబు తేటగీతి. 23

— అక్కరలు. —

క. [2] వినుతద్విత్రిచతుర్గురు
జనితగణంబులు రవీంద్రచంద్రాఖ్యము లై
చను నక్కరజాతుల కె
ల్లను, నాదిను(లఘువు) మొదల లఘు విడనలయున్.

లోపించినది.) డ-1వ పాదము. ఒనర నయినగణము లొప్పఁ బేరసియుండ. (ఒకగణము లోపించినది). 6 ఏడు + అ = ఏడ. ఇనగణములు = ఇనసంబంధ గణములు. హగణ మైనఁ జాలు నగణమైనఁ జాలు హగణ I నగణములును రెండు గలసి నాటియంఘ్రి కేడు! తగినవిరతి నాలుగింటఁ దనరఁ బ్రాస మొదవ! మిగుల మెఱయుచుండుఁ గృతులఁ గమలనాఖ్యగీతి. (అప్పకవీయము.) నాల్గవపాదమందు యతిభంగ మగుటచేఁ గవియభిప్రాయము "మేలనాఖ్యగీత" యని యైనఁ గావచ్చును.

1 దీనికి ముందు ద-లో "అందు సమగీతులలక్షణంబు లెఱింగించెద" నని యున్నది. 2 రెండు గురువులతోఁ బ్రస్తరించినచో నాలుగు గణములును, మూఁడుగురువులతోఁ బ్రస్తరించినయెడల నెనిమిదిగణములును, నాలుగు గురువులతోఁ బ్రస్తరించినఁ బదియాఱుగణములను బుట్టును. వీనిలో మొదటి

వ. అవి మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర లనునేను తెలుఁగు లయ్యె. అందు,

— 1 మహాక్కరము. —

[2]అమరఁ బ్రావళ్లు రెండునాఁ జెలఁగి నా
ల్గగువోట విరతి యాదిత్యుమీఁద
సమరపత్రి రెండు మూఁడు నాల్గైన నా
ఱగుతావులను నిల్పి సొబగుమీఱ

రెండేసి గణములు విడిచి, తక్కినగణములలో నాలవి లగు నున్నగణముల యాటవి మఱిమొదలగు విడిన రెండుసూర్యగణములు, నాలుగింద్రగణములుఁ, బదునాలుగు చంద్రగణములు నైనవి. ఈగణములే యక్కరలయందు వచ్చును. విడిచిపెట్టిన యాఱుగణములు, కలిపికొనినచోఁ గర్ణాటచ్ఛందోనుసారముగ నాలుగుబ్రహ్మగణములు, తొమ్మిదివిష్ణుగణములుఁ, బదియాఱు రుద్రగణములు నగును. చూ:—ఎనదుం మూఱుం నాల్క్రం, గురువిం ప్రస్తరిస లంబునిధి గళ నరణీ,త్వరగణ మొగెదు మవక్కం, సరసిజభవ విష్ణు రుద్ర సంజ్ఞె కళిదక్కం. కగపురవాంత్యమాగె గురువాగిరె ముదుగవిసవో నసా, గిరె లఘుముగ్మమాక్రమదె ముంతెయుం కడెవత్తు విప్పిరొళ్, బరెలఘుపొం దె; పింతెలఘు; ముంతెసమం; మొదలిం తగుళ్దుదం, కరుణావశేక్షణే! గణ మనింతిదు సర్వలఘుత్వమప్పినం. (కర్ణాటచ్ఛందోంబుధి).

1 దీనికి ముందు వ - లోఁ జంద్ర సూర్యేంద్రగణవివరణ మున్నది. వ-ప్రతి యింతటితో సరి. 2 ఈపద్యము ద-లో మాత్ర మున్నది. ఈగణ నియమము కన్నడములోని పిరి (పెద్ద) యక్కరగణనియమమునకుఁ జేరియున్నది చూ. మొదలొళజగణం బుంటదె బక్కుత్తమెయ్దుగణంగళె విష్ణువక్కరం। కుడియె రెంబ తాణవాళెల్లియుం కందర్పరిపుగణం నెలసినిలక్కరె। పడవొళెరెడెంబసంఖ్యెయొళొందలొళజగణం సమవాయమప్పవక్కరం।సడమళెందునిభానవే! కర్మ్యవినిష్టదిసరిదు పిరియక్కరం (కర్ణాటచ్ఛందోంబుధి).

సమరఁ జేయుచుఁ జంద్రు నేడగుచోట
నడికిన యేఁహుగణములలోనఁ
గ్రమము తప్పక యుప్పాటఁ బెద్దయ
క్కర మొప్పఁ గవిజనాశ్రయుఁడు సెప్పె. 25

— మధ్యాక్కరము. —

[1]సురరాజు సురరాజుఁ గూడి
సూర్యుతో నొడఁబడి మఱియుఁ
గరమొప్ప నిప్పాట నాలు
గణములు మధ్యాక్కరంబు
విరచింపఁ బంపెఁ బ్రావళ్లు
వెలయఁ గవిజనాశ్రయుండు
సురుచిరముగను సుశబ్ద
శోభితం బగునట్లు గాఁగ. 26

— మధురాక్కరము. —

[2]రవి దివిజరాజ [3]గీర్వాణరాజ దేవాధిదేవ
కువలయప్రియు లిప్పాటఁ గూడ నేనుగణములు
నవిరళముగఁ[4] బ్రావడి మధురాక్కరంబు ధరలోనఁ
గవిజనాశ్రయుం డెఱిఁగించెఁ గవుల కింపుజనియింప. 27

1 చ-డ-లలో నాల్గవపాదము లేదు. 2 క-చ-డ-ద-లలో నున్నది. 3 న-రవియు దివిరాజు. 4 ద-నవిరతముగ. గణనియమమున మధ్యాక్కర కన్నడములో దొరె (సమాన) యక్కరమునకును, మధురాక్కర నడువ(మధ్య)ణక్కరమునకును జేరియున్నవి. వానిలక్షణములు. సర

— అంతరాక్కరము. —

[1]ఇన సురేంద్ర చంద్రంబు లిప్పాట వచ్చి
పొనరి యుండఁగఁ బ్రౌవళ్లు పూర్వభంగి
న నగణంబులు నాలుగింటం బెనంగ
ననుపమానాంతరాక్కర మయ్యె రేచ. 28

— అల్పాక్కరము. —

[2]ఇంద్రుండు మఱియొక్కయింద్రుఁ గూడి
చంద్రుతోఁ నోడఁబడి చనిన సత్క[3]
వీంద్రు లల్పాక్కరం బిది యందురు[4]
చంద్రాస్య! కవిజనాశ్రయకవీంద్రా![5] 29

సిజోదరగణ మెరడ జనుమల్లి నెరెదిక్కె మత్తం। సరసిజోదరగణ మెరడ జనుమక్కె గణముమాఱక్కుం। సరసిజలోచనె! దొరెవెత్తగణదిం దొరెవెత్తెసెరిం। దొరెయాగి సందుదు దొరెయక్కర మదనజిన్నుదీ తెఱదిం. జలజసంభవగణమక్కె మొదలొళే నడువెమూఱుం। జలరుహోదరగణమక్కె కామాంతకగణమక్కుం। తిలకదంతిరె తలెయొళేబందిక్కె కామబాణా। వళియపాంగెద్దొ గణమక్కె నడువణక్కరకె సఖీ! (కర్ణాటకచ్ఛందోంబుధి.)

1 ప్రథమపాదమందు యతి విచార్యము. ఇది కన్నడమం దెడె (అంతరము)యక్కరమం జేరి యున్నది - వనజసంభవగణమక్కె మొదలొళత్తల్। వనరుహోదరగణయుగళమదక్కె రుద్రనదఅంత్యదొళ్ బందిక్కె నాల్కెగణ। వినితె, వనితె! కేళ్ ఎడెయక్కరక్కినుం. (క. ఛం) 2 స- ఇంద్రుఁడు మఱియొక్కయింద్రుతోడఁ। జంద్రుతోఁ గూడఁగాఁ జనుసత్క. 3 ద-చనినస్యం గ. 4 ద - బిది యనిరి. 5 ఈలక్షణము కన్నడములో కిఱి (చిన్న) యక్కర లక్షణముం బోలియున్నది. పాడెయలిర్బరుం మొదలొళిక్కె। జడెయ శంకరనొర్బం తుదియొళిక్కె। మడది! కేళ్ మూఱు[illegible]మొసదిక్కె। గడ, కిఱియక్కరక్కిద లక్షణం. (క. ఛం.)

— ద్విపద. —

ఇంద్రగణములు మూఁడినగణం బొకటి
చంద్రాస్య! ద్విపదకుఁ జనుఁ జెప్ప రేచ![1] 30

— త్రిపద. —

[2]త్రిదశేంద్రు లాఱగు పదియగు నెడనర్క
గదియ రెంటను మూఁటను
నడుకుడుఁ ద్రిపదకు నమరు. 31

— చౌపద. —

నలగా భసలను నాల్గిటిలోనఁ[3]
వలసిన నాలుగు[4] వడిగాఁ బూనఁ
వెలయ గణద్వయవిశ్రమ మైనఁ[5]
అలవడుఁ జౌపద కన్వితమైనన్.[6] 32

---

1 ద-కృతుల. 2 ఇది కన్నడలక్షణమును బోలియున్నది. బిసరుహా
దృవగణం రసదశస్థానదొళ్ । బిసరుహ నేత్రే! గణమె బరుక్కులిదవు। బిసరుహ
నేత్రే! త్రిపదిగే. (క. ఛం) 3 ద-నలగాభజసల నైదిటిలోనన్. 4 త్రిగణము-
అని పాఠాంతరము. 5 చ-డ-లలో వలసిన త్రిగణము వడిహాగణానన్, వె
లయ గుణాధ్వనివిశ్రుత మైనన్. 6 ద-చౌపద కాఖ్య యెసంగున్. చౌపదతరు
వాత ద-ప్రతిలో రగడలు,మంజరి,ఉదాహరణము, గీతము వీనికిలక్షణములు,
లక్ష్యములు చెప్పఁబడినవి. ఇవి తఱచుగా విష్ణుపరముగా నుండుటచేఁ బ్రక్షి
ప్తములుగాఁ నెంచఁదగియున్నవి. ఈపద్యములు షట్పదలక్షణము తరువాత
క-ప్రతిలోఁగూడఁ గన్పట్టుచున్నవి. కన్నడచౌపది లక్షణము, మదనన
తందెయాముం । దొదవిద శంకరనొళ్ । పుదిదిరిసందుదునో । ఢిగు, సతి!
చౌపదిగె. (క. ఛం).

— 1షట్పదము. —

2త్రిదశేంద్రగణములు వెలయ (నిర్) నూఁడిడి
కవియు సంత్యంబునఁ జంద్రుఁ గూర్చి
3తుది యిట్లుగా మదిఁ జె(ప్పినదియ) ష
ట్పద మగు మల్లియ రేచ(నాఖ్య). 33

గద్యము. 4ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైనకవిజనాశ్రయం బనుఛందంబునందు జాత్యధికారము.

---

1 కొందఱు లాక్షణికులు షట్పదపాదమునకుఁ ద్విప్రాసము విధించిరి. యతి యెందును లేదు. 2 చ-డ-లలో మాత్ర మున్నది. కన్నడములో నాలువిధముల షట్పదములున్నవి. వాని సామాన్యలక్షణము. లో లువమాత్రె యషట్పది। గాతా అదినాగో సమల్లి యుంటే నియమం। మూఱుకొ్రందు తదర్థం। పేళిశం కడెసాయు శెల్లయి తెలినకుర్గం. 3 తుది యిట్లుగా మదిఁ జెప్పుటయును షట్పద యగు మల్లియ రచన వినవే. (అని మాతృక) 4 డ - లో మాత్ర మున్నది.

శ్రీరస్తు.

కవిజనాశ్రయము

షట్ప్రత్యయాధికారము.

క. శ్రీనారీప్రియకరుఁ డఖి
లానందకరుఁడు[1] కవిజనాశ్రయుఁడు ధరి
త్రీనుతుఁడు సమస్తకళా
నూనుఁడు షట్ప్రత్యయంబు లొగి నెఱిఁగించున్.[2] 1

క. క్రమమునఁ బ్రస్తారము న
ష్టము నుద్దిష్టమును వృత్తసంఖ్య యనంగా
నమరు లగక్రియ యన న
ధ్వము నన షట్ప్రత్యయములు దనరుఁ గృతులఁ. 2

క. ఇడి గురువుక్రింద లఘు న
క్కడ సదృశము సేసి పిఱుఁదఁ గదిసినగురువుం
దిడఁ బ్రస్తారము; రెం డిడి
మడుప నగును వృత్తసంఖ్య మల్లియరేచా! 3

---

1 ద–శ్రీనారీప్రియుఁ డఖిలబుధానందకరుఁడు. 2 ద–[illegible]గఁ జెప్పున్. ద–ప్రతి యింతటితో సరి.

క. [1]ధరవృత్తసంఖ్యలో సవ
మురముం జేసినను గూడు మొక్కడ లఘువుల్[2]
గురువులు సమవిషయంబులు
విరచింపఁగఁ జెడిసయట్టివృత్తము వచ్చున్. 4

క. [3]ఒక్కటి మొదలిడి మడుపుచు
నక్కడఁ దుదదాఁక లఘువులందలి లెక్కల్
లెక్కించి కూడఁ బదపడి
యొక్కటి మఱి యందుఁ గూడ నుద్దిష్ట మగున్. 5

క. తరతరమ దొంతివృత్తా
క్షరములు లెక్కాదికంబుగా నిల్పి యధోఽ
క్షరము లుపర్యక్షరములు
పరువడిఁ గూడుచు నుపాంతపర్యంతముగాన్. 6

క. కలయ నుపాంతాధోఽక్షర
ము లుపాంతములందు నిల్పి మునుగూడిన నొ
క్క లగక్రియ (తత్పిండిత)
మలవడ సద్వృత్తసంఖ్య మల్లియ రేచా![4] 7

---

1 క-వృత్తసంఖ్యార్ధమున్ గుదివిషమమైన । గురువు లిడుచును నొక్కటి గూర్చి మఱియు । దళముచేయుచు సమసంఖ్య దగఁగ లఘువు । పనర నిడినను నష్టవృత్తంబు వచ్చు. 2 ఈపాదము సమన్వయముగా లేదు. 3 డ-లో నున్నది. క-ఆది రెండిడిమడుపుచు నలగ గురువు ' లున్ననొక్కటి దరపుచు నన్ని యక్కరముల నీరీతిమడుపంగఁ గ్రమముతోడఁ, దెలిసి సుకవులు దీని నుద్దిష్ట మంద్రు. 4 క-లో "నొక్కలగక్రియ" యనునంత వఱకు మాత్రమే యున్నది.

క. అగు నర్ధ మేకరహిత
ద్విగుణితసంఖ్యాంగుళీకృతివ్యాపక మి
ద్ధగుణాఢ్య! కవిజనాశ్రయ!
జగజ్జనాధార! ధీర! చారుచరిత్రా! 8

[1]గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైనకవిజనాశ్రయం బనుఛందంబునందు షట్ప్రత్యయాధికారము.

---

1 మూలములో లేదు.

శ్రీరస్తు.

కవిజనాశ్రయము

1 దోషాధికారము.

క. శ్రీశితవక్షుఁడు విద్యా
శ్రీశితముఖుఁ డఖిలజనవిశేషితకీర్తి
శ్రీశితభువనుఁడు సుకవిజ
నాశ్రయుఁ డెఱిఁగించుఁ గృతుల నగుదోషంబుల్. 1

క. [2] గూపితపునరుక్తి వ్య
ర్థా పార్థ విసంధి సంశయ చ్ఛందోభం
గాపక్రమ యతిభంగ వి
రూపోక్త్యపశబ్దములు విరోధము కృతులన్. 2

---

1 క-చ-డ-లలో నున్నది. ఈయధికారము ఛందశ్శాస్త్రమునకు సంబంధించినది కాక పోయినను, ప్రక్షిప్త మనుటకుఁ దగిన యితరకారణములు కనఁబడకుంటచే నీగ్రంథములోని భాగముగా గ్రహింపఁబడినది.

2 చూ. 1 యతిభంగ మర్థశూన్యం । సతతవిరుద్ధార్థ ముక్తపునరుక్తార్థం । చ్యుతయథాసంఖ్యం వ్యవహితమచ్ఛాదం విసంధికం నేయార్థం. 2 ఆగమ సమయ న్యాయవి। భాగకళాకాల లోకదేశవిరుద్ధం। భోగివిషం బోల్ప్రాణ। త్యాగమనాగినుగు మమఃశకృతివిధు గినితుం. (కర్ణాటకవిరాజమార్గము.)

క. అని యిట్లు దశవిధము లగు
మునిమతమునఁ గావ్యదోషములు; వాని నెఱుం
గనివాఁ డెప్పాట నెఱుం
గు నుదాత్తకృతిప్రసంగగుణదోషములన్. 3

క. మును సెప్పినశబ్దమె చె
ప్పనేని కొఱ లేక శబ్దపునరుక్తి యగున్;
మును చెప్పినయర్థమె చె
ప్పనేని కొఱ లేక యర్థపునరుక్తి యగున్. 4

క. దినకరుఁ డని మఱి దినకరుఁ
డనఁగా శబ్దపునరుక్తి యనఁ జనుఁ గృతులన్;
దినకరుఁ డని యాదిత్యుం
డనఁగా నర్థపునరుక్తి యనిరి కవీంద్రుల్. 5

క. [1]అయనయసమేత ! కమనీ
యయశా! పునరుక్తి యయ్యు నమరుఁ బదావృ
త్తియు మఱి వీప్సాభీక్ష్ణ
క్రియాసమభిహార మైనక్రియలన్ గృతులన్. 6

క. విను వసతి వసతి దప్పక
వన మనఁగా వీప్స, వచ్చి వచ్చి చనుం డా

(1) చూ:-దూరాభీక్ష్ణవీప్సా। దారానుకృతిక్రియాసమభిహారంసమా। హారతరచాపళాదిగె। సారం బుధరిం పదక్కె యుగళోచ్చరణం.(కర్ణాటకశబ్దమణిదర్పణము)

ననఁగను నభీక్ష్ణ, మి మ్మి
ష్మనఁగాఁ గృతులన్ గ్రియాసమభిహార మగున్. 7

క. తనసత్యము తనశౌచము
తనశౌర్యము తనవిశిష్టదానము చతురా
ననునకుఁ బొగడఁగ మిక్కిలి
యని యాక్రియఁ జెప్పినది పదావృత్తి యగున్. 8

క. మొదలిక్రియతోఁ నమర్చక
విదితవిరుద్ధార్థయుక్తి విపరీతం బై
తుదఁ గ్రియఁ గాఁ జెప్పిన వ్య
ర్థదోష మని రఖిలకావ్యతత్త్వవిధిజ్ఞుల్. 9

క. [1]పొడిచి యొడువంగఁ బగఱను
గడుఁ గరుణాపరుఁడ వీవు కావున నీ క
గ్గెడువారు లేరు పగ ఱె
క్కుడ వని యిప్పాటఁ జెప్పఁగా వ్యర్థ మగున్.. 10

క. దినకరుఁడును హిమకరుఁడును
మనసిజుఁడును బోల్ప నీసమానులు సత్కాం
తి నుదాత్తతేజమున సొబ
గున ననిన నపక్రమం బగున్ వ్యుత్క్రమ మై. 11

---

1 చూ: అరినృపబలమంగెల్దర్ । పరాక్రమక్రమదె శౌర్యమం ప్రకటిసునీం । నరమహితా వినగే నహి । తరు మొళగే సతత పరహితాచార పరా. (కవిరాజమార్గము.)

క. వినుతచ్ఛందంబునఁ జె
ప్పినయెడ నిలుపక కడలను దప్పి నిలుచుచోఁ
ప్పునఁ జెప్పిన నది యతిభం
గనామదోష మగుఁ గృతి జగజ్జనవినుతా! 12

క. వెలయంగ లక్ష్యలక్షణ
ముల సిద్ధము లైనశబ్దములు గాని కుసం
ధులు మొదలైనవిగా పో
క్తు లెల్ల నపశబ్దనామదోషము లయ్యెన్. 13

క. పరఁగ నికారోపరిత
[1] త్స్వరమ యికారంబుతోఁడ సదృశముగా నె
వ్వరియి ల్లిది యి ట్లన కె
వ్వరి దిల్లి ట్లనఁ గుసంధివర్గం బయ్యెన్. 14

క. స్వరగణము కూడి కృతిఁ ద
త్స్వర మైనన కార మొంది ప్రాప్తై[2] చనఁగా
[3] దొర వీవు నజుఁడు ననకయ
దొర వీవు న్నజుఁడు ననిన దుస్సంధి యగున్. 15

క. తనకడకు వలచి యేఁ బో
[4]యిన నొల్లం డొల్లఁ డింక నే నాతనిఁ గా

---

1 క - త్వరమయికారంబుతో ధ్రువం బమరఁగ నె. 2 క-ప్రాప్తై. క-దొర యీమనుజుం డనకయ, దొర యీమనుజుండు అనిన దుస్సంధి యగున్. 4 క-యిననొల్లనఁ డొల్లఁ డింక.

మిని! గనయు నేమి నోఁచితి
నన విరహిణి కమరు నీక్రియఁ[1] వ్యర్థంబై. 16

క. వన మిదియె కంటె తోడ్పడు
మన వన మని యొండు రెండు మడుఁగులు గాఁ జె
ప్ప నపార్థదోష మగు; నది
చను మత్తోన్మత్త బాలచరితములందుఁ.[2] 17

క. తలరమి నీతో మేరువు
అలవి యగుం గాక యొరులు అలవి యె వర ఉ
జ్జ్వల తేజ యనఁగ సాధిం
గలయనినోడువులు విసంధికము లనఁ బరఁగుఁ. 18

క. ప్రియమున నే నిన్ను మనః
ప్రియుపాలికిఁ బుచ్చఁ బోయి బింబాధర! పా
డియె. యిట్లు చేయ నని సం
శయార్థముగఁ జెప్పఁ గృతుల సంశయ మయ్యెఁ. 19

క. భూభాగనభోభాగది
శాభాగప్రవర్తికీర్తి సత్కృతికృతిచ్ఛం
దోభంగ మిట్లుగా ఛం
దోభంగం బన్నప్రధానదోషం బయ్యెఁ. 20

1 క-నీక్రియలు. 2 చూ. స్థిర మర్థశూన్య మెంబుదు, దురుక్తమిద
నింతు పేళ్దొడెల్లంపీనం, మరుళుం మదిరాపరవశ, శరీరమం పేళ్గు మతివ
నావం పేళ్గుం. (కవిరాజమార్గము.)

క. ¹నోడువులకు సంధి నెగ్గులు
²వోడమిన శ్రుతి దుష్ట మయ్యె; భూతలమున ని
చ్చెడునెడ నినుమడి సిరి యనఁ,
³బడు నీజో డనినఁ జుట్టుప్రా వగుఁ గృతులన్⁴. 21

క. తుద వేఱు సేసి మఱి చ
క్రొఁదనపుఁ దెనుఁగున నమర్చి కల వంబుజముల్
పదియు ననక కల వంబుజ
పది యని కృతిఁ జెప్ప వైరిపద మనఁ బరఁగున్.⁵ 22

క. ⁶వెలయఁగఁ ⁷(జెఱాకు) విలు గొని
⁸యలరమ్ములు చేతఁ బట్టి యంగజుఁడు విరా
హుల నేయు నేర్పుకడిమిన్
దొల మెలయఁగ ననినఁ గాకుదోషం బయ్యెన్. 23

---

1 చ-నుడువు లకు సంధి నెగ్గులు. 2 ప-పొడమిన నతిదుష్ట మయ్యె. 3 చ-బడునిచ్చోటులను. 4 ఈపద్యముతరువాత చ-లో, ఇందు కుజాహరణము. అవనిపుండు పుట్టె నమరకుజము భంగి, బుధులు గురులు నమల బుద్ధిఁ దలఁప, నిచ్చు నష్టసుతుల నితనికి శ్రీవాసు, డేవుఁ డనినఁ జుట్టుప్రాపకృతుల- అని యున్నది. 5 చ-వైరివర్గం బరయున్. వైరిపదమునకుఁ గన్నడమున దరిసమాసమని పేరు. "పదవిధిళన్నడకంస,క్రొదక్రొమిల్లాద్యరిఁదె సందుపవజెది, రుప్పదుబిరుదావళియో ళ్పే,ళ్ప్వదుపెఱవల్లో ళాగదిదు విరుద్ధసమాసం." (శబ్దమణిదర్పణము.) 6 ద-వెలసినచెఱాకువిలుగొని, యలవడఁ ద్రిప్పుచును వచ్చె నంగజుఁడును విరహుల నేయ ననినఁ గలిమిన్, దొల మెలయఁగ ననినఁ గాకుదోషములయ్యెన్. 7 మూలములో జిగురాకని యున్నది గాని యది పొరపాటు. 8 క-యలమరు ద్రిప్పుచును వచ్చి యంగజుఁడు విరా, హుల నేయు నమలికలమని, దొలమిగులఁగ ననినఁ గాకుదోషం బయ్యెన్.

క. ఈతఁడు "నృపస్య నగరం
యాతి" యనం జనిన సుప్తిజంతంబులు, "కృ
త్వా తీర్త్వా జిత్వా" యన
బ్రాఁతిగ నీక్రియలు చొరవు [1]భాషాకృతులన్. 24

క. వితతసుకవివాక్యం బవ
గతమై 'కవయో వదంతి కావ్యం' బని స
త్కృతి నీక్రియఁ బెట్టించిన
నతిశయమై యుండు సుప్తిజంతం బయ్యెన్. 25

క. ఇవి మొదలగునోడువు లనే
కవిధగ్రామ్యోక్తు లెన్ని కల వన్నియు స
త్కవు లపశబ్దము లని త
త్కవితల మెచ్చరు కవీంద్రకల్పమహీజా! 26

క. శ్రీదేవీపతిరేచఁడు
గాదిలియై చనఁగ దేశకాలకళాలో
కాదివిరోధస్థితుల స
మాదరమునఁ దెలియఁ జెప్పు నఖిలజనులకున్. 27

క. కలహంసలు క్రొమ్మామిడి
తలిరులలోఁ గోకిలాళి తామరవిరిపు
వ్వులలో నాడెడు ననుయు
క్తులు దేశవిరోధనామదోషము లయ్యెన్. 28

---

1 ఇచ్చట భాష యనఁగా సంస్కృతముకంటె భిన్న మయినదేశ భాష. ఈశబ్ద మీయర్థమం దుత్తరదేశమందు వ్యవహరింపఁబడుచున్నది.

క. [1]చినికెడుఁ బురినెమిళులు ముద
మునఁ బాడెడు నింద్రగోపములు పాఱెడు నా
మనికాల మయ్యె నిలఁగో[2]
ననఁ గాలవిరోధదోష మనిరి కవీంద్రుల్. 29

క. అసమగజము లందలములు[3]
గొసమాత్రకు దెచ్చు నట్టిగుఱ్ఱంబుల నం
కుస మిడక యెక్కు ననఁగా
హాసనీయకళావిరోధ మనిరి కవీంద్రుల్. 30

క. విను కరహీనుఁడు తగ వ్రా
సినపత్త్రము తెచ్చి యొక్క చెవిటి వినఁగ బో
రనఁ జదివె మూఁగ సభలో
నన లోకవిరోధదోష మనిరి కవీంద్రుల్. 31

క. [4]ఘనదండకాష్ఠకృష్ణా
జినములు సొగయింప నొక్క జినముని చనుదెం
చె ననఁగ సమయవిరోధం
బని కవులకుఁ జెప్పుఁ గవిజనాశ్రయుఁ డొనరన్. 32

---

1 చ-చినికెడుభువి. 2 డ-మనికాలమయ్యెఁ బో మ్మిట్లన. 3 చ-అసమగజంబుల దవ్వల. డ-అసమగజంబులు పూన్పలు. 4 చ-యీ లేదు. చూ-అమరఁగఁ బులితోలును మ, స్తమునం బలుజడలు దాల్చి సొగసుఁ డొప్పెన్, హిమకరశేఖరుగుడి నన, సమయవిరుద్ధార్థమగుచుఁ జను సత్కృతులన్. (కావ్యాలంకారచూడామణి)

క. [1]జననుతధర్మ మహింసయ
యనుమతమున వితతముగ గజాసురుఁ బాపం
బని చంపఁ డయ్యె నీశ్వరుఁ
డన నిది యాగమవిరోధ మనిరి కవీంద్రుల్. 33

క. అని యిట్టివి దశదోషము
లనఁ జనుఁ గృతి నివియ వెండి యతిశయతరమై[2]
చనుఁ గొన్ని యెడల ధీరుల
మన మలరఁగఁ జెప్పి రేని మల్లియరేచా! 34

క. జయదేవాదిచ్ఛందో
నయమున సంక్షేపరూపునం జెలువుగ మ
ల్లియరేచన సుకవిజనా
శ్రయుఁ డీఛందంబుఁ జెప్పె జనులకుఁ [3]దెలియన్. 35

[4]గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహమధుకరాయమాన కవిజనాశ్రయశ్రావకాభరణాంక[5]విరచితం బైన కవిజనాశ్రయచ్ఛందంబునందు దోషాధికారము.[6]

---

1 చ-లో లేదు. 2 చ-అనునీదశవిధదోషము, లనఁ గృతులం దివియ వెండి యతిశయకరమై. 3 క-నొనరన్. 4 డ-లో లేదు. దీనికిఁబూర్వము చ-లో నీక్రిందిపద్య మున్నది. సకలమహీజనంబులకుసంతసమయ్యెడు సౌఖ్యసంపదల్, సకలధరాధినాథులు నిజస్థితి దప్పక భూమి నేలఁగా, సకలకవీశ్వరుల్ పొగడఁ జంద్రుఁడు సూర్యుఁడు గల్గునంతకున్, సకలనరిత్రిలో వెలసె ఛందము తద్ద వెలుంగుచుండెడున్. 5 చ-శ్రావకాభరణ. 6 సమస్తాధికారమని పాఠాంతరము.

* ప్రక్షిప్తపద్యములు.

క. [1]శ్రీవల్లభు యతిగణసం
సే(వితపా)దారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం
దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

పఙ్క్తిచ్ఛందంబునందు :—

మనోరమావృత్తము.

నరజగంబులన్ మనోరమన్
బరఁగు పద్యతిం బఠింప నో. 1

మణిరంగవృత్తము.

సప్రసాదరసాగము లొందున్
దీప్రబాణయతిన్ మణిరంగన్. 2

పంచకమలావృత్తము.

పంచకమలాఖ్యన్ భయసల్గం
బంచితముగా షడ్యతిఁ జెందున్. 3

---

* 25 వ పద్యము క-లో నున్నది. 14 వ పద్యము చ-లో నున్నవి. తక్కినవన్నియు ఖ-లో నున్నవి. 1 ఈపద్యము విష్ణుపరముగా నుండుట చేతను గొంచెము మార్పుతో ఛందోదర్పణములో నుండుటచేతను ప్రక్షిప్తము. 1 మొదలు 26 పద్యములలో యతిస్థానము చెప్పఁబడినది. ఈభాగమున్న లక్రిందఁ బుస్తకములోని పద్యములలో యతిస్థానములు చెప్పఁబడలేదు. చెప్పకుండుటయే కవిమత మైనట్లు తోఁచుచున్నది. కావున నివి ప్రక్షిప్తములు. 27 వ పద్యములో శివసంబోధన ముండుటచేఁ బ్రక్షిప్తము. 28 వ పద్యము, అనంతునిఛందస్సులోని పద్యమునం దుత్తరార్ధ మగుటచేఁ బ్రక్షిప్తము

త్రిష్టుప్ఛందంబునందు :—

ఉపజాతివృత్తము.

ఈరెండువజ్రంబులు నిండుఁ గూడన్
సరోజనేత్రా! యుపజాతి యయ్యెన్. 4

మందారదామవృత్తము.

ఆఱింట విశ్రాంతి నై తాతగాస్వా
ధారంబు మందారదామంబు రుద్రా! 5

సుముఖవృత్తము.

నజజవమున్ శరవిశ్రమమున్
సుజననుతా! సుముఖం బెసఁగున్. 6

జగతీఛందంబునందు :—

పుటవృత్తము.

నగయుతయతితో నాతయుతం బై
యుగణము తగ ఫాలాక్ష! పుటం బౌ. 7

చంద్రవర్త్మవృత్తము.

చంద్రవర్త్మ మగు సామజయతితోఁ
జంద్రజూట! రనభంబు సగణమున్. 8

కుసుమవిచిత్రవృత్తము.

కుసుమవిచిత్రం గాను నయయుగ్మం
బసదృశషడ్యత్యభిహిత మైనన్. 9

ఉజ్జ్వలవృత్తము.

స్మయరుచి తలపడ్యతి నుజ్జ్వలా
హ్వయము ననభరావళిఁ జెందినన్. 10

అతిజగతీఛందమునందు :—

ప్రీతివృత్తము.

సగణత్రయముఁ జగసంయుతంబుగా
నెగడు న్నిధివిశ్రమనీతిఁ బ్రీతికిన్. 11

సుమంగలీవృత్తము.

సజసంబుతో సగము సంగతితో సా
మజవిశ్రమంబున సుమంగలి యయ్యెన్. 12

క్షమావృత్తము.

ననతతగములన్ నవ్యభూభృద్యతిన్
వినుతమయి క్షమావృత్త మొప్పు న్మహిన్. 13

శక్వరీఛందమునందు :—

జలంధరవృత్తము.

ప్రాలిభకారమునన్ భభజవంబులతో
లాలితకీర్తి! దిశాయతి జలంధర యా. 14

లోలావృత్తము.

భూతేశా! మసమంబుల్ పొందంగా భగగంబుల్
స్వాతంత్ర్యక్షితిభృ ద్విశ్రామం బొందును లోలన్. 15

కమలవిలసితవృత్తము.

కమలవిలసితము కలయతితోడన్
క్రమమున ననననగగములు గూడన్. 16

అతిశక్వరీఛందమునందు :—

మాలినీవృత్తము.

ననమయయయుతంబు న్నాగవిశ్రాంతమై యి
ట్లనుపమ మగుమాలినాహ్వయం బయ్యె ధాత్రిన్. 17

మణిగణనికరవృత్తము.

మనులఘుగురుకము మణిగణనికరం
బనఁ జను నెనిమిది యగు నెడ యతిగాన్. 18

[1]శాంతివృత్తము.

ఒందుగా రజద్వయంబు లొప్పు రేఫతో జనా
నందకారి శాంతి యయ్యె నాగవిశ్రమంబుతో. 19

సుకేసరవృత్తము.

వారినిభమూర్తి ! సత్కవిజనాశ్రయా ! సుకే
సర మగు దిగ్యతి న్నజభజంబు రేఫతో. 20

మనోజ్ఞవృత్తము.

నజజభరప్రకరంబున న్నిధివిశ్రమం
బజితమనోజ్ఞ మగున్ నయం బొనగూడఁగాన్. 21

మాలతీవృత్తము.

కరటివిరతి నారకాంత యాయుక్తితోడన్
మరిగి తిరిగి చెప్ప మాలతీవృత్త మయ్యెన్. 22

ప్రభద్రకవృత్తము.

రజనిచరాన్వవాయహర ! రామ ! రాఘవా !
నజభజరల్ ప్రభద్రకము నష్టదిగ్యతిన్. 23

---

1 అప్పకవీయములో దీనికే సుగంధి యని పే రున్నది.

26891
9.3.73

చంద్రరేఖావృత్తము.

సారంబై చంద్రరేఖ జంచన్మరేఫల్ మయాసం
చారంబుం జెంది పొందుగ సప్తోదయద్విశ్రమం బై. 24

హంసయానావృత్తము.

ఆనతారిరేచ ! హంసయానకొప్పుఁ గుంజర
స్థానవిశ్రమంబుగా రజద్వయంబు రేఫతో. 25

అకృతిచ్ఛందమందు :—

విచికిలస్తబకవృత్తము.

శబరవికృతిధర ! పురహర ! సవిత్రుపిరతి విచికిల
స్తబకమున నిరువదిలఘువులు చన లగ మొకఁ బెనఁగుగ.[1]

వికృతిచ్ఛందంబునందు :—

పద్మనాభవృత్తము.

ఎన్నంగ నీతం డనాద్యంతుఁ డంచుం బ
రీక్షింతు రెవ్వాని వాఁ డెల్లనాఁడుగ
నన్నేలు నా నర్కవిశ్రామ మై పద్మ
నాభం బగుగ సప్తతంబుల్ గగంబుగ. 27

మత్తాక్రీడితవృత్తము.

మత్తాక్రీడితం బగ వృత్తం బొఁ ద్రిదశయతి
మయమననననవముల్.[2] 28

---

1 ద్వితీయపాదమందు యతి చెడినది. 2 యతి చెడినది. మత్తాక్రీడాఖ్యం బెంపారు న్మమతననననసమహిత మగుచు ర,త్నాకర్త్రబహ్మత్రాం తు ల్గ్రొం బై (అప్పకవీయము).

కవిజనాశ్రయము.

గ్రంథానుక్రమణిక.

	పుట.
అ	
అంతరాక్కరము	73
అంత్యప్రాసము	25-26
అంబుజవృత్తము	32
అంబురుహవృత్తము	47
అక్కిలిప్రాససీసము	65-66
అక్కిలివడిసీసము	66-67
అఖండయతులు	20
అజితప్రతాపవృత్తము	56
అతిజగతి	29-40
అతిశక్వరి	29-42
అతిధృతి	29-45
అతివినయము	45
అత్యష్టి	29-44
అత్యుక్త	29-30
అనుప్రాసము	25
అనుష్టుప్పు	29-34
అభికృతి	29-50
అలసగతివృత్తము	42
అల్పాక్కరము	73
అవకలిసీసము	65
అశ్వలలితవృత్తము	49
అష్టి	29-43
అసంబాధవృత్తము	43
ఆ	
ఆకృతి	29-48
ఆర్య	61
ఆటవెలది	70
ఇ	
ఇంద్రవంశవృత్తము	38
ఇంద్రవజ్రావృత్తము	37
ఇనగణములు	7

	పుట.
ఉ	
ఉక్త	29
ఉత్తమచరితుఁడు	14
ఉత్పలమాలావృత్తము	47
ఉత్కృతి	29-51
ఉత్సకవృత్తము	35
ఉద్గీతి	62
ఉపగీతి	62
ఉపేంద్రవజ్రావృత్తము	37
ఉష్ణిక్కు	29-33
ఎ	
ఎక్కటివడి	22
ఎత్తుగీతి	68
క	
కందము	60-61
కన్యావృత్తము	31
కమలాధీశుఁడు (రేచన)	22
కరిబృంహితవృత్తము	48
కవిజనాశ్రయము (గద్యము)	2-27
కవిజనాశ్రయుఁడు	2-19-43
కవిరాజవిరాజితము	49
కవీంద్రజనాశ్రయుఁడు	44
కవీంద్రాభరణీయమానుఁడు	41
కాంతావృత్తము	37
కుమారలలితవృత్తము	38
కుసుమితలతావేల్లితము	45
కృతి	29-46
కోమలీవృత్తము	56
క్రౌంచపదవృత్తము	50
ఖ	
ఖచరప్లుతవృత్తము	47
గ	
గద్యలక్షణము	4
గాయత్రి	29-3
గీతి	6.
గురు-లక్షణము	5
గురువు-ఉదాహరణము	5
గురువు-రూపము	5
చ	
చంద్రకళావృత్తము	46
చంద్రగణములు	7
చంద్రశ్రీవృత్తము	43
చంద్రికావృత్తము	37
చంపకమాలావృత్తము	47
చిత్రపదవృత్తము	34
చౌపద	74
ఛ	
ఛందోనామములు	29

	పుట.
జ	
జగతి	29-38
జలదరవవృత్తము	51
జలదవృత్తము	41
జలధరమాలావృత్తము	39
జలోద్ధతగతివృత్తము	39
జాతులు—లక్షణము	4
జినమతహితుఁడు (రేచన)	37
త	
తనుమధ్యావృత్తము	32
తరలవృత్తము	46
తరువోజ	68
తురగవృత్తము	49
తేటగీతి	70
తోటకవృత్తము	38
తోదకవృత్తము	39
తోధకవృత్తము	38
త్వరితపదగతి	45
త్రిపద	74
త్రిప్రాసములు	25
త్రిభంగివృత్తము	53
త్రిష్టుప్పు	29-36
ద	
దండకలక్షణము	54
ద్విపద	74

	పుట
ద్విప్రాసము	24
దుష్కరప్రాసము	24
ద్రుతవిలంబితవృత్తము	38
ధ	
ధృతి	29-45
న	
నర్కుటవృత్తము	44
నారీప్లుతవృత్తము	55
నారీవృత్తము	30
ప	
పంక్తి	29-36
పంచచామరము	43
పణవవృత్తము	36
పద్యము-లక్షణము	4
పద్యము-విభాగము	4
పద్మవృత్తము	43
పరస్థానార్ధసమవృత్తములు	56
పరాజితవృత్తము	41
పాలాశదళవృత్తము	44
పృథ్వీవృత్తము	45
పోలికవడి	22
ప్రకృతి	29-47
ప్రగీతి	69
ప్రగుణవృత్తము	32

	పుట.
ప్రతిష్ఠ	29-31
ప్రభాకలితవృత్తము	47
ప్రభాతవృత్తము	41
ప్రమాణీవృత్తము	34
ప్రమితాక్షరావృత్తము	39
ప్రహరణకలితవృత్తము	41
ప్రహర్షిణీవృత్తము	40
ప్రాదియతులు	20
ప్రాసభేదములు	24
ప్రాసలక్షణము	18
ప్రాససీసము	65-66
ప్రాసాక్షరమైత్రి	26
ప్రియంవదావృత్తము	39
ప్రియకాంతావృత్తము	43
ప్లుతయతి	21
బ	
బంధురవృత్తము	50
బిందుయతులు	21
బింబవృత్తము	31
బృహతి	29-34
భ	
భద్రకవృత్తము	35
భాస్కరవిలసితవృత్తము	51
భీమతనూజుండు	25
భుజంగప్రయాతవృత్తము	38
భుజంగవిజృంభితవృత్తము	51
భుజగశిశురుతవృత్తము	34
భూతిలకవృత్తము	46
భూనుతవృత్తము	42
మ	
మంగళమహాశ్రీవృత్తము	52
మంజుభాషిణీవృత్తము	40
మందాక్రాంతావృత్తము	44
మణిభూషణశ్రీవృత్తము	42
మణిమాలావృత్తము	48
మణివిభ్రాజకాంతివృత్తము	57
మత్తమయూరవృత్తము	40
మత్తావృత్తము	36
మత్తేభవిక్రీడితవృత్తము	46
మదనదర్పవృత్తము	48
మదనవిలసితవృత్తము	33
మదరేఖావృత్తము	33
మధ్య (ఛందస్సు)	29-30
మధ్యాక్కరము	72
మనుష్యగణములు	10
మనోహరవృత్తము	57
మయూరసారివృత్తము	36
మరుద్గణంబులు	10
మల్లియరేచన	2-5-6-8-15-25
మహాక్కరము	71
మహాస్రగ్ధరావృత్తము	48

	పుట.
మాణవకవృత్తము	34
మానినీవృత్తము	49
మృగీవృత్తము	30
మేఘవిస్ఫూర్జితవృత్తము	46
మేదినీవృత్తము	43
మేలనగీతి	69

య

యతినియమము	35
యతిభేదములు	19

ర

రతిప్రియవృత్తము	56
రథోద్ధతవృత్తము	37
రాక్షసగణములు	10
రుక్మవతీవృత్తము	36
రుచిరవృత్తము	40
రేచన	8-23-25-33-37-38-41-44

ల

లయగ్రాహి	53
లయవిభాతి	53
లయహారి	53
లాటీవిటవృత్తము	48

వ

	పుట.
వంశస్థవృత్తము	38
వడిసీసము	66-67
వడిపర్యాయపదములు	18
,, స్వరూపము	18
వనమంజరీవృత్తము	48
వనమయూరవృత్తము	41
వర్గయతులు	20
వసంతతిలకవృత్తము	41
వసుమతీవృత్తము	33
వాగ్వధూవల్లభుఁడు (రేచన)	39
వాతోర్మివృత్తము	38
వాదీంద్రచూడామణి	27-58-75-78-87
వారశ్రీవల్లభుఁడు (రేచన)	88
వాసవగణములు	7
వికృతి	29-49
విచిత్రవృత్తము	32
విద్యున్మాలావృత్తము	34
వినయవృత్తము	30
విభూతివృత్తము	33
విశ్వదేవీవృత్తము	40
విషమసీసము	64
వృత్తసామాన్యలక్షణము	4

శ

శక్వరి	29-41
శార్దూలవిక్రీడితవృత్తము	45
శాలినీవృత్తము	36
శుద్ధవరాటీవృత్తము	36

	పుట.
శుభికావృత్తము	46
శ్యేనీవృత్తము	37
శ్రావకాభరణాంకుఁడు	27–45
శ్రావకాభరణుఁడు	42
శ్రీనివాసుఁడు (రేచన)	42
శ్రీవెంపువృత్తము	30
శ్రీవృత్తము	29

ష

షట్పదము	75

స

సంకృతి	29–50
సంయుక్తాక్షరయతి	22
సమవృత్తలక్షణము	28
సమానీవృత్తము	34
సరసయతి	23
సరసిజవృత్తము	50
సింహరేఖావృత్తము	34
సీసపద్యసామాన్యలక్షణము	63–6
సుందరవృత్తము	4
సుందరీవృత్తము	3
సుకరప్రాసము	2
సుకాంతివృత్తము	3
సుగంధివృత్తము	4
సుప్రతిష్ఠ	29–3
సుభద్రకవృత్తము	4
సురలతావృత్తము	3
సురచిరవృత్తము	,,
స్రగ్ధరావృత్తము	4
స్రగ్విణీవృత్తము	3
స్వరయతులు	1
స్వస్థానార్ధసమవృత్తములు	5
స్వాగతవృత్తము	3

హ

హరిణీవృత్తము	4
హాలముఖీవృత్తము	3